సాహితీ
గత వారంరోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
7-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 128 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రధాని మోడీని కలిసిన పవన్ కుటుంబం 2లో

కోటాలో మరో నీట్ విద్యార్థి ఆత్మహత్య 3లో



మోడీ ప్రమాణ స్వీకార ఏర్పాట్లను గురువారం రాష్ట్రపతి భవన్ వద్ద పరిశీలిస్తున్న అధికారులు

# 9న మోడీ ప్రమాణం

## కేబినెట్ కూర్పుపై ఎన్డీయె పక్షాలతో చర్చలు

## బిజెపి జాతీయ అధ్యక్షుడి మార్పుపైనా చర్చ

## మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌పేరు ప్రస్తావన

## కొత్త ఎంపిల జాబితా రాష్ట్రపతికి ఇచ్చిన సిఇసి



**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్డీయే పాలన పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతోంది. ప్రధానిగా నరేంద్ర మోడీ ఈనెల 9వ తేదీ ప్రమాణస్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆరోజు సాయంత్రం ఆరుగంటలకు ప్రమాణ స్వీకారంచేస్తారని చెపుతున్నా అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉందని పార్టీనేతలు చెపుతున్నారు. ఇప్పటికే ప్రధాని మోడీ కేబినెట్‌ను రద్దుచేసి, తన రాజీనామాను కూడా రాష్ట్రపతి ముర్ముకు అందచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రధానిగాకొనసాగుతున్న ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేయబోతున్నారు. ఈలోపు మరోసారి ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం శుక్రవారం జరగనున్నది.ఎన్డీయే మిత్రులు ఇచ్చిన మద్దతు లేఖలతో సహా ప్రతినిధి బృందం రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు.ఇదిలా ఉంటే గురువారమే కేంద్ర ఎన్నికల సంఘంప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ఇతర కమిషనర్లు గ్యానేష్ కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధులు మొత్తం 18వ లోక్‌సభకు ఎన్నికయిన పార్లమెంటు సభ్యుల వివరాలు జాబితాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందచేసారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిందని సమగ్ర నివేదిక ఇచ్చారు. 18వ లోక్‌సభ ప్రారంభించేందుకు అవసరమైన నివేదికలు ఇచ్చారు. కాగా కింగ్ మేకర్లుగా నిలిచిన ఎపి కాబోయే సీఎం చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాన్, బీహార్‌సీఎం నితీష్‌కుమార్‌లు ఢిల్లీలోనే ఉన్నారు. ప్రధానిగా మోడీప్రమాణస్వీకారంచేసిన తర్వాత వారు రాష్ట్రాలకు తిరిగి వెళతారని ఆపార్టీలనేతలు చెపుతున్నారు. ఇదిలా ఉంటే కేబినెట్‌లో తమకు కీలకమైన శాఖలు సాధించుకోవాలని ఇద్దరు సీఎంలు భావిస్తున్నట్లు సమాచారం. అలాగే ఏపీ పరంగా పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం మెజార్టీ నిధులు అందించేవిధంగా చూడాలని, ప్రత్యేకహోదా డిమాండ్‌ను కూడా తెరపైకి తీసుకురావాలన్న ధ్యాసతో ఎపి నేతలు ఉన్నారు. వీరితో పాటుగానే గురువారం ఎన్డీయే మిత్ర బృందం సమావేశంలో కేబినెట్ కూర్పుపైనా సమావేశం జరిగింది. ముందు రోజే ఎన్డీయే మిత్ర పక్షాలన్నీ కూడా ప్రధానిగా నరేంద్రమోడీ అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ లిఖిపూర్వక మద్దతును తెలుపుతూ తీర్మానించాయి. మిత్రపక్షాలకు కీలక శాఖలకేటాయింపుపైనా చర్చించారు. మరోపక్క బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నివాసంలో కూడా మంత్రులు >>2



హైదరాబాద్‌లో గురువారం కురిసిన భారీ వర్షానికి రోడ్లపైకి చేరిన వరద నీరు

# రాష్ట్రమంతా వానలు

## పిడుగుపాటుకు ఐదుగురు మృతి

## నేడు, రేపు పలుచోట్ల భారీ వర్షాలు

3లో

## 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు

# ఎపితో సత్సంబంధాలే

## టిడిపి అధినేత చంద్రబాబుకు సిఎం రేవంత్‌రెడ్డి ఫోన్, శుభాకాంక్షలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్6:** ఆంధ్రప్రదేశ్‌లో విజయం సాధించిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని,విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని కోరారు. గురువారం మధ్యాహ్నం మహబూబాబాద్ నియోజకవర్గ ఫలితాలపై సమీక్ష జరిగింది. మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,విప్ రాంచంద్ర నాయక్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. సమీక్ష జరుగుతుండగా ఏపీలో టిడిపి విజయం ప్రస్తావన రాగానే అదే సమావేశం నుంచి రేవంత్‌రెడ్డి చంద్రబాబుకు ఫోన్ చేసి మాట్లాడారు. ఏపీలో తెలుగుదేశం విజయంపై స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి ఒకరోజు ముందు మీడియా సమావేశంలో కూడా స్పందించారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎం ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే వెళ్తానని పేర్కొన్నారు. ఆయనతో చర్చించాల్సిన అంశాలపై తమ పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో ఘనవిజయం సాధించిన మహాకూటమికి ఆయన అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకుంటామని రేవంత్‌రెడ్డి అన్నారు. >>2

## నేడు మేడిగడ్డకు మంత్రి ఉత్తమ్

### మరమ్మతులపై సమీక్ష

**హైదరాబాద్, జూన్6,ప్రభాతవార్త:** రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు సందడి ఆగడంతో ఎన్నికల కోడ్ ముగిసింది. నల్లగొండలో ఎంపిగా కె,రఘువీర్‌రెడ్డి ఐదు లక్షల43వేల మెజార్టీ సాధించడంతో కీలక పాత్ర పోషించిన నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇక మేడిగడ్డ మరమ్మతులపై దృష్టిని కేంద్రీకరించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ ఏడవ బ్లాక్‌లోని19,20 పియర్లు కుంగిపోవడం అదేవిధంగా అన్నారం బ్యారేజికి బుంగలు పడటంతో ఆ ప్రాజెక్టు మనుగడపైనే నీలినీడలు ఆవరించాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కూడ కుప్పకూలిపోయింది. లక్షలకోట్లు కట్టి నిర్మించిన కాళేశ్వరంను ఎలాగో అలాగా ఉపయోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం వివిధ నిపుణులతో కమిటీ వేయడంతో పాటు గత పాలకులు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల విధ్వంసమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణకర్తలపై కూడా జ్యుడిష్యల్ విచారణ, విజిలెన్స్ విచారణ చేపట్టారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్డీఎస్ఏ)ను కాళేశ్వరం తిరిగి ఉపయోగంలోకి తీసుకొని రావడానికి సలహాలు ఇవ్వాలని కోరగా ఎన్‌డిఎస్ఏ వెంటనే చంద్రశేఖర్ అయ్యర్‌తో ఐదుగురు నిపుణుల బృందంతో ఒక కమిటీని వేసింది. ఆ కమిటి మధ్యంతర నివేదిక ఏప్రిల్‌లో ఇవ్వగా సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇంజనీర్ అధికారులతో కాంట్రాక్టు నిర్మాణ సంస్థలతో సమావేశాలు సమీక్షలు చేపట్టడం కొంత జాప్యం జరిగింది. ఎన్నికలు ఫలితాలు రావడం మరోవైపు కోడ్ ప్రభావం తగ్గడంతో శుక్రవారం నుంచి >>2

# కేంద్రంలోకి ఎందరు!

## మంత్రి పదవిని ఆశిస్తున్న ఎనిమిది మంది

## కిషన్‌రెడ్డిని కొనసాగిస్తారా?

## హస్తినకు బయల్దేరిన బిజెపి ఎంపిలు



**హైదరాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** రాష్ట్రానికి ఎన్ని కేంద్ర మంత్రి పదవులు వస్తాయి? ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కొనసాగిస్తారా? కొత్తగా ఎవరికి అవకాశం దక్కుతుంది? ప్రస్తుతం ఉన్న సంకీర్ణ సర్కారులో రాష్ట్ర పరిస్థితి ఏమిటి? అన్న అంశాలు బిజెపి ఎంపిలను వేదిస్తుంది. రాష్ట్రం నుంచి ఎనిమిది ఎంపిలు బిజెపి నుంచి గెలుపొందారు. ఎనిమిది మంది ఎంపిలు తమతమ ఈక్వేషన్స్‌తో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నాకే తక్కువ అంటూ కేబినెట్ బర్త్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డిని కొనసాగిస్తారా? లేదా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో ఎన్‌డిఏ సర్కారు కొలువుదీనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపిలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2019లో మోడి సర్కార్ రెండోసారి ప్రధానిగా ప్రమాణ చేసిన సమయంలో సికింద్రాబాద్ నుంచి గెలుపొందిన కిషన్‌రెడ్డికి కేంద్ర పర్యాటకశాఖ మంత్రి పదవి ఇచ్చారు. గతంలో నలుగురు ఎంపిలు మాత్రమే ఉన్నారు. కానీ ఈ సారి ఎనిమిది మంది మంత్రులు ఉన్నారు. అందరూ తమ ప్రయ త్నాలు చేస్తున్నారు. బిజెపి రాష్ట్రఅధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి గెలుపొందారు. పార్టీ విజయానికి కృషిచేశారు. అనుభవం ఉంది. మరోవైపు మహబూబ్ నగర్ ఎంపిగా గెలిపొందిన డికె అరుణ సీనియారిటీ కోటాలో ఉన్నారు. సిఎం సొంత జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించగెలిగానని అంటున్నారు. మరోవైపు మల్కాజిగిరి గెలుపొందిన ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో పాటు రాజకీయ అనుభవం చాలా ఉంది. ఎమ్మెల్యేగా, రాష్ట్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది, జాయినింగ్స్ కమిటీ కన్వీనర్‌గా ఉన్నారు. మరో కీలక నేత బండి సంజయ్. రాష్ట్రంలో బిజెపికి జవసత్వాలు అందించడంతో తన మాటల తూటాలతో సంచలనాలకు కేరాఫ్ బండి సంజయ్ సంజయ్, ఆర్ఎస్ఎస్ మూలాలు కలిగిన సంజయ్ సామాన్య కార్యకర్త నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి వరకు ఎదిగారు. మరో నేత ధర్మపురి అరవింద్, ఎస్టీ కోటాలో గోడెం నగేష్ కూడా ఆశిస్తున్నారు. 30 సంవత్సరాల అనుభవంతో ఉండడంతో పాటు గతంలో రాష్ట్రమంత్రిగా విధులు నిర్వహించారు. చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సైతం టికెట్‌ను ఆశిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నేతతో పాటు ఎంపిగా అనుభవం ఉంది. మరో నేత రఘునందన్‌రావు సైతం కేబినెట్ రేసులో ఉన్నారు. తెలంగాణ ఉద్యమం ద్వారా రాజకీయాల్లో వచ్చారు. హైకోర్టు న్యాయవాదితో పాటు వాగ్దాటి నాయకుడిగా పేరుంది. రాష్ట్రం నుంచి గెలుపొందిన ఎనిమిది మంది ఎంపిలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తాము ఏమీ తీసిపోయేది లేదంటూ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వీరిలో ఎంత మందికి పదవులు దక్కుతాయన్నది వేచూడాల్సిందే. తెలంగాణ బిజెపి నేతలు ఢిల్లీకి వెళ్తున్నారు. ఎంపిలుగా విజయం సాధించిన నేతులు అందూ ఢిల్లీకి వెళ్తున్నారు. బండి సంజయ్‌కుమార్, రఘునందన్‌రావు, డికె అరుణలు ఢిల్లీకి వెళ్తున్నారు. శుక్రవారం ఢిల్లీలో ఎన్‌డిఏ ఎంపిల సమావేశం జరగనుంది. బిజెపి ఎంపిలు సమావేశానికి హాజరుకానున్నారు. ఇప్పటికే ఢిల్లీలో కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌ల ఉన్నారు. శుక్రవారం ఎంపిలుగా గెలుపొందిన నేతలతో సమావేశం అవుతున్నారు.

## నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలు షురూ!

### రూ.4,350 కోట్ల అంచనా వ్యయంతో 2 దశల్లో నిర్మాణం

### త్వరలోనే టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్6:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, కొడంగల్,మక్తల్ నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీటితో పాటు నారాయణపేట జిల్లాలో తాగునీటి అవసరాలకు నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. >>2




గురువారం హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-24 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తదితరులు

## దోస్త్-2024 మొదటి విడతలో 76,290 మందికి సీట్లు

### 70 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు.. 12 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 మొదటి విడతలో 76,290 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 12 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రాష్ట్రంలోని 70 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 91 శాతానికి పైగా మంది ఇంగ్లీష్ మీడియంలో చేరగా.. తెలుగు మీడియంలో కేవలం 3.5 శాతం మంది మాత్రమే చేరారు. దోస్త్-2024లో రెండో విడతలో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోడానికి ఈ నెల 14 వరకు అవకాశం కల్పించారు. దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపును గురువారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి >>2

## ఎయిర్‌పోర్టులో కంగనాను చాచికొట్టిన సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్



రైతులను అగౌరవ పరిచిందన్న అక్కసుతో దుడుకు చర్య 5లో

## మహిళా ఓటింగ్ శాతం పెరిగినా తగ్గిన అభ్యర్థుల సంఖ్య

### గత ఎన్నికల కంటే నలుగురు తక్కువ

### తెలంగాణ నుంచి కడియం కావ్య, డికె అరుణ

### ఎపి నుంచి తనూజా రాణి, బైరెడ్డి శబరి, పురందేశ్వరి



# లోక్‌సభకు మహిళా ఎంపీలు 74 మంది



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్6:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మహిళా ఎంపీల గెలుపు తగ్గిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం పెరిగినా... మహిళా ఎంపీలుగా ఎన్నికైన వారి సంఖ్య తగ్గడం గమనార్హం. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళా అభ్యర్థులు ఎన్నికకాగా, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆ సంఖ్య 78గా ఉంది. దేశ వ్యాప్తంగా దిగువ సభకు ఎన్నికైన మొత్తం మహిళా ఎంపీల్లో 11 మంది పశ్చిమ బెంగాల్‌కు చెందినవారే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో మొత్తం 797 మంది మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, బిజెపి అత్యధికంగా 69 మహిళా అభ్యర్థులను, కాంగ్రెస్ 41 మంది మహిళా అభ్యర్థులను నిలబెట్టింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు మహిళలు ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలిచారు. రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీల తరఫున దాదాపు 15 మంది మహిళా అభ్యర్థులు పోటీ చేశారు. వారిలో తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు గెలిచి ఈసారి పార్లమెంట్‌కు వెళ్తున్నారు.తెలంగాణనుంచి సీనియర్ రాజకీయ నాయకుడు కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య(కాంగ్రెస్),డికె అరుణ(బిజెపి).. ఏపీ నుంచి గుమ్మా తనూజా రాణి(వైఎస్సార్‌సీపీ),బైరెడ్డి శబరి(టిడిపి),దగ్గుబాటి పురందేశ్వరి (బిజెపి)లు లోక్‌సభ ఎంపీలుగా గెలిచారు.

**తెలంగాణలో ఇలా....**

తెలంగాణలో మహబూబ్‌నగర్ నుంచి డికె అరుణ, హైదరాబాద్ నుంచి మాధవిలతను బిజెపి ప్రకటించింది. మహబూబాబాద్(ఎస్టీ) నుంచి మాలోతు కవితను బిఆర్ఎస్ రంగంలోకి దింపింది. ఆదిలాబాద్(ఎస్టీ)కి ఆత్రం సుగుణ, వరంగల్(ఎస్సీ)కి కడియం కావ్య,మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి పట్నం >>2

## చదలవాడ కంపెనీల్లో ఇడి సోదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్6:** చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ కంపెనీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సోదాలు నిర్వహించారు. హైదరాబాద్,ఒంగోలు సహా ఆ కంపెనీకి మొత్తం 8 ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ)ను చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ రూ.167 కోట్లు మోసం చేసిందని అధికారులు తెలిపారు. బ్యాంక్ నుంచి పొందిన నగదును మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. చదలవాడ కంపెనీ డైరెక్టర్ చదలవాడ రవీంద్రబాబు, ఇతరులపై సిబిఐ,ఏసీబీ కేసు కూడా నమోదు చేసింది. ఆ కేసు ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. బ్యాంక్ నుంచి తీసుకున్న లోన్ నిధులను మళ్లించేందుకు డైరెక్టర్లు ఇతరులతో కలిసి >>2



ప్రధాని మోడీని కుటుంబ సమేతంగా కలిసిన జనసేన అధినేత పవన్

# ప్రధాని మోడీని కలిసిన పవన్ కుటుంబం

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్డీయే కూటమి నేతలతోజరిగిన సమావేశంలో పాల్గొన్న జనసేన అధినేత పవన్ ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఎన్డీయే కూటమి సమావేశానికి వెళుతూ తన కుటుంబం మొత్తం అంటే సతీమణి అన్నాలెజినోవాతో పాటు తన కుమారుడు అకీరా నందన్‌ను కూడా తీసుకెళ్లారు. కూటమి నేతలభేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోడీకి తన కుటుంబాన్ని పరిచయం చేసారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోడీకి నమస్కరిస్తుండగా ఆతడి భుజంపై చేయివేసి మోడీ మాట్లాడుతున్న ఫోటో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అంతేకాకుండా అకీరా భవిష్యత్తుపైనా ప్రధానిమోడీ పవన్‌కు పలు సూచనలు చేసారని వాటిని పవన్ కూడా గౌరవపూర్వకంగా స్వీకరించినట్లు వినికిడి. అలాగే ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇంటికి వచ్చిన పవన్‌కు ఆయన సతీమణి అన్నా లెజినోవా హారతి ఇస్తున్న సమయంలోకూడా అకీరానందన్ వెనకనే నిలుచుని ఉన్నాడు. అలాగే జనసేన కార్యాలయానికి చంద్రబాబు వచ్చినపుడు కూడా నటుడు సాయిధర్మతేజ్‌తో పాటు అకీరా కూడా ఎదురేగి చంద్రబాబును స్వాగతించి లోనికి తోడ్కొని వచ్చాడు. చంద్రబాబుకు అకీరాను పరిచయంచేసిన పవన్ బాబుకు పాదాబివందనం చేయాలని కూడా సూచించడంతో అకీరా చంద్రబాబుకు పాదాబివందనంచేసి ఆశీస్సులు పొందాడు. ఎన్నికల్లో విజయంపై అకీరా చేసిన విడియో కూడా ఇపుడు సామాజిక మాద్యమాల్లో వైరల్ అయింది. కొన్నిలక్షల వ్యూలు లైక్‌లు వచ్చాయి. అకీరాచేసిన విడియోను ఆతడి తల్లి రేణుదేశాయ్ కూడా ఇన్‌స్టాలో పోస్టుచేసారు. అక్కడకూడా పవన్ ఫ్యాన్స్ ఈ విడియోను లక్షల్లో చూసినట్లువ్యూస్ వచ్చాయి.

# నేడు మేడిగడ్డకు మంత్రి ఉత్తమ్

>> కాళేశ్వరంపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగానే శుక్రవారం మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ బ్యారేజిలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సందర్శించనున్నారు. ఉదయం 11:40కి బేగంపేట నుంచి బయలుదేరి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేరుగా 12:30కు సుందిళ్ళ బ్యారేజికి చేరుకొని అక్కడ చేపట్టిన పనులను పరిశీలిస్తారు. అక్కడి నుంచి 1:15 అన్నారం బ్యారేజికి వస్తారు. సుమారు అర్ధగంటపాటు అక్కడ ప్రత్యక్షంగా పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు మేడిగడ్డకు వచ్చి అక్కడ మధ్యాహ్నభోజనం చేసి అనంతరం మీడియాతో మాట్లాడి మేడిగడ్డ పనులు తనిఖీ చేస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు అక్కడి నుంచి తిరుగు ప్రయాణం అవుతారు. ఎన్‌డిఎస్‌ఏ సూచనల మేరకు మరమ్మతులు చేపడుతున్న ఎల్ అండ్ టి,ఆఫ్కాన్ నవయుగ సంస్థల ఉన్నత స్థాయి ప్రతినిధులు పర్యటన సందర్భంగా మంత్రి వెంట ఉండాలని ఆదేశాలు జారీచేశారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలో విస్తరించడంతోపాటు గోదావరి పరివాహక ప్రాంతంలో ఎగువన భారీ వర్షాలు కూడా నమోదవుతుండటంతో వరదల నుంచి రక్షణ చర్యలు చేపట్టడానికి వీలుగా చేపట్టాల్సిన పనులు సాగునీటి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్షించనున్నారు. మంత్రి వెంట వస్తున్న ఇరిగేషన్ ఇఎన్‌సి అనిల్‌కుమార్ సిఇ సుధాకర్‌రెడ్డిలతో మరమ్మతు పనుల వేగం నాణ్యతా ప్రమాణాల పాటింపు వంటి అంశాల చర్చిస్తారు.

# సెలవుపై వెళ్లిన ఎపి సిఎస్ జవహర్‌రెడ్డి

## ఆర్థిక కార్యదర్శి రావత్ కూడా

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది.సాధారణ పరిపాలన శాఖ ఆదేశాలను అనుసరించి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి గురువారం సెలవు పెట్టి వెళ్ళిపోయారు.ఆయన స్దానంలో యుద్దప్రతిపాదికన కొత్త సీఎస్ నియామకం జరుగనున్నది.ఈ సాయంత్రానికి ఆ ఉత్తర్వులు వెల్లడి కావొచ్చు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా ఉన్న విజయానంద్‌కు తాత్కాలిక సీఎస్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.జవవహార్‌రెడ్డిపైఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంలోను విపక్షాలు ఆయనపై పలు విమర్శలు గుప్పించాయి. ఆయనను బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.ఆయనపె తన కుమారునితో కలిసి భూదందాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం చిత్తుగా ఓడింది. విపక్షనేత చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ క్రమంలో జవహర్‌రెడ్డి చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపారు.అయితే ఆయన పట్ల చంద్రబాబు ముభావంగానే వ్యవహరించినట్లు సమాచారం. అనంతర పరిణాయాల్లో జీఏడీ ఆదేశాలమేరకు సీఎస్ జవహరరెడ్డి సెలవుపై నిర్ణయించుకున్నారు.అనారోగ్య కారణాలపై లీవ్ పెట్టినట్లు ఆయన ప్రకటించారు. వాస్తవానికి జవహర్‌రెడ్డి ఈ మాసాంతానికి పదవి విరమణ చేయనున్నారు.కొంత కాలం టీటీడీ కార్యనిర్వహణాధికారిగా వ్యవహరించిన జవహర్‌రెడ్డిని సీఎం జగన్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం కుడా అప్పట్లో వివాదస్పదమైంది.ఇక జవహర్ రెడ్డి సెలవుపై వెళ్ళిన నేపథ్యంలో ఈ రోజు సాయంత్రంలోపు కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నియమించే అవకాశం ఉంది.మరో వైపు ఇప్పటికీ రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలిగించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి,అయితే సజ్జలతో సహా పలువురు ఇప్పటికే ప్రభుత్వానికి రాజీనామా లేఖలు పంపినట్లు సమాచారం.ఇక పరిణామాల నడుమ ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్ కుడా అనారోగ్య కారణాలతో శెలువులోకి వెళ్ళినట్లు సమాచారం.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 421833
2nd Prize Rs.7000/- 52613
3rd Prize Rs.3500/-
03397 03455 12405 23812 47157
53763 60332 98075 98608 99839
4th Prize Rs.200/-
1792 1816 3485 3614 3706 5076 5507
8520 8965 9189
5th Prize Rs.100/-
0992 1768 1823 3006 3813 4009 4736
4926 8188 9370
6th Prize Rs.50/-
0044 1409 2408 4656 6109 7709 9035
0063 1434 2781 4700 6170 7820 9174
0064 1544 2861 4781 6303 7923 9218
0278 1667 2873 4806 6488 8024 9240
0535 1765 2941 4961 6581 8161 9272
0583 1775 2951 5080 6587 8163 9285
0720 1848 2955 5326 6659 8166 9361
0786 1863 3141 5447 6800 8170 9755
0795 1978 3210 5502 6872 8629 9764
0803 2014 3661 5620 6873 8766 9825
0813 2154 3703 5645 7166 8774
0895 2162 4028 5824 7241 8784
1121 2169 4058 5836 7287 8916
1208 2234 4147 5933 7506 8940
1391 2286 4634 6028 7693 8959

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 893717
2nd Prize Rs.7000/- 50605
3rd Prize Rs.3500/-
13436 31237 31598 34930 47074
52136 52596 61292 95271 97173
4th Prize Rs.200/-
0099 1435 1800 3705 4519 5418 8145
8244 9393 9569
5th Prize Rs.100/-
0352 1970 3043 4576 5412 5760 6272
6556 7397 8036
6th Prize Rs.50/-
0138 1659 2868 3982 5053 6989 8780
0194 1680 2942 4043 5104 7016 9185
0263 1728 3000 4279 5235 7222 9197
0282 1748 3058 4326 5278 7363 9274
0399 1866 3093 4333 5502 7677 9564
0527 2113 3208 4359 5518 7754 9717
0541 2146 3216 4383 5663 8158 9757
0638 2436 3360 4561 5741 8191 9762
0779 2565 3414 4566 5902 8197 9840
0817 2714 3542 4591 6392 8211 9916
0831 2728 3577 4805 6433 8219
1222 2764 3583 4856 6505 8486
1316 2782 3644 4894 6607 8513
1384 2792 3877 4988 6628 8664
1485 2824 3972 5038 6669 8776

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 534699
2nd Prize Rs.7000/- 10712
3rd Prize Rs.3500/-
02643 04480 05814 14901 26354
27035 32099 32192 32647 70275
4th Prize Rs.200/-
1283 1299 1861 2220 3669 4037 4112
5355 7527 8689
5th Prize Rs.100/-
0219 1395 2143 2930 3230 3586 4072
4386 5331 7657
6th Prize Rs.50/-
0047 1061 2453 4598 6355 8078 9472
0058 1168 2525 4652 6378 8091 9491
0132 1180 2528 4973 6444 8225 9594
0148 1216 2596 5207 6475 8347 9602
0329 1284 2718 5489 6490 8498 9684
0433 1344 2947 5558 6769 8591 9728
0688 1465 3429 5572 7322 8638 9778
0696 1519 3598 5740 7580 8692 9838
0697 1716 3737 5766 7620 8909 9893
0780 1797 3857 5817 7637 8968 9955
0808 1822 3865 5948 7639 9090
0818 1981 4174 6064 7676 9098
0889 1997 4285 6098 7716 9106
0996 2106 4364 6099 7895 9167
1000 2209 4388 6135 7914 9417

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 365889
2nd Prize Rs.7000/- 15202
3rd Prize Rs.3500/-
20529 21808 24321 26349 61457
65409 68120 72727 82936 87646
4th Prize Rs.200/-
0543 1920 2249 2391 2675 3334 4669
7543 8235 9713
5th Prize Rs.100/-
0061 0355 0383 0456 0672 2723 6939
7531 7727 8969
6th Prize Rs.50/-
0141 1849 3557 4628 6050 7197 8662
0168 1986 3571 4675 6182 7276 8740
0178 2023 3588 4684 6205 7500 8863
0280 2047 3642 4764 6424 7535 8869
0328 2107 3769 4885 6477 7540 8926
0534 2212 3842 5109 6486 7597 9137
0584 2225 3896 5476 6540 7810 9296
0619 2257 4117 5571 6589 7896 9527
0775 2441 4158 5654 6753 8077 9693
0856 2449 4222 5659 6771 8169 9745
1107 2719 4226 5708 6844 8188
1198 2722 4328 5715 7030 8224
1400 2818 4369 5794 7079 8241
1503 3163 4384 5830 7094 8439
1769 3419 4548 6012 7130 8537

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 844595
2nd Prize Rs.7000/- 81389
3rd Prize Rs.3500/-
03822 25654 36161 42449 67696
75788 85107 91944 92070 92125
4th Prize Rs.200/-
1685 4431 4627 5181 5578 5757 7192
7448 8512 8648
5th Prize Rs.100/-
1178 1324 1576 2044 3581 4381 5236
5484 6216 8793
6th Prize Rs.50/-
0053 1614 3092 4452 6266 7779 9041
0064 1690 3096 4497 6296 7852 9081
0147 1722 3097 4591 6301 7915 9332
0157 1726 3101 4711 6331 7940 9503
0304 1799 3243 4797 6521 8166 9624
0321 1804 3281 4807 6530 8287 9669
0322 2371 3334 4856 6646 8422 9672
0520 2386 3419 4894 6814 8614 9808
0545 2521 3640 4909 6851 8746 9836
0561 2755 3727 5256 7000 8780 9929
0762 2756 4037 5259 7088 8791
0975 2758 4086 5296 7126 8827
1053 2780 4153 5337 7350 8831
1123 2903 4332 6081 7393 8903
1334 3015 4382 6103 7603 8970

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 598326
2nd Prize Rs.7000/- 11567
3rd Prize Rs.3500/-
03927 22553 27032 30333 48770
53714 58916 68480 69381 92084
4th Prize Rs.200/-
0359 0582 2120 3662 3988 4664 4773
5167 5997 9721
5th Prize Rs.100/-
0683 1227 2082 2602 3242 3427 5203
5727 8052 8484
6th Prize Rs.50/-
0183 1940 3513 4873 6542 7520 9200
0317 1961 3560 4992 6551 7529 9285
0462 1966 3570 5004 6611 7563 9360
0475 2118 4074 5118 6614 7611 9408
0555 2155 4106 5127 6647 7653 9448
0646 2408 4145 5179 6745 7809 9484
0693 2539 4147 5310 6814 8284 9615
0839 2562 4424 5504 6900 8307 9622
0856 2678 4459 5546 7031 8316 9663
0877 2683 4572 5796 7038 8360 9683
1232 2716 4612 5826 7095 8498
1288 2836 4741 5949 7098 8655
1422 2902 4761 6179 7226 8672
1496 3234 4836 6213 7256 8925
1578 3379 4867 6494 7367 9180

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 926884
2nd Prize Rs.7000/- 26568
3rd Prize Rs.3500/-
06178 10218 11629 13107 28355
41192 41356 60583 99549 99635
4th Prize Rs.200/-
0202 0494 4206 5147 5723 6166 7648
8154 8582 9497
5th Prize Rs.100/-
1649 3011 3981 4444 4494 4686 4896
4901 5008 9470
6th Prize Rs.50/-
0020 2078 3597 4978 6339 7883 9011
0037 2192 3780 5158 6405 7910 9376
0314 2523 3821 5237 6526 7911 9522
0558 2809 4035 5413 6551 7929 9529
0568 2839 4141 5421 6635 7951 9558
0628 2957 4165 5497 6881 8018 9730
0893 2990 4186 5601 6896 8274 9826
0928 3044 4296 5613 7070 8288 9864
1161 3079 4459 5775 7122 8308 9920
1164 3084 4521 5875 7254 8311 9995
1170 3138 4797 5938 7658 8324
1584 3222 4825 6124 7778 8409
1790 3305 4835 6158 7783 8661
1940 3390 4867 6265 7822 8875
1976 3593 4903 6312 7834 8990

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 379990
2nd Prize Rs.7000/- 50769
3rd Prize Rs.3500/-
19107 26949 39421 51051 56253
62491 71086 80972 94883 95697
4th Prize Rs.200/-
0318 0890 1664 2556 3520 3781 5048
5433 9170 9429
5th Prize Rs.100/-
0641 0666 1463 2326 2972 4274 4514
5071 8626 9660
6th Prize Rs.50/-
0155 1827 3121 4497 5829 7687 8614
0230 1877 3166 4505 5851 7832 8680
0255 1976 3211 4693 5868 7899 8851
0266 2023 3400 4739 5917 8027 9192
0538 2084 3482 4759 5958 8175 9261
0729 2177 3751 4765 5990 8188 9295
0855 2393 3916 4889 6053 8283 9379
0899 2439 3933 5005 6235 8344 9575
0925 2442 3934 5018 6407 8359 9791
1017 2523 3986 5061 6499 8395 9887
1166 2562 4046 5127 6748 8417
1340 2579 4068 5431 6788 8539
1485 2595 4108 5448 6891 8549
1768 2934 4308 5674 7266 8559
1771 3067 4495 5738 7536 8600

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 739365
2nd Prize Rs.7000/- 64386
3rd Prize Rs.3500/-
21435 22523 41428 53983 62314
73488 73596 86902 90032 99828
4th Prize Rs.200/-
0971 1730 2532 3086 4838 5984 7090
7896 8564 8599
5th Prize Rs.100/-
0152 0796 1938 2462 3396 5906 5918
6937 7847 9519
6th Prize Rs.50/-
0113 2147 3456 5213 6183 7305 9184
0284 2153 3506 5221 6253 7466 9218
0363 2383 3679 5223 6264 7816 9230
0446 2441 3710 5270 6512 7835 9282
0489 2485 3747 5336 6602 7895 9334
0665 2600 3937 5528 6609 8041 9361
0837 2650 3951 5630 6800 8345 9452
0909 3014 4331 5719 6869 8380 9472
0977 3076 4549 5735 6917 8495 9476
0989 3116 4613 5863 6983 8669 9992
1131 3191 4668 5877 6989 8678
1325 3201 4675 6030 7029 8684
1358 3332 4830 6031 7108 8906
1556 3439 4990 6044 7258 8924
1942 3449 5079 6070 7296 9042

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 936641
2nd Prize Rs.7000/- 57514
3rd Prize Rs.3500/-
02728 23996 37333 39657 51472
85410 86722 88783 89195 90383
4th Prize Rs.200/-
0736 1732 2003 4622 4624 7446 7803
9142 9916 9962
5th Prize Rs.100/-
0288 1403 1845 2056 3038 4770 5127
6630 6910 8675
6th Prize Rs.50/-
0061 1560 2878 4304 5447 6692 8343
0238 1564 2954 4359 5629 6724 8441
0243 1623 3147 4579 5739 6835 8496
0257 1935 3200 4660 5797 6877 8513
0513 1951 3236 4711 5818 7047 8824
0533 2010 3254 4713 5826 7048 9147
0697 2116 3284 4831 5908 7145 9155
0732 2200 3419 4939 5923 7463 9330
0821 2339 3571 5013 5968 7586 9443
0848 2426 3630 5038 6059 7698 9538
0870 2429 3759 5143 6224 7956
1033 2592 3851 5179 6399 7996
1109 2734 3935 5238 6459 8048
1270 2750 4168 5264 6467 8143
1383 2761 4250 5269 6691 8205

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 735750
2nd Prize Rs.7000/- 92441
3rd Prize Rs.3500/-
13487 24540 35430 35615 46617
57361 68190 68853 81334 81766
4th Prize Rs.200/-
0013 0748 0779 0788 1877 2252 2511
3785 6253 7670
5th Prize Rs.100/-
0337 0448 0876 0993 4676 5226 5434
7056 7195 9916
6th Prize Rs.50/-
0129 1739 3472 5091 6276 7535 9448
0346 2341 3693 5111 6347 7654 9543
0394 2598 3817 5165 6455 7752 9604
0429 2641 4065 5375 6500 7766 9635
0484 2671 4124 5439 6504 8245 9645
0718 2910 4212 5495 6550 8274 9786
0789 3012 4264 5513 6614 8409 9790
1007 3020 4353 5519 6681 8753 9900
1210 3109 4541 5605 6828 8767 9959
1243 3130 4607 5635 6930 8927 9999
1330 3161 4647 5740 6970 9008
1373 3279 4662 5772 7071 9068
1422 3328 4840 5929 7225 9125
1570 3350 5032 5954 7240 9135
1602 3443 5037 6009 7465 9373

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 967878
2nd Prize Rs.7000/- 23982
3rd Prize Rs.3500/-
12508 23395 34241 45174 56391
67357 78109 78759 89672 91532
4th Prize Rs.200/-
1668 2488 3439 4128 5585 5711 5852
7361 7839 8424
5th Prize Rs.100/-
2657 5280 5969 6358 6543 6953 8352
8503 8518 8813
6th Prize Rs.50/-
0085 1609 3473 5127 6509 7630 8973
0124 1690 3532 5132 6740 7724 9053
0189 1724 3803 5149 6927 7766 9121
0222 2005 3945 5379 6966 7989 9339
0268 2065 4096 5454 6982 8264 9399
0437 2151 4162 5485 7021 8303 9423
0634 2446 4249 5565 7044 8318 9472
0669 2512 4315 5735 7095 8335 9652
0701 2779 4529 6154 7181 8575 9790
0803 3019 4649 6237 7254 8638 9920
1001 3080 4782 6242 7311 8732
1106 3091 4851 6383 7492 8810
1382 3107 4867 6412 7512 8816
1462 3176 4897 6414 7579 8842
1497 3284 5045 6493 7604 8950

# నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలు షురూ!

>> మొత్తం రూ.4350 కోట్ల అంచనా వ్యయంతో రెండు దశల్లో ఈ పథకాన్ని నిర్మిస్తోంది. త్వరలోనే టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు, ఈమేరకు గురువారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నీటిని తీసుకునే స్థానం నుంచి సరఫరా చేసే చివరి పాయింట్ వరకు ఇప్పటికే ఈ లిఫ్ట్ పథకంపై సమగ్ర అధ్యయనం పూర్తయిందని, భీమా పథకంలో భాగంగా నిర్మించిన భూత్పూర్ జలాశయం నుంచి నీటిని తీసుకుంటారని వివరించారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో సిఎం రేవంత్‌రెడ్డి ఈ లిఫ్ట పనులకు శంకుస్థాపన చేశారు. తాజా ప్రతిపాదనల ప్రకారం భూత్పూరు జలాశయం నఉంచి కనుకుర్తి వరకు మూడు చోట్ల నీటిని లిఫ్ట్ చేయాలని, మొత్తం రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొదటి దశలో భూత్పూరు జలాశయం నుంచి ఉట్కూరు చెర్వుకు లిఫ్ట్ చేస్తారు. అక్కడి నుంచి జయమ్మ చెర్వుకు,అక్కడి నుంచి కనుకుర్తి చెర్వు వరకు నీటి లిఫ్టింగ్‌తో పాటు ఉట్కూరు.జయమ్మ,కనుకుర్తి చెర్వుల ఆధునీకరణ,నీటి నిల్వకు వీలుగా బలోపేతం చసే పనులు చేపడుతారు.ఈ మొదటి దశ పనులకు రూ.2,945 కోట్లు కేటాయిస్తారు. రెండో దశలో ఏడు చెర్వుల(జాజాపూర్,దౌలతాబాద్,బొమ్రాస్పేట, లక్ష్మీపూర్,ఎర్లపల్లి, హుస్నాబాద్,కొడంగల్ చెరువులు) సామర్థ్యాన్ని పెంచుతారు. గ్రావిటీ కాల్వలు,ఆయకట్టుకు నీటిని అందించే డిస్ట్రీబ్యూటరీ కాల్వల నిర్మాణం చేపడుతారు. దీనికి రూ.1404.50 కోట్లు అంచనా వ్యయం అవుతుంది. మొత్తం లక్ష ఎకరాల ఆయకట్టుకు ఈ పథకం ద్వారా సాగునీటిని అందిస్తారు. మక్తల్ నియోజకవర్గంలో ఉట్కూరు,మక్తల్ మండలాల పరిధిలో 25,783 ఎకరాలు,నారాయణపేట నియోజకవర్గంలో నారాయణపేట,ధన్వాడ, దామరగిద్ద మండలాల్లో 20,472 ఎకరాలు,కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,మద్దూరు,కోస్గి,దౌలతాబాద్,బొమ్రాస్‌పేట మండలాల్లో 53,745 ఎకరాలను ప్రతిపాదించారు. దీంతో పాటు 0.38 టిఎంసీల నీటిని లిఫ్ట్ చేసి నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాలకు తాగునీటిని అందిస్తారు. అందుకు అవసరమైన అప్రోచ్ ఛానళ్లు, టన్నెళ్లు, పంప్‌హౌజ్‌లు, డెలివరీ మెయిన్స్,సిస్టర్న్లు నిర్మిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన సర్వేలు,తయారైన డిపిఆర్ ప్రతిపాదనల ప్రకారం ఈ పథకానికి అయ్యే వ్యయం రూ.3,117 కోట్లు, కాగా, వీటిని పరిశీలించిన ప్రభుత్వం ఫిబ్రవరి 8వ తేదీన రూ.2945.50 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. కానీ నీటిని సంగం బండకు బదులు బూత్పురు జలాశయం నుంచి తీసుకోవాలని నిర్ణయించటం, భూసేకరణ చిక్కులు లేకుండా వేగవంతంగా పనులు జరిగేలా పలు మార్పులు చేసింది. వీటికి అనుగుణంగా అంచనాలను సవరించింది. మొదట నాలుగు దశల్లో కృష్ణా జలాలను ఎత్తిపోసి, ఏడు టిఎంసీలను లక్ష ఎకరాలకు ఇవ్వాలని అనుకున్నారు. భూసేకరణ సమస్యలు వస్తాయనే ఆలోచనతో ఇప్పుడు మూడు దశల్లోనే పనులు చేపట్టాలని, భూగర్భ సొరంగాల స్థానంలో ప్రెషర్ మెయిన్ నిర్మించాలని నిర్ణయించారు. మొత్తం 10 చెరువులకు నీటిని మళ్లించాల్సి ఉండగా వాటి సామర్థ్యాన్ని 0.9 టిఎంసీల నుంచి 2.1 టిఎంసీకి పెంచాలని మొదట్లో నిర్ణయించారు. తాజాగా 4.022 టిఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుగా ఈ జలాశయాల పనులు చేపడుతారు. వేగవంతంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఈసారి తగినజాగ్రత్తలు తీసుకుంటోంది. ఉద్దండపూర్ రిజర్వాయర్(+269 అడుగుల సముద్ర మట్టం) నుంచి నీటిని లిఫ్ట్ చేయటం కంటే సముద్ర మట్టానికి 350 అడుగుల మట్టంలో ఉన్న బూత్పూర్ రిజర్వాయర్ నుంచి ఎత్తి పోయటం సులభమవటంతో పాటు వ్యయభారాన్ని తగ్గిస్తుంది. ఈసారి సొరంగాలకు బదులుగా ప్రెషర్ మెయిన్స్ ద్వారా నీటిని లిఫ్ట్ చేయనుంది. లోతైన సొరంగాల తవ్వకానికి ఎక్కువ భూసేకరణ అవసరమవుతుంది. సొరంగాలకు అవసరమైన జియోలాజికల్ అధ్యయనాలను, సొరంగాలకు అడ్డంగా ఉండే రాళ్లు,బండల కటింగ్స్ ఎక్కువ టైమ్ పడుతుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 38 కిలోమీటర్ల పొడవు సొరంగాల తవ్వకాలకు కనీసం నాలుగేండ్ల నుంచి అయిదేండ్లు పడుతుంది. ఇప్పటికే ఏళ్లకేళ్లుగా కష్టాలు పడుతున్న రైతులకు సాగునీటిని అందించేందుకు ఆలస్యం కాకుండా ప్రభుత్వం సంకల్పించినట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# దోస్త్-2024 మొదటి విడతలో 76,290 మందికి సీట్లు

>> బుర్రా వెంకటేశం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యా మండలి ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, దోస్త్ అధికారులు విజయరెడ్డి, వసుంధర, కిషోర్ కుమర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బుర్రా వెంకటేశం, లింబాద్రి మాట్లాడారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 1,04,784 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 81,769 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 76,290 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 5479 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 70 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీటు కూడా కేటాయించలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 55,124 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 21,166 మందికి మొదటి విడతలోనే సీట్ల కేటాయింపు చేసినట్లు వారు తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు28,655(37.56 శాతం) మందికి కేటాయించారు. తరువాత స్థానంలో లైఫ్ సైన్సెస్ 15,301(20.06 శాతం) మందికి, ఫిజికల్ సైన్స్‌లో 14,964( 19.61 శాతం) మంది ఉన్నారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాదిలో కోర్సుల కాంబినేషన్స్ 546 వరకు ఉన్నాయి. మొదటి విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 12 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. రెండో విడతలో రిజిస్ట్రేషన్లు ఈ నెల 14 వరకు కొనసాగనున్నాయి. మొదటి విడతలో ఇంగ్లీష్ మీడియంలో 72,431 మందికి, తెలుగు మీడియంలో 3,314 మందికి, హిందీ మీడియంలో 5 మంది, ఉర్థూ మీడియంలో 540 మందికి సీట్ల కేటాయింపు చేశారు. బాలురు 28,423 మంది(37.26 శాతం).. బాలికలు 47,867(62.74 శాతం) మందికి సీట్ల కేటాయింపు చేశారు.
రెండో విడత రిజిస్ట్రేషన్లను ఈ నెల 6నుంచి నుంచి 14 వరకు దరఖాస్తుతోపాటు, వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసి వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 18న సీట్ల కేటాయింపు చేయనున్నట్టు ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు.

# చదలవాడ కంపెనీల్లో ఇడి సోదాలు

>> కుట్ర చేశారని ఈడీ అధికారులు చెబుతున్నారు. డైరెక్టర్ల ఖాతాలోకి రుణ మొత్తాలను మళ్లించారని ఈడీ అధికారులు గుర్తించారు. ఆ నిధులను దుర్వినియోగం చేశారని వెల్లడించారు,. చదలవాడ ప్రాపర్టీకి సంబంధించిన దాక్యుమెంట్లను రికవరీ చేశారు. నేరాలోనుకు సంబంధించిన పత్రాలు,డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నిధుల మళ్లింపునకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతుందని వెల్లడించారు.



గురువారం భోపాల్‌లో ఓ చెరువులో చెత్తను తొలగిస్తున్న ఎంపి సిఎం మోహన్ యాదవ్

# లోక్‌సభకు మహిళా ఎంపీలు 74 మంది

>> సునీతా మహేందర్‌రెడ్డిని కాంగ్రెస్ ఎన్నుకుంది. కాంగ్రెస్ తరఫున వరంగల్ ఎంపీ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేసి గెలిచారు. కావ్య బారీ ఓట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరంగల్‌లో బిజెపి అభ్యర్థి అరూరి రమేశ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2,20,339 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. డికె అరుణ బిజెపి తరఫున మహబూబ్‌నగర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిపై 4,500 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొందారు. మొదటిసారి పోటీ చేసిన మాధవి లత దాదాపు 3,23,894 ఓట్లు సాధించి హైదరాబాద్‌లో 2వ స్థానంలో నిలిచారు. అసదుద్దీన్ ఓవైసి విజేతగా నిలిచారు. ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ తరఫున పోటతీ చేసిన ఆగ్రత సుగుణ ఓటమి పాలయ్యారు. బిజెపికి చెందిన గోడం నగేశ్ అక్కడి నుంచి గెలిచారు. మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన పట్నం మహేందర్‌రెడ్డి.. బిజెపిఅభ్యర్థి ఈటలరాజేందర్‌పై ఓడిపోయారు. మహబూబాబాద్‌లో బిఆర్‌ఎస్‌కు చెందిన మాలోత్ కవిత... కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై ఓడిపోయారు.

**ఆంధ్రప్రదేశ్‌లో ఇలా...** ఆంధ్రప్రదేశ్ నుంచి ఈసారి పార్లమెంట్‌కు ముగ్గురు మహిళా ఎంపీలు వెడుతున్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ నలుగురు, కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఇద్దరు, టిడిపి నుంచి ఒక మహిళా అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో వైఎస్సార్‌సీపీ,బిజెపి,టిడిపి నుంచి ఒక్కో మహిళా అభ్యర్థి గెలుపొందారు. అరకు(ఎస్సీ) నియోజకవర్గం నఉంచి వైఎస్సార్‌సీపీ నుంచి గుమ్మా తనూజా రాణి(4,77,005 ఓట్లు),,, బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత(4,26,425)పై విజయం సాధించారు. నంద్యాలలో టిడిపి అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి 7,01,131 ఓట్లతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి(5,89,156)తో గెలుపొందారు. రాజమండ్రిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్(4,87,376 ఓట్లు)పై బిజెపి అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి 7,26,515 ఓట్లతో గెలుపొందారు.

**ఓడిపోయిన అభ్యర్థులలో...** ఓడిపోయిన అభ్యర్థులలో ఏలూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కావూరి లావణ్య 2,086 ఓట్లు మాత్రమే సాధించగా, కడప నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి 1,41,039 ఓట్లు సాధించారు. హిందూపురంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జె.శాంతం 5,93,107 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. పార్టీకి చెందిన ఉమాబాల గూడూరి కూడా రెండో స్థానంలో ఉన్నారు. ఆమె నరసాపురంలో 4,30,541మ ఓట్లు సాధించారు. బిజెపికి చెందిన బిజెపికి చెందిన భూపతి రాజు శ్రీనివాస వర్మ 7,07,342 ఓట్లతో విజయం సాధించారు. విశాఖపట్నంలో టిడిపి అభ్యర్థి భరత్‌పై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ 4,03,220 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు.

# వారం - వర్జ్యం

తేది : 07-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి సా.4.45,
మృగశిర రా.7.42,
వర్జ్యం తె.4.06-5.42,
దు.ఉ.8.18-9.10 2) మ.12.41-1.33
శుభ సమయం : ఉ.9.00-9.30,
సా.6.00-6.40
రాహుకాలం - ఉ.10.30-12.00

# వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** అనుకోని అతిథులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** అనుకోని ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు చాలా దూరంగా వుండండి.

**కన్య :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**తుల :** భూవివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. బంధువులతో ఏర్పడిన విబేధాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**కుంభం:** అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. మౌనంగా వుండటం మంచిది.

**మీనం :** ముఖ్యమైన పనులు సకాలలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎపితో సత్సంబంధాలే

>> విభజన చట్టం మేరకు మిగతా ఆస్తి,నీటి పంపకాల గురించి ఏపీతో చర్చించి పరిష్కరించుకుంటామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి,అభ్యున్నతి కోసం ఎవరితోనైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇటీవల ఫలితాలలో ఏపీలో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. టిడిపి 135,జనసేన 21,బిజెపి 8 సీట్లలో గెలుపొంది మొత్తంగా 175 స్థానాలకుగానూ 164 సీట్లతో కూటమి సునామీ సృష్టించింది. తెలుగుదేశం ఒక్కటి సొంతంగా 135 స్థానాలు గెలుచుకుని అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. జనసేన పోటీ చేసిన 21 సీట్లలోనూ సత్తా చాటింది. పది స్థానాలలో పోటీ చేసిన బిజెపి కూడా కూటమి పార్టీల మద్దతుతో అనూహ్యంగా 8 అసెంబ్లీ స్థానాలు ఖాతాలో వేసుకుంది. ఏపీ అసెంబ్లీలో బిజెపి ఇన్ని అసెంబ్లీ స్థానాలు గెలవడం ఇదే తొలిసారి.

# 9న మోడీ ప్రమాణం

>> సమావేశం అయ్యారు. ఈ భేటీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్ నాథ్‌సింగ్‌లు కూడా ఉన్నారు. జాతీయ స్థాయిలో పార్టీ అవలంభించిన విధివిధానాలు, కొన్ని రాష్ట్రాల్లో రాకపోవ దానికి గలకారణాలపైనా విశ్లేషణ జరిగింది. దీనితోపాటు జాతీయ అధ్యక్షుడుగా జెపినడ్డా కాలపరిమితి తీరిపోవ డంతో ఆయన స్థానంలో మరొకరిని నియమించే అవకాశాలనుకూడా కేంద్ర హైకమాండ్ పరిశీలన చేస్తోంది. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ పేరు తెరపైకి వస్తోంది. సుదీర్ఘకాలం పాటు మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రిగా పనిచేసిన అనుభవం ప్రజా సమస్యలపై పూర్తి అవగాహణ ఉన్న నాయకుడు కావడంతో చౌహాన్‌కు బిజెపి జాతీయ అధ్యక్షుడి హోదాను కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. నేడోరేపో ఆయన పేరును ఖరారు చేస్తారని చెపుతున్నారు. ఇదిలా ఉంటే ప్రమాణస్వీకారానికి శ్రీలంక ప్రధాని రణిల్ విక్రమ్ సింఘే, బంగ్లాప్రధాని షేక్ హసీనాలకు ప్రమాణస్వీకారానికి రావాలని ఆహ్వానాలు వెళ్లాయి. ఈసారి విదేశీ నేతలపరంగా ఇతర దేశాలకు చెందినవారు అంటే గల్ఫ్, మధ్య ఆసియా నేతలను కూడా ప్రమాణస్వీకారానికి ఆహ్వానిస్తారని పార్టీనేతల్లో వినవస్తోంది.

# కోటాలో మరో నీట్ విద్యార్థి ఆత్మహత్య




**కోట(రాజస్థాన్), జూన్ 6:** కోటాలో మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. రాజస్థాన్‌లోని కోట ఆత్మహత్యల హబ్‌గా మారిపోతోంది. ఇప్పటి వరకూ 25 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు అక్కడి ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయి. ఒక భవనం నుంచి దూకి నీట్ యుజి పరీక్ష కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థి మరణించినట్లు తేలింది. నీట్ యుపి ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 18 యేళ్ల మధ్యప్రదేశ్‌లోని రేవాకు చెందిన విద్యార్థి కోటాలో కోచింగ్ తీసుకునేందుకు వచ్చి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ యేడాదిలో ఇది 11వ ఆత్మహత్యగా పోలీసులు చెపుతున్నారు. గత ఏడాది సుమారు 26 మందికిపైగా ఇలాగే విద్యార్థులు ఆత్మహత్యలుచేసుకున్నట్లు తేలింది. మృతుడు బగీషా తివారీగా గుర్తించారు. తన తల్లిసోదరుడితో కలిసి నివసిస్తున్నాడు. కోటాలోని జవహర్‌నగర్‌లో తాను నివసిస్తున్న భవనం పై అంతస్తునుంచే దూకి చనిపోయినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. మృతదేహాన్ని పోలీసులు మహారావ్ భీమ్‌సింగ్ ఆసుపత్రికి తరలించారు. తండ్రి కోటాకు రాగానే పోస్టు మార్టం నిర్వహిస్తారని పోలీసులు తెలిపారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడు జాతీయ స్థాయిలో జరిగే అండం గ్రాడ్యుయేట్ ప్రవేశపరీక్షకు హాజరయ్యేం దుకు కోటలోని ఒక కోచింగ్ సంస్థలో శిక్షణ పొందుతున్నట్లు నిర్ధారించారు.

# సంతానాభివృద్ధికి జపాన్‌లో డేటింగ్ యాప్!

**టోక్యో, జూన్ 6:** నాగరికతను కాపాడుకోడానికి ఎక్కువ మంది పిల్లలు ఉండాల్సిన అవసరం ఉందంటూ పలుమార్లు చెపుతుంటారు టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్. జననాల రేటును పెంచడానికి తాజాగా జపాన్‌తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షం వ్యక్తంచేసారు. టోక్యో స్థానిక యంత్రాంగం ఒక డేటింగ్‌యాప్‌ను ప్రారంభించడమే ఆయన సంతోషానికి కారణం. అంతర్జాతీయ మీడియాల్లో వస్తున్న వార్తలను పరిశీస్తే జననాల రేటును పెంచేందుకు ఈ వేసవిలో టోక్యో ఒక డేటింగ్‌యాప్‌ను తీసుకు రానున్నట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. ఇందుకోసం వినియోగదారులు కొన్ని పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

తాము ఒంటరి అని ధ్రువీకరించే పత్రాలతోపాటు పెళ్లిచేసుకోడానికి సుముఖంగా ఉన్నామని సంతకాలుచేసిన లేఖలు ఇవ్వాలి. అలాగే వార్షిక వేతనం నిజమేనని నిరూపించేలా ఒక ట్యాక్స్ సర్టిఫికేట్‌ను ఇవ్వాలి. మామూలుగా ఇలాంటి డేటింగ్ యాప్స్‌ను ప్రభుత్వాలు తీసుకురావడం అరుదు. అయితే ప్రపంచంలో అతిపెద్దమూడో ఆర్థికవ్యవస్థ కలిగిన జపాన్‌లో గత కొన్నేళ్లలోజనాభా పెరుగుదల రేటు భారీగాపడిపోతోంది. ఆ దేశ జనాల రేటు వరుసగా ఎనిమిదేళ్లుగా క్షీణిస్తూవస్తోంది. 2023లో అది రికార్డు కనిష్టానికి పడిపోయింది. అధికారిక గణాంకాలప్రకారం కొత్తగా జన్మించేవారి సంఖ్యకంటే మరణాలరేటు రెట్టింపు నమోదవుతున్నది. జననాల రేటు అంతకుముందు ఏడాదితో పోలిస్తే 5.1శాతానికిపడిపోయి 7,.58,631కి చేరింది. అలాగే వివాహాల సంఖ్య 90 ఏళ్లకాలంలోమొదటిసారి ఐదు లక్షల దిగువకు పడిపోయింది. గడత సంవత్సరకాలంలో అక్కడ 4,89,281మంది మాత్రమే పెళ్లిళ్లుచేసుకున్నారు. ఆదేశప్రధానికూడా జననాలరేటు తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తంచేసారు. తమ దేశం ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం అని వ్యాఖ్యానించారు. ఇదే ధోరణి కొనసాగితే 2070 నాటికి జనాభా 30శాతం కుచించుకుపోయి 87 మిలియన్లకు పడిపోతుందని అంచనా.

అంతేకాకుండా ప్రతి పదిమందిలో నలుగురు 65 యేళ్ల లేదా ఆపైబడినవారే ఉంటారని జాతీయ జనాభా, సామాజికభద్రత పరిశోధక సంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే టోక్యో యంత్రాంగం డేటింగ్ యాప్‌ను తీసుకువచ్చే నిర్ణయం తీసుకుంది. ఈయాప్ నిర్ణయంపైనే మస్క్ హర్షం ప్రకటిస్తూ ఇలాంటి నిర్ణయాలుతీసుకోకపోతే జపాన్ వంటి దేశాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. జననాల రేటులో మార్పు రాకపోతే రానున్న రోజుల్లో జపాన్ ఉనికికి కోల్పోయే ప్రమాదం ఉందంటూ ఆయన గతంలో హెచ్చరించిన సంగతి తెలిసిందే. నాగరికత కాపాడుకోడానికి పిల్లలు ఉండాలని, నాగరికత క్షీణించిపోవడాన్ని చూస్తూ ఉపేక్షించలేమని మస్క్ అన్నారు. అధిక సంతానం పర్యావరణానికి హాని అన్నవాదనను మస్క్ తోసిపుచ్చారు.



# కోడ్‌తో నిలిచిన 'ప్రజావాణి' నేటి నుంచి ప్రారంభం

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 6, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమం నేటి నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేసిన విషయం విదితమే. కోడ్ ముగిసిన నేపథ్యంలో శుక్రవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణిలో అందించి వారి సమస్యలు పరిష్కరించుకునే వీలుంది. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి వాటిని ఆయా శాఖల అధికారులకు పంపి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలియజేసారు.

# బటర్‌ఫ్లై వెంచర్‌లో ఇద్దరు యువకుల దారుణహత్య

## సందర్శించిన అడిషనల్ డిసిపి రామ్‌కుమార్
## క్రైమ్ రామ్‌రెడ్డి, డాగ్‌స్క్వాడ్ క్లూస్‌టీం

**కడ్తాల్, జూన్ 6, ప్రభాతవార్త :** కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బటర్‌ఫ్లై సిటీలోని ఓ విల్లాస్‌లో బుధవారం రాత్రి ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. దీనికి సంబంధించి కడ్తాల సిఐ శివప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గోవిందాయపల్లి గ్రామానికి చెందిన శేషగిరి శివ (27), గుండెమోని శివ (25)లను కత్తితో పొడిచి అతి దారుణంగా హత్య చేశారు. సంఘటనకు సంబంధించి మృతుడు శివ అన్న కరుణాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. బటర్‌ఫ్లై సిటీ వెంచర్ విల్లా నంబర్ 3/4,5లో అదే గ్రామానికి చెందిన జలకం రవి, ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె రాజుగౌడ్ మరి కొంతమంది కలిసి అద్దెకు తీసు కున్న విల్లాలో ఇద్దరిని చంపి రక్తపు మడుగులో పడవేసి వెళ్లి నట్లు వచ్చిన సమాచారం మేరకు గుండమోని శివ అన్న కరుణాకర్, కుటుంబ సభ్యులు వెళ్లి చూసి రక్తం మడుగులో విల్లాలో ఉన్న వారిని గుర్తించి పిఎస్‌కు వచ్చి కరుణాకర్ దరఖాస్తు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా చంపడానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఇద్దరి మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. .

# గిరిజన సంక్షేమం ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ కేంద్రం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ట్రైకార్ పథకం కింద మహిళా సంఘాలకు దీన్ని అప్పగించనున్నారు. ఇందుకుగాను 30 లక్షల రూపాయల వ్యయంతో నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూరులో అధునాత సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయనున్నారు. మన్ననూరులోని చెంచు సమాఖ్య భవనంలో ఈ శానిటరీ నాప్‌కిన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే ఇక్కడ శానిటరీ నాప్‌కిన్ తయారు చేసే సాధారణ యంత్రాలు కలిగిన కేంద్రం ఉన్నా అది నిరుపయోగంగా మిగిలిపోయింది. దీంతో దీని స్థానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తగా శానిటరీ నాప్‌కిన్ ఉత్పత్తి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మన్ననూరలోని చెంచు సమాఖ్య కేంద్రాన్ని పరిశీలించారు.

# డ్రగ్స్ కేసులో నటి హేమకు 14 వరకు రిమాండ్ పొడిగింపు

**బెంగళూరు, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగళూరు రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్న ఆరోపణలపై నటి హేమకు మరోవారం రోజుల పాటు రిమాండ్ పొడిగిస్తూ అనేకల్ జెఎఫ్‌ఎంసి కోర్టు గురువారం ఆదేశించింది. ఈ కేసులో హేమను బెంగళూరు సిసిబి పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరింత విచారణ కోసం పోలీసు కస్టడీ పొడిగింపు ఇవ్వాలని కోరటంతో ఆమెను ఈ నెల 14 వరకూ రిమాండ్ పొడిగించారు.

# ఫస్ట్ క్రెడిట్ సహకార సంఘం చైర్మన్ అరెస్ట్

## కర్ణాటక నిధుల మళ్లింపు కేసులో పురోగతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** కర్ణాటక నిధుల మళ్లింపు కేసులో కీలక పురోగతి లభించింది. హైదరాబాద్‌కు చెందిన ఫస్ట్ క్రెడిట్ సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఫస్ట్ క్రెడిట్ సహకార సంఘం చైర్మన్ సత్యనారాయణను సిట్ అరెస్ట్ చేసింది. బెంగళూరులోని మహర్షి వాల్మీకి అభివృద్ధి మండలి నిధుల మళ్లింపులో సిట్ విచారణ నిర్వహిస్తోంది. 127 కోట్ల రూపాయల నిధుల మళ్లింపు కేసులో సిట్ విచారణ నిర్వహిస్తోంది. మహర్షి వాల్మీకి నిధులని ఫస్ట్ క్రెడిట్ సహకార సంస్థకు కర్ణాటక అధికారులు బదిలీ చేశారు. రూ.60 కోట్ల నిధులను ఫస్ట్ క్రెడిట్ సంస్థకి బదలీ చేసి కర్ణాటక అధికారులు డ్రా చేసుకున్నారు. వాల్మీకి మండలి సభ్యులు చంద్రశేఖర ఆత్మహత్యతో ఈ స్కాం వెలుగులోకి వచ్చింది. సత్యనారాయణను అరెస్ట్ చేసి సిట్ బృందం బెంగుళూరుకు తీసుకెళ్లింది.

# రేపు అస్తమా రోగులకు చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 6, ప్రభాతవార్త :** మృగశిర కార్తె సందర్భంగా అస్తమా రోగులకు ఈ నెల 8వ తేదీన నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదాన్ని పంపిణీచేయనున్నామని బత్తిని గౌరీ శంకర్‌గౌడ్ తెలిపారు. పాతబస్తీ దూద్‌బౌలిలోని తన నివాసంలో బత్తిన గౌరీశంకర్ గౌడ్ మాట్లాడుతూ బత్తిని గౌడ్ సోదరుల ఆధ్వర్యంలో అస్తమాతో బాధ పడుతున్న రోగులకు చేప ప్రసాదాన్ని అందజేయనున్నామని తెలిపారు. పాతబస్తీ దూద్‌బౌలిలో బత్తిని గౌడ్ సోదరుల కుటుంబం 1845 సంవత్సరం నుంచి అస్తమా వ్యాధిగ్రస్థులకు చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. చేప ప్రసాదం కోసం దేశంలోని అన్ని ప్రాంతాలు నుంచి ప్రజలు వస్తుంటారు. చాలా కాలం వరకు పాతబస్తీ దూద్‌బౌలిలోని చేప ప్రసాదం పంపిణీ జరిగేది. ప్రస్తుతం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేసింది. చేప ప్రసాదం తీసుకుంటే అస్తమా తగ్గుతుందనే నమ్మకంతో దూర ప్రాంతాలు నుంచి రోగులు హైదరాబాద్ నగరానికి వస్తుంటారు.

కాగా చేప ప్రసాదం కోసం వచ్చే వారికి ఇబ్బందులు లేకుండ పలు స్వచ్ఛంధ సంస్థలు భోజనాల ఏర్పాట్లు చేస్తున్నారు. అనవాయితి ప్రకారం మృగశిర కార్తె సందర్భంగా ఈ నెల 7వ తేదీ శుక్రవారం పాత బస్తీ దూద్‌బౌలిలోని బత్తిని గౌడ్ సోదరుల నివాసంలో శ్రీ సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించనున్నట్లు బత్తిని గౌరీ శంకర్‌గౌడ్ వెల్లడించారు.

దూద్‌బౌలిలోని బత్తిని గౌడ్ సోదరుల నివాసం నుంచి ఈ నెల 8వ తేదీ శనివారం ఉదయం పూజలు నిర్వహించిన అనంతరం పోలీస్ బందోబస్తుతో దూద్‌బౌలి నుంచి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప ప్రసాదాన్ని తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

కాగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం లభించన వారికి దూద్‌బౌలిలోని తన నివాసంలో రెండు రోజులు వరకు చేపప్రసాదాన్ని పంపిణీ చేయనున్నామని ఆయన తెలియజేశారు. చేప ప్రసాదాన్ని తీసుకున్న వారు తప్పకుండ పత్యం పాటించాని ఆయన తెలిపారు.

# చిరంజీవి ఇంటికెళ్లిన పవన్‌కళ్యాణ్

- తిలకందిద్ది ఆహ్వానించిన తల్లి
- కేక్ కట్‌చేసిన చిరంజీవి దంపతులు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించగా.. అందులో జనసేన తాను పోటీ చేసిన 21 స్థానాల్లోనూ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురువారం హైదరాబాద్‌లో తన సోదరుడు చిరంజీవి ఇంటికి వెళ్లారు. ఏపీలో జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తొలిసారిగా చిరంజీవి ఇంటికి వెళ్లడంతో.. సంబురాలు చేశారు. చిరంజీవి భార్య సురేఖ పవన్‌కళ్యాణ్ దంపతులకు దిష్టి తీసి ఇంటిలో ఆహ్వానించగా.. పవన్‌కళ్యాణ్ తల్లి తిలకందిద్ది ఆప్యాయంగా కౌగిలించుకొని ఇంటిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి ప్రేమగా పవన్‌కళ్యాణ్ ఆలింగనం చేసుకొని కొద్దిసేపు ఇద్దరూ భావోద్వేగానికి గురయ్యారు. పవన్‌కు మెగా హీరోలు రాంచరణ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్ తదితరులు కేక్ కట్‌చేసి, బాణసంచా కాల్చి సంబురాలు జరిపారు.



హైదరాబాద్‌లో గురువారం తల్లి, అన్నయ్య, వదినతో కలిసి కేక్ కట్ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, చిత్రంలో నాగబాబు, రాంచరణ్ ఇతర కుటుంబసభ్యులు

### ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు: జనసేనాని పవన్ కళ్యాణ్

సార్వత్రిక ఎన్నికల్లో జనసేన సాధించిన అఖండ విజయాన్ని అభినందిస్తూ నలుచెరుగుల నుంచీ శుభాకాంక్షలు అందిస్తున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతాంగం, కార్మిక లోకం, పారిశ్రామికవేత్తలు, విద్యావంతులు, మేధావులు, మహిళలు, యువత, సామాజికవేత్తలు, ఇలా ప్రతీవర్గం ఈ విజయంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ప్రముఖ కథానాయకులు, నటులు, నిర్మాతలు, దర్శకులు, సాంకేతిక నిపుణులు హర్షాన్ని తెలియజేస్తూ శుభాకాంక్షలు అందించరాని పవన్ ఆ ప్రకటనలో తెలిపారు.

తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ చిత్ర పరిశ్రమలకు చెందిన శ్రేయోభిలాషులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సాంధించిన విజయాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు వ్యక్తం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈ విజయం మా అందరిపై బాధ్యతలను మరింత పెంచిందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో ముందడుగు వేస్తామని ఆ ప్రకటనలో పవన్ స్పష్టం చేశారు.

# రాష్ట్రమంతా వానలు

## పిడుగుపాటుకు ఐదుగురి మృతి.. నేడు, రేపు కూడా వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** రాష్ట్రంలో ఒక్కసారిగా మారిన వాతావరణంతో వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు గురై ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరణించిన వారిలో ముగ్గురు యుక్త వయస్కులు కాగా, ఒకరు 13 సంవత్సరాల బాలుడు,మరొకరు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి. నిర్మల్ జిల్లాలో ఇద్దరి పట్ల వాతావరణం మృత్యుపాశంగా మారింది. జిల్లాలోని దిలవార్‌పూర్ మండలంలో కాల్వ గ్రామానికి చెందిన ప్రవీణ్(26) అనే రైతు గురువారం మధ్యాహ్నం వ్యవసాయానికి వెళ్లారు. అదే సమయంలో అక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. ఈ క్రమంలో ప్రవీణ్ ప్యాంట్ జేబులో మొబైల్ ఫోన్ పెట్టుకుని విత్తనాలు చల్లుతుండగా ఒక్కసారిగా పిడుగుపాటుకు గురై పంటపొలంలోనే కుప్పకూలిపోయాడు.

వెంటనే అక్కడున్న స్థానిక రైతులు ఇది గమనించి అతన్ని నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్యాంట్ జేబులో సెల్‌ఫోన్ ఉండటం వల్లే పిడుగుపాటుకు గురయ్యారని స్థానికులు అనుమానిస్తున్నారు. అదే సమయంలో ఆ జిల్లాలోని పిడుగుపాటుకు ఓ బాలుడు దుర్మరణం చెందాడు. తానూర్ మండలం ఎల్వత్ గ్రామంలో 13 సంవత్సరాల ఓ బాలుడు మేకలను తీసుకొస్తుండగా పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. దీంతో నిర్మల్ జిల్లాలోని విషాద చాయలు అలుముకున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో విషాదం చోటుచేసుకుంది. సీతానగరంలో పిడుగుపాటుకు బాలుడు మృత్యువాత పడ్డారు. మేకల విజయ్ సావిత్రి దంపతులకు ఇద్దరు కుమారులు,చిన్న కుమారుడు సంతోష్ భద్రాచలం వికలాంగుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు.వేసవి సెలవులకు ఇంటి వద్ద ఉంటున్న సంతోష్ సాయంత్రం వేళ గ్రామ శివారులోని మామిడి చెట్టు వద్దకు ముగ్గురు మిత్రులతో కలిసి వెళ్లాడు. ఈ క్రమంలో ఉరుములు,మెరుపులతో కూడిన తేలికపాటి వర్షంతో పాటు చెట్టుపై పిడుగు పడింది. చెట్టు కింద ఉన్న సంతోష్ అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరు పిల్లలు స్పృహ తప్పి పడిపోయారు. గత సంవత్సరంలో అనారోగ్యంతో తండ్రి,ఇప్పుడు పిడుగుపాటుకు కుమారుడు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అటు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలో అడవిలో కట్టెలు కొడుతుండగా పిడుగుపాటుకు గురై ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉరిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతారణ కేంద్రం వెల్లడించింది. గురువారం కొన్ని జిల్లాలో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు భారీగానే పడ్డాయి. గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం,శనివారం కూడా అదే పరిస్థితి ఉంటుందుని వాతావరణ కేంద్రం డైరెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 42,120 మందికి సీట్లు

## ప్రభుత్వ కాలేజీల్లో 34,170 సీట్లు కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభు త్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లోని డిగ్రీమొదటి సంత్సరంలో చేరడం కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2024లో మొదటి విడతలో 76,290 మందికి సీట్ల కేటాయింపు జరిగింది. ఇందులో రాష్ట్రంలో ఉన్న 731 ప్రైవేటు కాలేజీల్లో 2,96,690 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో మొదటివిడతలో 42,120 మందికి సీట్లను కేటాయించారు. వారిలో 15,424 మంది బాలురు ఉంటే.. 26,696 మంది బాలికలు న్నారు.

ఇక రాష్ట్రంలోని 155 ప్రభుత్వ కాలేజీల్లో 88, 058 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో మొదటి విడతలో 34, 170కి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో 12,999 మంది బాలురు ఉండగా.. 21,171 మంది బాలికలు ఉన్నారు. ఇక రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఇంటర్మీడియట్‌లో 99 శాతానికిపైగా మార్కులు వచ్చిన వారు వివిధ డిగ్రీ కోర్సుల్లో సీటు పొందారు. ఫిజికల్‌సైన్స్ విభాగంలో 99.30 శాతంతో ఇంటర్ మార్కులు సాధించిన కదం అంకిత నిజాం కాలేజీలో సీటు పొందింది.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్
నిట్ నం. 02/EE (R&B)/CBD/DB/HD/e-proc/24-25/155 తేది: 06.06.2024. హైదరాబాద్ వద్ద బిల్డింగ్ నిర్వహణ పనుల సంఖ్య (3)నం.లు: (మొత్తం ECV: 12,30,060). 1) కృష్ణాబ్లాక్, కుందన్‌బాగ్, రూ.2,45,739. 2) తుంగభద్రబ్లాక్, కుందన్‌బాగ్, రూ.4,10,232, 3. క్వార్టర్ T-3/6, కుందన్‌బాగ్ రూ.5,74,089. బిడ్ దాఖలు ప్రారంభ తేది: 06.06.2024 మ.3.30గం. బిడ్ దాఖలు ముగింపు తేది: 11.06.2024 మ.3.30గం. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No. 6-DP/CL/Advt/1/2024-25 తేదీ: 06.06.2024

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
టెండర్ నోటీస్ (పత్రికా ప్రకటన-01/24-25)
CGM/MPZ యొక్క సంక్షిప్త టెండర్‌లకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద బిడ్స్ కోరబడుతున్నవి. (1) SP No.10-A/23-24: DC పనుల క్రింద MP RR సర్కిల్‌లో ECGH డివిజన్ ... 11KV RMU ల యొక్క నిర్మాణం మరియు DTR లు 33KV&11KV లైన్ల షిఫ్టింగ్‌కు రీటెండర్. (2) SP No.01/24-25 : DC పనుల క్రింద MP RR సర్కిల్ WCGH డివిజన్ ... GHMC సర్కిల్ నం.20 ... 33KV&11KV లైన్ల షిఫ్టింగ్. (బిడ్ ప్రారంభ తేది: 07.06.2024 15.00గం. వద్ద. బిడ్ అప్‌లోడ్‌కు చివరి తేది: తేది: 14.06.2024 15.00గం. వద్ద. మరియు హార్డ్ కాపీల దాఖలు తేది: 15.06.2024 12.00గం.వ) గమనిక: దీనికి సంబంధించిన ఏ తదుపరి సమాచారం అయినా వెబ్‌సైట్ https://tgsouthernpower.org/generaltenders నుండి పొందవచ్చును.
సం/-. చీఫ్ జనరల్ మేనేజర్, మాస్టర్ ప్లాన్ జోన్, TGSPDCL, మింట్ కాంపౌండ్, హైదరాబాద్.
DIPR.No.166-PP/CL/Advt/1/2024-25 తేదీ: 06.06.2024

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
క్ర.సం.1, 2. టెండర్ ప్రకటన 11,12/AEE-II/DEE-II/CE-I/SDPT/HSBD/2023-24, తేది: 06.06.2024. కాల్ నం: రెండింటికి 1వ పిలుపు: పని పేరు: 1) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం, కూచనపల్లి (గ్రా)లో తెనుగుపల్లి, పోతారం (S)(V) దగ్గర హనుమాన్ పునరావాస కాలనీలకు త్రాగునీటి సరఫరా ఏర్పాటు. సుమారు అంచనా ధర: (రూ.లక్షలలో) 51.00 2) అదే జిల్లా అక్కన్నపేట మండలం కొత్త తండా-11 & కొత్త తండా-1, తండా బంజారాహిల్స్, కేశ్‌నాయక్ తండా పునరావాస కాలనీలకు త్రాగునీటి సరఫరా ఏర్పాటు. సుమారు అంచనా ధర: (రూ.లక్షలలో) 102.00. ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.inలో టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నాయి. 14.06.2024 నుండి 28.06.2024 మ.3.00 గం.వరకు. టెండర్ స్వీకరణ 28.06.2024 మ.3.30 గం.వరకు. టెక్నికల్ బిడ్ తెరుచు తేది: 28.06.2024 సా.4.00 గం.వరకు. ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేది: 03.07.2024 ఉ.11.30 గం.వరకు. సంబంధిత అధికారి సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, సిద్దిపేట. సంప్రదించవలసిన నెం: 9100122264/ 9100121936. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద.
DIPR.No.8-DP/CL/Advt/1/2024-25, తేది: 06.06.2024 సం/- చీఫ్ ఇంజనీర్-1, మిషన్ భగీరథ, హైదరాబాద్

# నీట్(యుజి)-2024 ఫలితాల్లో కొనసాగిన నారాయణ రికార్డుల విజయపరంపర!




ఆలిండియాలో 8 ఫస్ట్‌ర్యాంకులు నారాయణవే

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్(యూజీ)-2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో నారాయణ విద్యార్థులు విజయదుం దుభి మోగించారు. 720కి 720 (నూటికి నూరు శాతం) మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 8 ఫస్ట్ ర్యాంకులు సాధించి నారాయణ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఓపెన్ కేటగిరీలో సామ్ శ్రేయస్ జోసెస్ ఆలిండియా 1వ ర్యాంక్, కె సందీప్ చౌదరి, షాహ్, పి ఆదిత్య కుమార్, శశాంక్ శర్మ, ఈషా కొఠారి, ప్రాచిత, దర్శ్ పగ్‌దార్ 8 మంది ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. మొత్తం 8 మంది మొదటి ర్యాంక్ సాధించి ఆల్‌టైమ్ రికార్డ్ సాధించారని నారయణ విద్యా సంస్థల డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ పేర్కొన్నారు. అలాగే 715 ఆపైన మార్కులు సాధించిన వారిలో 26 మంది నారాయణ విద్యార్థులుండగా.. 710 ఆపైన మార్కులు సాధించిన వారిలో 45 మంది నారాయణ విగ్యర్థులు, 700 ఆపైన మార్కులు సాధించిన వారు 105 మంది ఉన్నారని పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సీవో బ్యాచ్, ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

సీబీఎస్‌ఈ సిలబస్ ఆధారంగా చేసుకొని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యా ప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్స్ తెలిపారు. సీబీఎస్‌ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా ఫిజిక్స్ మరియు కెమిస్ట్రాలలో సీబీఎస్‌ఈ వారు తయారు చేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యావిధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మొట్టమొదటిసారిగా మూడుసార్లు ఏఐపీయంటీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఘనత ఒక్క నారాయణ విద్యాసంస్థదే అని గుర్తు చేశారు.

ఇంతటి ఘనవిజయాలను సాధించడానికి కారణాలను విశ్లేషిస్తూ ప్రణాళికకు అనుగుణంగా రూపుదిద్దన మైక్రోషెడ్యూల్స్, ఎక్స్‌పర్ట్స్ చే రూపొందించిన స్టడీ మెటీరియలన, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువారీ టెస్ట్‌లు, వాటిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారుచేస్తున్నట్టు సింధూర నారాయణ తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల డైరక్టర్ పి సింధూర నారాయణ అభినందనలు

एनटीपीसी NTPC
NTPC లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
ప్రకటన నం.09/24
భారతదేశం యొక్క అతి పెద్ద విద్యుత్ సంఘటిత ఉత్పత్తి సంస్థగా 76,015 మెగావాట్లు వ్యవస్థాపక సామర్థ్యంతో NTPC లిమిటెడ్ ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి వ్యాపార రంగంలో గొలుసు అనుసంధాన సమగ్ర అమూల్య సంస్థగా సేవలందిస్తోంది. దేశాభివృద్ధి సవాళ్లకు అనుగుణంగా NTPC 2032 నాటికి మొత్తం 130 GW వ్యవస్థాపక సామర్థ్యం సాధించే ఆకాంక్ష లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తోంది.
NTPC వ్యాపారాభివృద్ధి రంగంలోని అనుభవజ్ఞులైన ఉద్యోగులను ఫిక్స్‌డ్ టెరమ్ ప్రాతిపదికపై క్రింద ఇచ్చిన వివరాల ప్రకారం నియమించడానికి చూస్తోంది:

| ఉద్యోగం పేరు/ఉద్యోగ సంఖ్య | సంబంధిత అనుభవం కావల్సిన కనిష్ఠ సంవత్సరాలు | నియామక కాల పరిమితి | గరిష్ఠ వయో పరిమితి |
|---|---|---|---|
| ఎగ్జిక్యూటివ్ (వ్యాపారాభివృద్ధి-ఫైనాన్స్)-01 ఉద్యోగం | 04 సంవత్సరాలు | 03 సంవత్సరాలు | 37 సంవత్సరాలు |
| ఎగ్జిక్యూటివ్ (వ్యాపారాభివృద్ధి)-01 ఉద్యోగం | | | |
| ఎగ్జిక్యూటివ్ (వ్యాపారాభివృద్ధి-CS)-01 ఉద్యోగం | 02 సంవత్సరాలు | | 35 సంవత్సరాలు |

ఏ విధంగా దరఖాస్తు చేయాలి: ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు సవివర అర్హతా ప్రమాణం, మరియు కావల్సిన విద్యార్హత, కావల్సిన అనుభవం, ప్రకటన పూర్తి వివరాలు దరఖాస్తు పెట్టుకోవడానికి మా వెబ్‌సైట్ careers.ntpc.co.inకు లాగిన్ కాగలరు లేదా www.ntpc.co.in వద్ద కెరీర్స్ సెక్షన్ దర్శించవచ్చు. ఆన్‌లైన్ పద్ధతి దరఖాస్తు మాత్రమే అంగీకరించబడుతుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క ప్రారంభం: 27.05.2024 - ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 10.06.2024
CBC 34126/12/0004/2425
విద్యుత్ రంగ ప్రగతికి సారథ్యం

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి, ఆ పార్టీకి కూడా క్షేమం కాదు.

-ఆండర్సన్

# పౌష్టికాహారలేమిలో భారతావని

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నది. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్ల లోపలే మరణిస్తున్నారని అనేకనివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో అధ్యయనాలే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదని చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2021 లో పౌష్టికాహారంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే ముప్ఫైశాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్యకాలంలో భారత్‌లో పదహారు శాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అనేక సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలకు తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని ఐసిడిపి ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు కొన్ని రాష్ట్రాల్లో పిల్లలకు కోడిగుడ్లు అందిస్తున్నారు. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా పోషకాహార లోపం భారత్‌లో ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్ఫైశాతానికి పైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం మంది ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు. ముప్ఫైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు ఉన్న మహిళల్లో యాభైయేడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభై శాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నారు. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. 2030 నాటికి పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేల మూడువందల యాభై నాలుగు కోట్ల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఉద్దేశాలన్నీ సక్రమంగా ఉన్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరుగుతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తికి కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. నిల్వ చేయడమే సమస్యగా తయారవుతున్నది. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికి రెండుపూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరోకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యం లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో ఆరోగ్యసమస్యలు తోసుకువస్తున్నాయి. ఇక సమగ్ర అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంక్షేమం కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరమవుతున్నాయని ఏనాటి నుంచో కాగ్ హెచ్చరిస్తూనే ఉన్నది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇది పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుత ఉన్న పథకాల్లో లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతవరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

మనలో ఉన్న లోపాల వంటి లోపాలు గల వ్యక్తులతోనే నిజంగా మనం మైత్రిగా ఉంటాం.



జార్జి జొనాధన్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## ప్రత్యేక హోదా కోసం పోరాడాలి!

**గత వైకాపా** పాలకులు ప్రత్యేక హోదాసాధిస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ ఉంది కనుక మేము ఏమీచేయలేమంటూ నీళ్ల నమిలారు. వారికున్న సమస్యలతో లాలూచిపడినట్లు అప్పట్లో విమర్శలు కూడావచ్చాయి. ఇదేసందర్భంలో గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజికి అంగీకరిస్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అందుకు అభ్యంతరం వ్యక్తంచేస్తూ పాచిపోయిన లడ్డూగా అభివర్ణించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామంటున్నారు. ఈనేపథ్యంలో ఇప్పుడుకేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మన ఎంపిల మద్దతు కీలకం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సంకీర్ణ ప్రభుత్వాల స్వర్ణయుగం

**సంకీర్ణ** ప్రభుత్వాల స్వర్ణయుగం మళ్లీ మొదలు అయింది. సమాజ్ వాది పార్టీలు తెలుగుదేశం లాంటి పార్టీలు మళ్లీ ఫోర్ ఫ్రంట్‌లో ఉండడం గమనించవచ్చు. కొన్ని పార్టీలు జాతీయపార్టీగా మారడం సిపిఎం, సిపిఐ, తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీలు జాతీయ హోదాను కోల్పోవడం ఇక్కడ గమనించవచ్చు. అయితే జాతీయహోదాను నిలబెట్టుకోవడంలో ఆప్‌పార్టీ పంజాబ్ గుజరాత్, ఒడిశా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎంఎల్ఎను కలిగిఉండడం నాలుగు రాష్ట్రాలలో ఆరుశాతం ఓట్లను పొందడం నలుగురు ఎంపిలను కలిగి ఉండడం వల్ల వచ్చిన జాతీయ హోదాను పొందడం గమనించవచ్చు. ఆప్ లాంటి కొత్త పార్టీలు జాతీయ హోదాను సంతరించుకోవడం ఆహ్వానించదగ్గ విషయం.

-భారత అవినాష్, జనగామ

## దక్షిణాది రాష్ట్రాలకుప్రాధాన్యత ఇవ్వాలి

**దేశంలో** జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చూస్తే ఏ పార్టీ కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే పరిస్థితి లేదు. అయితే దేశంలో ఎన్డీయే లేదా ఇండియా ఏ కూటమి ప్రభుత్వాన్నిఏర్పాటు చేసినా దక్షిణాది రాష్ట్రాలకు ఉపప్రధాని, మంత్రిపదవులతోపాటు ఇతర కీలక పదవులు అందించాలి. దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు వివక్షకు గురవుతున్నాయి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

## ఓటరు చూపిన రాజకీయ పరిణతి

**ఆంధ్రప్రదేశ్** ఎన్నికల ఫలితాలుచూస్తే, తెలుగు ఓటర్లకు ఎంత రాజకీయ పరిణతి కలదో విశదమవుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థను భంగపరిచే ఏ పార్టీనిగానీ, వ్యక్తినిగానీ ప్రజలు సహించరని ఈ ఫలితాలు వెల్లడిచేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకొన్న దానికంటే ఎక్కువ మెజారిటీతో అఖండ విజయాన్ని చేకూర్చి, చరిత్ర తిరగరాశారు ఓటర్లు. రాష్ట్రాభివృద్ధిని, అసలైన ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి నిరంకుశ ధోరణులతో పాలన సాగించే పాలకులకు తెలుగు ఓటర్లు ఇచ్చిన తీర్పు ఓ చెంపపెట్టు. ఈతీర్పు వెనుక ప్రజల ఆవేదన, ఆక్రోశం, ఆగ్రహాలు కనిపిస్తాయి. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఈ తీర్పు అద్దంపడుతుంది. ప్రజాస్వామిక వ్యవస్థలో ఓటరు శక్తి అమోఘం. ఆశక్తితోనే నేడు ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైకాపాను తిరస్కరించి, తెలుగుదేశం పార్టీ కూటమికి పట్టం కట్టారు.

-పి.వి.ప్రసాద్, విజయవాడ

## అవయవదానం ప్రాముఖ్యత

**ప్రపంచంలోనే** అత్యంత తక్కువ అవయవదానం చేసే దేశాల్లో భారత్ ఒకటిగా కొనసాగుతోంది. భారతదేశంలో అవయవదానం రేటు చాలా తక్కువగాఉంది. అవయవాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనదేశానికి ప్రతి యేడాదికి సుమారు మూడు లక్షల మంది నేత్రదాతల అవసరమున్నది. కానీ అతికష్టం మీద యాభైవేల మంది మాత్రమే లభిస్తున్నారు. మరణాల సంఖ్య అధికంగా నమోదవుతున్నా, అవయవదానం చేసేవారిసంఖ్య ఆ స్థాయిలో ఉండటం లేదు. వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు గల సాంప్రదాయపు ఆలోచనలు, ఆచారాలు, కట్టుబాట్లు, అవగాహనా లోపం తదితర కారణాల వల్ల నేత్రదానం చేయడానికి అందరూ అంగీకరించకపోవడం వల్ల పవిత్రమైన అవయవదాన ప్రక్రియకు అవాంతరాలు ఎదురవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## డ్రైనేజీలను క్లీన్ చేయాలి

**వర్షాకాలం** మొదలవుతున్నది. దీంతోగ్రామీణ, నగర, మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాలలో అక్కడక్కడ డ్రైనేజీ పొంగుతుంది. డ్రైనేజీ సైడ్ కాలువలు, పైప్‌లైన్‌లలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తూ మ్యాన్‌ఓల్స్‌ను మూసివేయాలి. అదే విధంగా రోడ్లపై గుంతల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆంధ్రుల ఆశలు నెరవేరేనా?

**ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆదాయవనరులు కోల్పోయి నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి పరచవలసిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఎన్డీయేకు ఈ విధమైన ఘన విజయాన్ని అందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనిప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరోమారు పెట్టుకున్న ఆశలను నెరవేర్చవలసిన బాధ్యత ప్రధానిపై కచ్చితంగా ఉందని చెప్పవచ్చు.**

**కైలాసాని శివప్రసాద్**

ఈ ఎన్నికల్లో ఎన్‌డికెకు 400లకు పైగా పార్లమెంటు స్థానాలు దక్కుతాయని భారతీయ జనతాపార్టీ అగ్రనేతలు ఆశించారు. ఈ విషయాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పలు ఎన్నికల బహిరంగ సభల్లో వెల్లడించారు. అందుకు అనుగుణంగానే ఎన్నికల అనంతరం దేశంలోని అన్ని జాతీయ మీడియా సంస్థలు వెలువరించిన పోస్ట్‌పోల్ సర్వేలలో కూడా నరేంద్రమోడీ చెప్పినట్లుగా ఎన్‌డిఏకు దాదాపుగా 350 నుంచి 400 పార్లమెంటు స్థానాలు లభిస్తాయని వెల్లడించడం గమనార్హం. బిజెపి జాతీయ పార్టీ అగ్రనేతలు, జాతీయ మీడియా సంస్థల అంచనాలు తలకిందులు చేస్తూ ప్రజలు ఎన్డీయేకు కేవలం 293 పార్లమెంటు స్థానాలు మాత్రమే ఇచ్చారు. ఇందులో బిజెపికి సొంతంగా 240 పార్లమెంటు స్థానాలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఐ.ఎన్.డి.ఐ.ఏ కూటమి అనూహ్యంగా పుంజుకొని ఈ ఎన్నికల్లో 234 పార్లమెంటు స్థానాలు సాధించింది. ఈ పరిణామంతో భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అదే సమయంలో నరేంద్రమోడీ సారథ్యంలో మూడవ పర్యాయం కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు బిజెపికి ఎన్డీయే సహచర మిత్రుల అవసరం ఏర్పడింది. ఎన్డీయే సహచర మిత్రులలో 16 పార్లమెంటు స్థానాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, 12 పార్లమెంటు స్థానాలు సాధించిన బీహార్ రాష్ట్రానికి చెందిన జె.డి.యు అధినేత నితీశ్ కుమార్‌ల మద్దతు బిజెపికి కీలకంగా మారింది. ఇంతటి క్లిష్ట సమయంలో గత పది సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వ నిరాధారణకు గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు అత్యధికంగా 21 స్థానాలు ఇవ్వడం విశేషం. ఎన్డీయే మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 16 పార్లమెంటు స్థానాలు పొంది ఎన్డీయేలో బిజెపి తర్వాత అత్యధిక స్థానాలు పొందిన రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించడం గమనార్హం. అదే విధంగా ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ భాగస్వాములైన భారతీయ జనతాపార్టీకి మూడు, జనసేన పార్టీకి రెండు పార్లమెంటు స్థానాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విజయాన్ని అందించారు. అదే సమయంలో పార్లమెంటుతో పాటు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు 164స్థానాలలో గెలిపించి ఎన్డీయేకు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆదాయవనరులు కోల్పోయి నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి పరచవలసిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఎన్డీయేకు ఈ విధమైన ఘన విజయాన్ని అందించి నట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనిప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరోమారు పెట్టుకున్న



ఆశలను నెరవేర్చవలసిన బాధ్యత ప్రధానిపై కచ్చితంగా ఉందని చెప్పవచ్చు. అందుకు అనుగుణంగా విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం నెరవేర్చవలసిన అంశాలను యుద్ధ ప్రాతిపదికన నెరవేరునట్లు ప్రధాని చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం స్పష్టంగా రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చింది. 2014 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలుఎన్నికల బహిరంగసభల్లో పాల్గొన్న నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఢిల్లీ తలదన్నే రాజధాని నిర్మించి రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాని మాట ఇస్తే గ్యారంటీ అని ఇటీవల దేశమంతా మారుమోగుతోంది. అయినా స్వయంగా మోడీ హామీ ఇచ్చిన ప్రత్యేకహోదా రాష్ట్రానికి కల్పించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. కనుక ప్రస్తుతం రాష్ట్రం ఉన్న దయనీయమైన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రానికి కనీసం పదిసంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడీగా భావించే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి ఆ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే తమ సొంత నిధులతో నిర్మించాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు గత పదిసంవత్సరాల నుంచి ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అవసరమైన పూర్తిస్థాయి నిధులు కేంద్రప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా విభజన చట్టంలో పొందుపరిచినవిధంగా రాష్ట్రానికి రైల్వేజోన్ కేటాయించాలి. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలు దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలుగా అధికారికంగా గుర్తించబడ్డాయి. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విభజన చట్టంలో స్పష్టంగాఉంది. కేంద్రం ఇప్పటివరకు కేవలం రూ.1050కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి విభజన చట్టం ప్రకారం సమృద్ధిగా నిధులు కేటాయించాలి. అకస్మాత్తుగా రాష్ట్రం విడిపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా కోల్పోయింది. పర్యవసానంగా రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు ఇబ్బంది పడకూడదని విశాఖపట్నం నుంచి చెన్నైవరకు పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. కానీ దీనికి ఇంతవరకు నామమాత్రంగానైనా పునాది పడలేదు. కనుక రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు పడుతున్న బాధలు అర్థంచేసుకుని వెంటనే రాష్ట్రంలో కొంతవరకైనా నిరుద్యోగం నిర్మూలించేందుకు విభజన చట్టంలో పొందుపరిచిన విశాఖపట్నం నుంచి చెన్నైవరకు పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకొరకు కడపలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. వెంటనే కడపలో ఉక్కుకర్మాగారం నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ దీర్ఘకాలం తెలుగు ప్రజలు ఉద్యమంచేసి 32మంది ప్రాణాలు కోల్పోగా విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఈ ఉక్కు కర్మాగారం ప్రపంచంలోని తెలుగు ప్రజలందరి సెంటిమెంటుతో ముడిపడి ఉంది. ప్రస్తుతం ఈ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరంచేయాలని కేంద్రప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ఈ నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి క్యాపిటీస్ మైన్స్ కేటాయించాలి. ఈ అంశాలన్నీ నెర వేర్చడంతోపాటూ ప్రత్యేకంగా రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని భావించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోడీకి ఈఎన్నికల్లో బ్రహ్మారథం పట్టారు. రాష్ట్ర ప్రజలు మరోమారు తనపై పెట్టుకున్న ఆశలు నరేంద్రమోడీ ఎంతవరకు నెరవేరుస్తారో చూద్దాం. ●

# నాలాల వ్యవస్థ అభివృద్ధిపై దృష్టిసారించాలి

**డా.యం.సురేష్‌బాబు**

స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్ఎన్డిపి) అనేది గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఒక క్లిష్టమైన చొరవ. నవంబరు 2020, అక్టోబరు 2022లో సంభవించిన వినాశకరమైన వరదలను తిప్పి కొట్టడానికి రూపొందించబడింది. ఈ పథకం హైదరాబాద్‌ను పీడిస్తున్న తీవ్రమైన వరద సమస్యలను పరిష్కరించడానికి, భారీ వర్షాలు, పట్టణ వరదల ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి రూపొందించబడిన సమగ్ర నీటి పారుదల వ్యవస్థ, 'నాలా' వ్యవస్థను అభివృద్ధి చేయాలి. గత యేడాది ఎస్ఎన్డిపి పురోగతి మందకొడిగా ఉంది. హైదరాబాద్ ప్రాంతాన్ని ప్రభావితం చేసే తరచుగా తీవ్రమైన వాతావరణ సంఘటనల దృష్ట్యా నివాసితుల భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి ప్రస్తుత ప్రభుత్వం ఎస్ఎన్డిపికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి. పట్టణ వరదలను నివారించడానికి సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ అవసరం. నాలా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా నగరం భారీ వర్షపాతాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు. వరదల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. తద్వారా ప్రాణాలను ఆస్తులను రక్షించవచ్చు. ఈ చురుకైన విధానం విపత్తు ప్రతిస్పందన పునరుద్ధరణలో గణనీయమైన ఖర్చులను ఆదా చేస్తుంది. వరదలు ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తాయి. మౌలిక సదుపాయాలను దెబ్బతీస్తాయి. గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీస్తాయి. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఈ అంతరాయాలను తగ్గించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది. వరదలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు దారితీసి గణనీయమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ఈ ఎస్ఎన్డిపి సరైన డ్రైనేజీ పరిశుభ్రతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది. అలాగే వ్యాధుల వ్యాప్తిని నివారిస్తుంది. ప్రజల ఆరోగ్యం భద్రతకు భరోసా ఇస్తుంది. సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ నీటి ఎద్దడి, నేల కోతను నిరోధించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాంతం మొత్తం పర్యావరణ స్థిరత్వానికి దోహదపడుతుంది. ఎస్ఎన్డిపి విజయాన్ని నిర్ధారించడానికి, ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల ప్రణాళిక అమలును వేగవంతం చేయడానికి తగినంత నిధులను కేటాయించాలి. ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి కఠినమైన పర్యవేక్షణ విధానాలను అమలు చేయాలి. సమర్థవంతమైన స్థిరమైన డ్రైనేజీ వ్యవస్థలను రూపొందించడానికి ఆధునిక సాంకేతికతలు ఇంజనీరింగ్ పరిష్కారాలను ఉపయోగించుకునేలా ప్రణాళిక అమలు దశల్లో ప్రభుత్వం స్థానిక సంఘాలను భాగస్వామ్యం చేయాలి. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వం, పట్టణ వరదల ప్రతికూల ప్రభావాలను గణనీయంగా తగ్గించగలదు. ఎస్ఎన్డిపి ఇప్పటికే ఇరుకైన నాలాలు మురికినీటి కాలువలు, వాటి సామర్థ్యాన్ని పెంచడానికి, భారీ వర్షాల సమయంలో పొంగిపొర్లకుండా నిరోధించడానికి వెడల్పు చేయడం, విపరీతమైన వాతావరణ సంఘటనలకు వ్యతిరేకంగా సామర్థ్యాన్ని స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి కాలం చెల్లిన డ్రైనేజీ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం. సహజ నీటి ప్రవాహమార్గాలను పునరుద్ధరించడానికి వరదలకు దారితీసే అడ్డంకులను నివారించడానికి నాలాలపై ఆక్రమణలను క్రమబద్ధంగా గుర్తించి తొలగించడం. భవిష్యత్తులో ఆక్రమణలను నివారించడానికి కఠినమైన నిబంధనలను అమలు చేయడం, కట్టుబడి ఉండేలా నిరంతర పర్యవేక్షణ, పట్టణ ప్రాంతాల నుండి తుఫాను నీటిని సమర్థవంతంగా పంపగల ట్రంక్ మెయిన్‌లు ఫీడర్ నాలాల చక్కటి సమన్వయ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. వరద ప్రమాదాలు, సంసిద్ధత చర్యలు స్పష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను నిర్వహించడం, ప్రాముఖ్యత గురించి నివాసితులకు అవగాహన కల్పించడానికి అవగాహన ప్రచారాలను నిర్వహించడం, వరద పీడితప్రాంతాల్లో భూవినియోగ పద్ధతులను ప్రోత్సహించే జోనింగ్ నిబంధనలను అమలు చేయాలి. పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో నీటి నిర్వహణను ఏకీకృతం చేయడానికి డ్రైనేజీ వ్యవస్థ సమర్థవంతంగా ఉండేలా చూసుకోవడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ●

# కొత్త చరిత్ర సృష్టిస్తున్న ఎన్డీయే



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కమలం వికసించింది. బిజెపి అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఆసేతు హిమాచలం కమలం పువ్వు పరిమళం పరచుకుంది. ఎన్డీయే కూటమికి ప్రజలు నీరాజనం పలికారు. బిజెపి దాని మిత్రపక్షాలకు పట్టాభిషేకం చేశారు. దాంతో నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రి కాబోతున్నారు. సరికొత్త చరిత్రను సృష్టించనున్నారు. మోడీ 3.0 పాలన అద్భుతం, అమోఘంగా ఉండగలదన్న విశ్వాసం, ధీమా దేశ ప్రజల్లో ముందుగానే నెలకొనడం గొప్పపరిణామం. కాకపోతే సొంతంగా ఊహించిన్ని సీట్లు కైవసం చేసుకోలేకపోయింది. కాంగ్రెసు పార్టీ అర్బన్ మావోయిస్టు పరిభాషను నిలువెల్లా నింపుకున్నా ఓటర్ల ఆదరణను అంతగా అందుకోలేకపోయింది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి కొంగు బంగారమవుతుందని, ఎంతగా ఆరాటపడినా, ఎన్ని ఎత్తుగడలు వేసి, వ్యూహాలు పన్నినా ప్రజల హృదయాలను పూర్తిగా గెలుచుకోలేకపోయింది. దాంతో నడుస్తున్న చరిత్ర అంతా జాతీయ వాదానిదని తేలిపోయింది. సెక్యులరిజం పేర కుహనా లౌకిక వాదానికి పెద్దపీట వేసే పార్టీలకు, శక్తులకు 2024 ప్రజల తీర్పు నిరాశను కలిగించింది. అర్బన్ మావోయిస్టులకు అటవీ మావోయిస్టులకు, వామపక్షాలకు, సెక్యూలర్ ముసుగులోని వారికి జాతీయ వాదమంటే సంకుచితం. ఇరుకుగా, ఆహ్వానించడానికి అర్హతలేనిదిగా భావిస్తూ చిన్నచూపు చూడ్డం తెలిసిందే. కాని దేశ ప్రజలు మాత్రం జాతీయ భావనలను, ఆలోచనలను మరోసారి ఆలింగనం చేసుకున్నారన్న విషయం ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. బిజెపి నేతృత్వంలో కూటమి దశాబ్దంగా అధికారంలో ఉన్నా తిరిగి దానివైపే మొగ్గుచూపారు. ఎవరికి ఇష్టమున్నా లేకున్నా ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును శిరసావహించాల్సిందే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే స్పష్టమైంది. ఏపిలో ఎన్డీయే, తెలంగాణలో బిజెపి సత్తాచాటాయి. సమకాలీన సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేస్తూనే, దాన్ని అన్వయించుకుంటూ అంతటా దాని ఆనవాలు కనిపించేలా చూస్తూ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను, విశ్వాసాలను కాపాడుకుంటూ ప్రజల గుండె చప్పుళ్లకు ప్రతిధ్వనిగా పాలన సాగించే జాతీయ వాదానికిప్పుడు మన్నన లభించింది. అంతిమంగా ప్రజల సంక్షేమం, సుభిక్షం వారి సుందర స్వప్నాల సాకారం కోసమే పాలన అన్న మౌలిక సత్యాన్ని బిజెపి దాని మిత్రపక్షాలు నేర్పుగా, చాకచక్యంగా తనలో ఇముడ్చుకోగలగడం విశేషం. గత దశాబ్దకాలంగా భారత యవనికపై తమదైన ముద్రను వేస్తున్నాయి. వర్తమానంలో అదికాస్త మరింత గాఢత సాంద్రతను సంతరించుకోనున్నది.



కొత్తతరం ఆశలు, ఆకాంక్షలు గుర్తెరిగి నాయకులు తమ ఆహాభావాలను వ్యక్తపరచడంలోనే వారివిజయం దాగిఉంటుంది. కొన్నిపక్షాలు మాత్రం దశాబ్దాల క్రితపు సంతుష్టీకరణ సూత్రీకరణలపై ఆధారపడి, కాలం చెల్లిన, భావజాలపు ప్రతిబింబమయ్యేందుకు ప్రయత్నిస్తూ అంతగా ఆకట్టుకోలేకపోయారు. ఈ వైఖరి కారణంగా అపజయాలు ఎదురవుతే అక్కసు వెళ్లగక్కుతూ ప్రజాస్వామ్యం మంటగలిసిందని, కుట్రపూరితంగా వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని ఆరోపిస్తూ అవసరమైతే ఇవిఎంలపై అహేతుక అంశాలను చూపుతూ శివాలు ఊగడం విడ్డూరం. నాల్గవ పారిశ్రామిక విప్లవం మేలిమి ఆవిష్కరణగా గుర్తింపు పొందిన కృత్రిమ మేధ (ఎఐ) పరిధ విల్లుతున్నవేళ ఆ ఏఐతో, డీప్ డీప్‌ఫేక్ సాంకేతిక నైపుణ్యంతో తమకు ఇంకా ఆదరణ ఉందని, ప్రజల్లో పట్టు ఉందని పేర్కొనేందుకు ప్రయత్నించడం విషాదం. ప్రజాస్వామ్య పద్ధతిలో కొందరిపోరాటం ఇలాపేలవంగా ఉంటే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో తమకు విశ్వాసం లేదని బాహాటంగా ప్రకటించుకున్న మావోయిస్టులు, నక్సలైట్ల పోరాటం మరింత కాలం చెల్లిందని తాజాగా మరోసారి రుజువైంది. ఎన్నికల బహిష్కరణ అన్న నినాదాన్ని ఆక్సిజన్‌గా భావించి దండకారణ్యం అబూజ్‌మాడ్‌లో మావోయిస్టులు ఆధునిక ఆయుధాలతో ఎన్నికల ప్రక్రియను ఎలాగైనా అడ్డుకోవాలని ఆటంకపరచాలని తీర్మానించుకునిగెరిల్లా దళాలు చురుగ్గా ఆదివాసీ ప్రాంతాల్లో తిరుగుతూ ఇటీవల అలజడి సృష్టించే ప్రయత్నంలో భాగంగా భద్రతా దళాల చేతిలో దాదాపు 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కొందరు కరడుగట్టిన మావోయిస్టు దళనాయకులు ఉన్నట్టు సమాచారం. కేవలం నెల, రెండు నెలల సమయంలో ఇంత పెద్దఎత్తున సహచరులను, ఆయుధాలు, మందు గుండుసామాగ్రిని కోల్పోవడమంటే వారి యుద్ధం 'ప్రజాస్వామ్య యుగంలో' ఎంత నిరర్థకమో చెప్పకనే చెప్పినట్లయింది. మరోవైపు ఎందరో మావోలు అరెస్టుఅయ్యారు. మరెందరో లొంగిపోయారు. ఓవైపు ప్రధానిమోడీ. ఇది యుద్ధాల యుగం కాదని అంతర్జాతీయ వేదికలపై చాటుతున్నారు. ఆ పరిశీలనాత్మక మాటలకు ప్రపంచస్థాయి నాయకులు నిజమేనని ఆత్మపరిశీలన వైపు మొగ్గుచూపుతూ ఉద్రిక్తపరిస్థితులను సాధ్యమైనంత త్వరగా తరిమికొట్టి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని ఆశపడుతుండగా, ఇటు దండకారణ్యంలో మరికొన్ని చోట్ల సుదీర్ఘకాలం సాయుధ పోరాటానికి 'సై' అంటూ మావోలు ప్రకటనలు గుప్పించడం విషాదాల్లో కెల్ల విషాదంగాక ఏమవుతుంది? ఇంకెన్ని దశాబ్దాలుమావోలుఇలా గుడ్డిగాచీకట్లో ఆయుధాలు పేలుస్తారోకదా! ఆయుధాలుకాదు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కవచంలా మార్చుకుని సాధికారతను ప్రజలు సాధించేందుకు ఎవరు ప్రోత్సహిస్తారో ఈ ప్రజాస్వామ్యయుగంలో వారేధన్యులు. బిజెపి జాతీయ భావనతో సాంకేతికతతో నేషన్‌ఫస్ట్ అన్ననినాదంతో దేశ ప్రజలందరిని అక్కునచేర్చుకుంటున్న తీరుకుప్రపంచ ప్రజలు ఫిదా అవుతున్నారు. ఈవిషయంఇప్పటికే అనేకపర్యాయాలుఇంటా, బయటా రుజువైంది. ప్రశంసల వర్షంకురిసింది. ఆ పరంపరను కొనసాగించేందుకు, మరింత సాంద్రతతో ప్రజలకు సేవచేసేందుకు నూతనఎన్డీయేప్రభుత్వం సిద్ధమవుతోంది. ●

# లోక్‌సభలో 'సీనియర్ మోస్ట్' ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్6:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో అడుగుపెట్టి లక్షల మంది తరఫున తమ గళాన్ని వినిపించే అవకాశం కొందరికే దక్కుతుంది. ఈ క్రమంలోనే తమ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొంటూ దశాబ్దాల పాటు లోక్‌సభకు ఎన్నికవుతోన్న నాయకులు ఎందరో ఉన్నారు. ఇంద్రజిత్ గుప్తా, వాజ్‌పేయి, కమల్‌నాథ్ వంటి దిగ్గజ నేతల నుంచి మేనకాగాంధీ, సంతోష్‌కుమార్ గంగ్వార్ వంటి నేతలు దశాబ్దాల పాటు చట్టసభకు ప్రాతినిథ్యం వహించారు. ఈ నేపథ్యంలో 18వ లోక్‌సభలోనూ అడుగుపెడుతోన్న అత్యంత సీనియర్ల జాబితాను పరిశీలిస్తే బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్ లోక్‌సభలో అత్యంత సీనియర్ల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. 1996లో తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆయన వరుసగా ఎనిమిదిసార్లు ఎంపిగా విజయం సాధించిన ఘనతను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని టికమ్‌గఢ్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయన 2019 ప్రొటెం స్పీకర్‌గా చేశారు. దళిత నేతల్లో ఒకరిగా ఉన్నారు. మోడీ కేబినెట్‌లో కేంద్ర సామాజిక న్యాయమంత్రిగా వ్యవహరించారు. సురేష్ కొడికున్నిల్ కేరళలో కాంగ్రెస్ దిగ్గజ నేతల్లో ఒకరు. మావెళిక్కర పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఎల్‌ఎల్‌బిలో పట్టా పొందిన ఆయన విద్యార్థి దశలోనే రాజకీయ ప్రవేశం చేశారు.

27 యేళ్ల వయసు లోనే 1989లో అదూర్ నుంచి పోటీ చేసి తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఆ తర్వాత మవెళిక్కర నుంచి వరుసగా విజయం సాధిస్తున్నారు. తాజాగా ఎనిమిదోసారి గెలు పొందిన ఆయన 18వ లోక్‌సభలో అత్యంత సీనియర్లలో ఒకరిగా నిలిచారు. బిజెపి నేతలు పంకజ్ చౌధురి, జిగజినాగి రమేష్ చందప్పా, ఫాగన్ సింగ్, రాధామోహన్‌సింగ్, మనుసుఖ్ భాయ్ దాంజీభాయ్‌తో పాటు డిఎంకె నేత టిఆర్‌బాలు లోక్‌సభకు ఏడుసార్లు ఎన్నికైన నేతల్లో ఉన్నారు. బిజెపి నేతలు ఇంద్రజిత్ సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్, తృణమూల్ కాంగ్రెస్ నేతసుదీప్ బందోపాధ్యాయులు ఆరోసారి విజయం సాధించారు. హైదరాబాద్ ఎంపి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా అయిదోసారి గెలుపొందారు. ఇంద్రజిత్ గుప్తా లోక్‌సభకు 11 సార్లు గెలుపొందిన రికార్డు ఇప్పటికీ చెరిగిపోలేదు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మొత్తం 10 సార్లు ఎంపిగా గెలుపొందారు. లోక్‌సభ స్పీకర్‌గా పని చేసిన సోమనాథ్ ఛటర్జీ పదిసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ దిగ్గజ నాయకుల్లో ఒకరిగా ఉన్న కమల్‌నాథ్ తన కంచుకోటగా ఉన్న ఛింద్వాడా నుంచి తొమ్మిదిసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. సమతాపార్టీ వ్యవస్థాపకుడు జార్జిఫెర్నాండెజ్ ఎనిమిదిసార్లు గెలుపొందిన వారిలో ఉన్నారు.



## ఉత్తరాఖండ్ పర్వతారోహకుల్లో తొమ్మిది మంది మృతి

**డెహ్రాడూన్, జూన్ 6:** ఉత్తరాఖండ్‌లో పర్వతారోహణకు వెళ్లిన కర్ణాటక వాసులు మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. గతనెల 27వ తేదీ మొత్తం 22 మందితో ఉన్న బృందం 35 కిలోమీటర్ల మేర ఉత్తరకాశీలో ట్రెకింగ్‌కువెళ్లింది. హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ వారిని తీసుకెళ్లింది. ట్రెక్కింగ్ అనంతరం వారు తిరిగి బేస్‌క్యాంప్‌కు వస్తున్న తరుణంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులుచెందాయి. విపరీతంగా మంచుకురియడంతో వీరు పర్వతాల్లో చిక్కుకుపోయారు. కర్ణాటకనుంచి 18 మంది, ఒకరు మహారాష్ట్రనుంచి వచ్చినవారు ఈ పర్వత మార్గంలోనే ఉండిపోయారు. ముగ్గురు స్థానిక గైడ్‌ల సాయంతో వీరంతా పర్వతారోహణకు వెళ్లినట్లు తేలింది. స్థానికంగా అందుబాటులో ఉన్న హెలికాప్టర్ల సాయంతో గాలింపు జరిపారు. ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ ఉత్తరకాశీకి చేరి ట్రెక్కర్లను ఎయిర్‌లిఫ్ట్‌కోసం కృషిచేసింది. ఉత్తరకాశిలోని సహస్ర తాల్‌కు వీరు పర్వతారోహణకు వెళ్లారు. మొత్తం 22 మందిలో ఐదుగురుచనిపోగా మరో నలుగురుకూడా మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు. మృతుల్లో ఆశా సుధాకర్, అనితా రంగప్ప, వెంకటేశ్ ప్రసాద్, వినాయక్ ముంగూర్‌వాడి, సుజాతా ముంగూర్‌వాడి, పద్మనాభ, కెపి, చిత్రా ప్రణీత్; సింధు వాకేలమ్, పద్మిని హెగ్గేలు ఉన్నారు. మొత్తం 18 మందితోపాటు నలుగురు స్థానిక గైడ్‌ల సాయంతో ఉత్తరకాశీలోని సహస్రతాల్ మాయాలి ట్రెక్కింగ్‌కోసం వీరంతా వెళ్లారు. 34 ఏళ్లనుంచి 71 ఏళ్లవయసువారు ఈ టీమ్‌లో ఉన్నారు. వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీనితో ట్రెక్కర్లు మార్గంలో చిక్కుకుపోయారని ఉత్తరకాశీ జిల్లాయంత్రాంగానికి తెలిపారు. మూడు ఐఎఎఫ్ హెలికాప్టర్లు గాలింపుకోసం వచ్చాయి.

కర్ణాటకప్రభుత్వం ఐఎఎస్ అధికారి విపుల్ బన్సాల్‌ను నోడల్ అధికారిగా నియమించి తక్షణ చర్యలకు ఆదేశించింది. రెవెన్యూ మంత్రి కృష్ణ బైరెగౌడ డెహ్రాడూన్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఐదుగు మృతదేహాలు ఉత్తరకాశీలో ఉన్నాయని, మరో నాలుగు ట్రెక్కింగ్‌రూటులో ఉన్నాయనిబైరెగౌడ తెలిపారు. బెంగళూరుకు వీరందరినీ తీసుకెళ్లే ఏర్పాట్లుచేసామన్నారు.

ప్రాణాపాయంనుంచి బయటపడి బిజాపూర్ గెస్ట్‌హౌస్‌లో ఉన్న ట్రెకర్లతో కూడా మాట్లాడామని వెనక్కి వచ్చే సమయంలోనే వాతావరణం మొత్తం అధ్వాన్నంగా మారిపోయిందని, అందువల్లనే ట్రెక్కింగ్‌రూటులో చిక్కుకుపోయామని వీరంతా మంత్రికి వివరించారు.



## రైలుతో సెల్ఫీకి యత్నం.. చూస్తుండగానే గాల్లో కలిసిన యువతి ప్రాణం!

**మెక్సికోసిటీ, జూన్ 6:** ఫొటోలు దిగడం సరదాకే అయినా.. ఒక్కోసారి ఆ సరదానే ఏమరుపాటులో ప్రాణాలు పోయేందుకు కారణం అవుతోంది. స్మార్ట్‌ఫోన్లు వచ్చాక సెల్ఫీల మోజుతో ప్రాణాలు పోగొట్టుకున్న వాళ్లెందరినో చూస్తున్నాం. అలాంటి ఘటనలు చూశాక కూడా.. అత్యుత్సాహం ప్రదర్శించడం ఆపడం లేదు చాలమంది. తాజాగా.. మెక్సికోలో ఓ యువతి అంతా చూస్తుండగానే.. సెకన్ల వ్యవధిలో ప్రాణం పోగొట్టుకుంది. కెనడా నుంచి బయల్దేరి ఎంప్రెస్‌అనేరైలు.. సుదీర్ఘ ప్రయాణం తర్వాత మెక్సికో సిటీకి చేరుకుంటుంది. ఒక స్పెషల్ ఈవెంట్ నిర్వహణ కోసం ఈ రైలును నడిపిస్తున్నారు. దీనికి ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. అందుకే అది వెళ్లే దారిలో చాలామంది ఫొటోలు, సెల్ఫీలు, విడియోల కోసం ప్రయత్నిస్తుంటారు. సోమవారం రైలు వెళ్తున్న టైమ్‌లో హిడాల్గో వద్ద ఓయువతి పట్టాలకు అతి దగ్గరగా వెళ్లి మోకాళ్ల మీద కూర్చుని సెల్ఫీ కోసం యత్నించింది. అంతే..రైలు ఢీకొట్టడంతో స్పాట్‌లోనే ఆమె మృతి చెందింది. ఘటనపై రైలు యాత్రను నిర్వహిం చిన కెనడియన్ ఫసిఫిక్ కానాస్‌సిటీ కంపెనీ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది.

## కొత్త ప్రభుత్వంతో చర్చలకు త్వరలో అమెరికా ప్రతినిధి



**వాషింగ్టన్, జూన్ 6:** కొత్త ప్రభుత్వం సత్సంబంధాల కోసం అమెరికా ప్రయత్నాలను మొదలుపెట్టింది. తమ దేశ జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్‌ను భారత్ పంపాలని నిర్ణయిచింది. ఈ విషయాన్ని శ్వేతసౌధం ప్రకటించింది. ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఫోన్ చేసిన సందర్భంగా ఈ విషయం చర్చకు వచ్చింది. 'బైడెన్ నేడు ప్రధాని మోడీకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా త్వరలో జాతీయ భద్రతా సలహాదారు న్యూఢిల్లీ పర్యటన ప్రస్తావనకు వచ్చింది. కొత్త ప్రభుత్వంతో భారత్–అమెరికా ప్రాధాన్యాలపై చర్చించనున్నారు. వీటిల్లో సాంకేతిక భాగస్వామ్యం, వ్యూహాత్మక బంధం, పరస్పర విశ్వాసం వంటి అంశాలు ఉండనున్నాయి' అని శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది.

అమెరికా ఎన్‌ఎస్‌ఎ పర్యటన తేదీలను త్వరలోనే ప్రకటించనున్నారు. ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం జరిగిన కొన్ని రోజుల్లోనే ఈ పర్యటన చోటుచేసుకోనుంది. ఇక అమెరికాలోని కీలక నాయకులు కూడా ప్రధానికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు. సెనెట్ ఫారెన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ బెన్‌కార్డిన్ భారత ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. 'ఎండలను లెక్కచేయకుండా భారత ప్రజలు ఓట్లు వేసి ప్రజాస్వామ్య విధానాలపై ఉన్న గౌరవాన్ని చాటుకొన్నారు. రానున్న సంవత్సరాల్లో ప్రపంచాన్ని సుసంపన్నం చేసేందుకు భారత్–అమెరికా భాగస్వామ్యం మరింత బలపడుతుంది' అని పేర్కొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ప్రధాని మోడీకి అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా సహా పలు ప్రపంచ దేశాలు అభినందనలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలంతా భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్న ఆకాంక్షను వెల్లడించారు. 'విజయం సాధించిన ప్రధాని మోడీకి, ఎన్డీయే కూటమికి శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక ఎన్నికల్లో 65 కోట్ల మంది పాల్గొన్నారు.' అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. దీనికి ధన్యవాదాలు తెలియజేస్తే ప్రధాని కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు. మోడీని అభినందించిన వారిలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమాల్ దహల్, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు, భూటాన్, మారిషస్, జమైకా ప్రధానలు ఉన్నారు.

## 'అగ్నిపథ్'ను సమీక్షించాలన్న నితీశ్ పార్టీ



**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్నికల వేళ ఉత్తరాదిన బాగా చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోడీ సర్కార్ తీసుకొచ్చిన ఈ స్కీమ్‌పై అప్పట్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల వేళ విపక్షాలు సైతం దీన్ని ప్రచార అస్త్రంగా వాడుకున్నాయి. ఇప్పుడు మూడోసారి టిడిపి, జెడియు మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న బిజెపి సర్కార్‌కు నితీశ్‌పార్టీ నుంచి అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. అగ్నిపథ్ స్కీమ్‌ను సమీక్షించాలని ఆ పార్టీ సీనియర్ నేత కెసి త్యాగి పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్ గురించి పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని కెసి త్యాగి అన్నారు. ఈ స్కీమ్‌ను చాలామంది వ్యతిరేకించారని, ఎన్నికల్లోనూ దాని ప్రభావం పడిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో తాము ఘర్షణ పడాలనుకోవడం లేదని పేర్కొంటూనే ఈ స్కీమ్‌ను తీసుకొచ్చినప్పుడే సాయుధ దళాలకు చెందిన కుటుంబాలు వ్యతిరేకించి విషయాన్ని ప్రస్తావించారు.

ఎన్నికల వేళ ఆయా కుటుంబాలు నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందని త్యాగి అన్నారు. దీంతోపాటు బీహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలను తెరపైకి తెస్తోంది. డిఫెన్స్ బిల్లును తగ్గించుకునేందుకు కేంద్రం 2022లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ అగ్నివీర్‌లుగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైన వారు నాలుగేళ్ల పాటు పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో 25 శాతం మంది మాత్రమే మరో 15 ఏళ్లు పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ స్కీమ్ తీసుకొచ్చినప్పుడు దేశవ్యాప్తంగా నిరస నలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పాటు తెలుగురాష్ట్రాల్లోనూ తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ముందు ఓ సందర్భంలో రాజ్‌నాథ్‌సింగ్ కూడా అగ్నిపథ్ నియామక పథకంలో అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పథకంలో లోటుపాట్లుంటే సరిదిద్దుతామని వ్యాఖ్యానించారు.



## గాజా స్కూల్‌పై దాడి: 35 మంది మృతి

**గాజా, జూన్ 6:** గాజాలో దారుణం జరిగింది ఓ స్కూల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. సెంట్రల్ గాజాలో ఉన్నయూఎన్ సంబంధిత స్కూల్‌పై జరిగిన అటాక్‌లో 35 మంది మరణించినట్లు అధికారులు చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నుసేరత్ శరణార్థి క్యాంపులో ఉన్న స్కూల్ టాప్ పై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు రెండు మిస్సైళ్లతో అటాక్ చేశాయి. స్కూల్ కాంపౌండ్‌లో ఉన్న హమాస్ కేంద్రంపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొంది. ఇజ్రాయెల్ హీనమైన నేరాలకు పాల్పడుతున్నట్లు హమాస్ మీడియా పేర్కొంది. దాడిలో గాయపడ్డవారిని అంబులెన్స్‌లో రెస్క్యూ బృందాలు తరలిస్తున్నాయి. క్లాస్‌రూమ్‌లు ధ్వంసం అయ్యాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్న వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి.

## కర్ణాటకలో మంత్రి నాగేంద్ర రాజీనామా

**బెంగళూరు, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల కేసులో మంత్రి బి.నాగేంద్ర గురువారం మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు విధాన సౌధలో జరిగిన విలేకరుల సమావేశంలో తన రాజీనామాగురించి నాగేంద్రప్రకటించారు. సర్కార్‌కు చెడ్డ పేరు రాకుండా తాను స్వయం ప్రేరణతో మంత్రి పదవికి రాజీనామా ఇస్తూ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తనకు అక్రమాలకు సంబంధం లేదన్నారు. వీటిపై సిట్ విచారణ జరుగుతుంది. నాపై వచ్చిన ఆరోపణలు రుజువు కాకపోతే మళ్ళీ మంత్రిగా వస్తానని చెప్పారు. రాజీనామా లేఖను సిఎంకు సమర్పిస్తానని చెప్పారు. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలోనే మంత్రి రాజీనామాతో తొలి వికెట్ పతనమైంది.

# చెక్‌రిపబ్లిక్‌లో రైలుప్రమాదం



### నలుగురు మృతి, 27 మందికి తీవ్ర గాయాలు

**ప్రాగ్వే,జూన్ 6:** ప్యాసింజర్‌రైలు గూడ్స్‌రైలును ఢీకొనడంతో కనీసం నలుగురు మృతిచెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. చెక్ రిపబ్లిక్‌లో జరిగిన ఈ సంఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అంతర్గత వ్యవహారాల మంత్రి విట్ రకుసాన్ మాట్లాడుతూ పార్డుబైస్ నగరంలో ఈ ప్రమాదంజరిగిందని, హైస్పీడ్ ప్యాసింజర్‌రైలు ప్రైవేటుసంస్థ రెగియో జెట్ కంపెనీకి చెందినదని తెలిపారు. అయితే ప్రమాదంలో బాధితులు ఎవ్వరికీ ప్రాణాపాయం లేదని, అందరూ కోలుకుంటున్నట్లుతెలిపారు. మొత్తం 380 మంది ప్యాసింజర్లు రైలులో ప్రయాణిస్తున్నారని, రైలు ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా తూర్పు స్లోవేకియాలోని కోస్సైస్ నగరానికి వెళుతున్నట్లు మంత్రి వివరించారు. ఈప్రమాదంలో ఇద్దరు ఉక్రెయిన్‌మహిళలు మృతిచెందారని ఆదేశ విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది. రెండురైళ్ల డ్రైవర్లు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. రవాణా మంత్రి మార్టిన్ కుప్కా మాట్లాడుతూ ప్రధాన ట్రాక్ ప్రాగ్వేనుంచి దేశంలోని తూర్పుప్రాంతానికి వెళ్లేట్రాక్‌ను మూసివేసామని, విచారణ పూర్తి అయ్యేంతవరకూ మూసివేస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది గంటల తర్వాత పాక్షికంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈరూటులో ప్రయాణీకులు వెళ్లకపోవడమే మంచిదని తెలిపారు.

రైలు ప్రమాదం జరిగిన పార్డుబైస్ కారిడార్ చెక్ రిపబ్లిక్‌కు ఎంతో కీలకమైనది. ప్రైవేటు రైలు కంపెనీ అధినేత రదిమ్ జాంకురా మాట్లాడుతూ రెగియోజెట్‌కంపెనీ మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ప్రధాని పీటర్ ఫియాలా ఈ ప్రమాదం ఒక పెద్ద విషాదమని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## కంగనాను చాచికొట్టిన సిఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్

**న్యూఢిల్లీ, జూన్ 6:** హిమాచల్‌లోని మండినుంచి కొత్తగా ఎన్నికైన బాలివుడ్‌నటి ఎంపి కంగనారనౌత్‌కు చేదు అనుభవం ఎదురయింది. చండీఘర్ ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కేందుకు వెళుతున్న సమయంలోనే ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ కానిస్టేబుల్ ఆమెను చాచి చెంప దెబ్బకొట్టింది. రైతులను అగౌరవ పరిచిందన్న అక్కసుతో ఆమె ఈ చర్యకు పాల్పడినట్లు తేలింది.

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఛండీఘర్ ఎయిర్‌పోర్టుకు భద్రతా వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. కాగా కంగనపై దాడిచేసింది కుల్వీందర్‌కౌర్ అని గుర్తించారు. రైతులను కంగనా రనౌత్ అగౌరవ పరిచారని, 15 నెలల పాటు సుదీర్ఘ నిరసన తెలిపితమకు వ్యతిరేకంగా వచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టభద్రత కల్పించాలనిచేసిన సుదీర్ఘనిరసనను విమర్శించిందని రైతులను అగౌరవ పరిచినందుకే తానీ చర్యకు పాల్పడినట్లు కానిస్టేబుల్ కుల్వీందర్‌కౌర్ వెల్లడించింది.

సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్ ఈ సంఘటనను నమోదు చేసుకున్నామని, కానిస్టేబుల్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. కాగా కంగనా అనుయాయులు కూడా అక్కడి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై కంగనా ఢిల్లీకి చేరుకున్న తర్వాత మీడియా చుట్టుముట్టి ప్రశ్నించినా ఆమె స్పందించలేదు. అయితే ఆమె ఇన్‌స్టాలో మాత్రం ఒక పోస్టుపెట్టారు. పార్లమెంటుకు వెళుతున్న క్రమంలో..మండికీ పార్లమెంటు సభ్యురాలు అని శీర్షికతో పోస్టుచేసారు. అంతేకాకుండా ఒక విడియో విడుదలచేస్తూ తాను సేఫ్‌గానే ఉన్నానని, అయితే పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతుండటం తనకు ఆందోళన కలిగించిందన్నారు. సెక్యూరిటీ చెక్‌ఇన్‌లో ఈసంఘటన జరిగిందని, మహిళాగార్డు తాను అటుగా వెళుతున్న సమయం చూసి హటాత్తుగా వచ్చి తనను కొట్టిందని తెలిపారు. నన్ను ఎందుకు కొట్టావని ప్రశ్నించానని, అందుకు బదులుగా తాను రైతులను గౌరవిస్తానని, మీరు కించపరిచారని చెప్పిందని కంగనా తన విడియోలో వెల్లడించారు.

తానురైతులకు సంపూర్ణ మద్దతిస్తానని, అయితే పంజాబ్‌లో పెరుగుతున్న ఉగ్రవాదమే ఆందోళనకరంగా మారుతున్నదని ఆమె అన్నారు. చండీఘర్‌మీదుగా మండికి వెళుతున్న సమయంలో రైతులు ఆమె కాన్వాయ్‌ను అడ్డుకున్నారు.

ఈ తరుణంలోనే ఆమె మీడియాకు స్పందిస్తూ వారు రైతులు కాదని, వారంతా ఉగ్ర వాదులని వ్యాఖ్యలుచేసారు. ఈ వ్యాఖ్యలపైనే ఇపుడు కానిస్టేబుల్ కుల్వీందర్ సింగ్‌కౌర్ ఆమెను చాచికొట్టిందని ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి.

## ఇకపై అంతా కష్టకాలమే

### ఓటమిపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి



**కోల్‌కతా, జూన్6:** పశ్చిమబెంగాల్‌కు చెందిన కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన బహరంపుర్ నియోజకవర్గానికి ఆయన పాతికేళ్లుగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కానీ, ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ నేత యూసఫ్ పఠాన్ చేతిలో 85 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఓటమిపై స్పందించిన అధిర్ తన రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై రాబోయే కాలమంతా నాకు కష్టకాలమే. తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటానని అనడంలో సందేహం లేదు.

ఎందుకంటే రాజకీయాల్లో తప్ప మరే ఇతర విషయాల్లో నాకు నైపుణ్యాలు లేవు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతో పోరాటం చేశా. కానీ, నా కుటుంబ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆదాయ వనరులను ఏర్పాటుచేసుకోలేదు. రాబోయే రోజుల్లో వచ్చే కష్టాలను ఎలా అధిగమించాలో తెలియడం లేదు అని అధిర్ మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో కీలక నేతగా వ్యవహరించిన అధిర్ ఓటమి అనంతరం అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి వస్తోంది. దీనిపై ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఈ ప్రాంతంలో నాకు సొంత స్థలం కూడా లేదు. ప్రస్తుతం నా కూతురు చదువు కొనసాగిస్తోంది. ఈ ప్రాంతంలోనే మరో ప్రత్యామ్నాయాన్ని వెతుక్కోవాల్సి ఉంది అని అన్నారు. ఎంపిగా వ్యవహరిస్తున్న సమయంలో తాను ఆ పదవిని వదులుకోవాలని నిర్ణయించుకున్నట్లు అధిర్ తెలిపారు. నాడు పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కోరిక మేరకే కొనసాగించానని అన్నారు. ఓటమి తర్వాత కాంగ్రెస్ నాయకుల నుంచి ఇప్పటివరకు తనకు కనీసం ఫోన్ కూడా రాలేదని పేర్కొన్నారు.

## లంచాలకూ ఇఎంఐలు!



**గాంధీనగర్, జూన్6:** గుజరాత్‌లో లంచావతారులైన కొందరు అధికారులు తమ జాలి గుండెను చూపిస్తున్నారు. బాధితులకు లంచం భారంగా మారుతుందని దయ చూపించి ఆ మొత్తాలను ఇఎంఐల రూపంలో స్వీకరిస్తున్నారట. ఈ విషయాన్ని సాక్షాత్తూ గుజరాత్ యాంటీ కరెప్షన్ బ్యూరో డిజిపి షంషేర్‌సింగ్ వెల్లడించారు. చాలా మంది బాధితులు తొలి ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించిన తర్వాత తమ వద్దకు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన పలు కేసులను ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక సిఐడి క్రైమ్ ఇన్‌స్పెక్టర్ దొంగ సొత్తు స్వాధీనం కేసులో బాధితుడి వద్ద నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీనిని ఇన్‌స్టాల్ మెంట్లుగా విభజించి నెలకు రూ.10వేలు చెల్లించాలని సూచించారు. ఈ నెల మొదట్లో గుజరాత్ నీటి సరఫరా విభాగంలో బోర్డులో ద్వితీయ శ్రేణి అధికారి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.1.2 లక్షల లంచం డిమాండ్ చేశారు. దానిని నెలకు రూ.30 వేలు చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్లుగా చెల్లించాల్సిందిగా సూచించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ యేడాది మార్చిలో ఎస్‌జిఎస్‌టి బోగస్ బిల్లింగ్ స్కామ్‌లో అధికారులు నిందితుడి నుంచి రూ.21 లక్షల లంచాన్ని డిమాండ్ చేశారు. దీనిని నెలకు రూ.2 లక్షల చొప్పున 10 వాయిదాలు రూ.లక్ష ఒక వాయిదాలో ఇవ్వాలని కోరారు. ఈ యేడాది ఏప్రిల్ 4వ తేదీన సూరత్‌లోని ఒక ఉప సర్పంచ్, తాలూకా మెంబర్ గ్రామంలోని రైతుల నుంచి రూ.85 వేలు డిమాండ్ చేశారు. గ్రామీణుల ఆర్థిక పరిస్థితి చూసి ఆ మొత్తాన్ని మూడు ఇఎంఐలుగా చెల్లించాలని కోరారు. మరో కేసులో నలుగురు సైబర్ పోలీసులు రూ.10 లక్షల లంచాన్ని నాలుగు ఇఎంఐల్లో అడిగినట్లు ఎసిబి డిజిపి వెల్లడించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఇటువంటి విధానాల్లో లంచాలు స్వీకరించడం పెరిగిపోయిందని డిజిపి తెలిపారు. ఈ బాధితుల్లో వివిధ కేసుల్లో నిందితులు ఉండటంతో వారు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయలేకపోతున్నారని చెప్పారు.

## అంతరిక్షంలో వెయ్యిరోజులు..

### రష్యా వ్యోమి ఓలెగ్ రికార్డు!



**మాస్కో, జూన్ 6:** అంతరిక్షంలో వెయ్యిరోజుల పాటు గడిపిన ఓ రష్యా వ్యోమగాని కొత్త రికార్డు సృష్టించారు. ఒలెగ్ కానోనెన్కో(59) 2008 నుంచి ఐదుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. ఒలెగ్ కొనొనెన్కో (59) 2008 నుంచి ఐదు సార్లు అంతర్జాతీయ కేంద్రానికి ప్రయాణించారు. జూన్ 4వ నాటికి ఆయన వెయ్యిరోజుల పాటు అంతరిక్షంలోనే నివసించారు. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉన్నవ్యోమగామిగా ఒలెగ్ రికార్డు సృష్టించారని రష్యా అంతరిక్ష సంస్థ రోస్కాస్మోస్ ప్రకటించింది.

గత ఏడాది సెప్టెంబర్ 15 నుంచి ఆయన అక్కడే ఉంటున్నాడు. సెప్టెంబర్ 23 వరకు ఐఎస్ఎస్‌లోనే ఉంటారు. అప్పటికిఆయన 1,110 రోజులు రోదసి గడిపినట్లవుతుంది.

# గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తాం



గురువారం సచివాలయంలో గ్రామీణ రహదారుల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క

## దెబ్బతిన్న రోడ్లకు నాణ్యతాప్రమాణాలతో మరమ్మతులు

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలు, గ్రామీణ స్థానిక సంస్థలతో వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో గ్రామీణ రహదారుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధులను ఉపయోగించి గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పంచాయతీలలో వివిధ అభివృద్ధి పనుల కోసంనప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పంచాయతీల మౌలిక సదుపాయాల కోసం కొత్త పనులను ప్రతిపాదనలు పంపాలని కోరారు. పంచాయతీలలో ఇప్పటికే పాడైన రోడ్లకు మరమత్తులు, కొత్త రహదారుల నిర్మాణం వంటి అంశాలపై అంచనాలు తయారు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనుల్లో నాణ్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నేనెప్పుడూ రేసులో ఉండను

## ఎవరికి ఏం ఇవ్వాలనేది అధిష్ఠానం నిర్ణయం

## పార్టీ ఏది ఆదేశిస్తే అది నిర్వహిస్తా: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** పార్టీ తనకు ఏది ఆదేశిస్తే అది నిర్వహిస్తానని, తాను ఎప్పుడు రేసులో ఉండనని, ఎవరికి ఏం ఇవ్వాలనేది పార్టీ నిర్ణయం అంటూ బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. తనకు ప్రధానమంత్రి నరేంద్రమోడి ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానని అన్నారు. లోకసభ ఫలితాల తరువాత సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపికి బిఆర్ఎస్ ఓట్లు బదిలీ అయ్యాయన్నారు. అంటున్నారన్నారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే దొంగే దొంగే అన్నట్లుగా ఉందన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ అసెంబ్లీలో ఒప్పందం చేసుకుని ఎన్నికల్లో గెలిచిందన్నారు. కాంగ్రెస్ కేవలం ఎనిమిది సీట్లు మాత్రమే గెలిచిందన్నారు. ఆరు నెలలకే బిజెపిని ఎనిమిది సీట్లు సాధించిందన్నారు. గొర్రెల పంపిణీ, ధరణి, డ్రగ్స్ అన్ని తెరపైకి తీసుకుని వచ్చి బిఆర్ఎస్‌తో బేరసారాలకు తీసుకుని వచ్చారన్నారు. పాత్రదారులను అరెస్టు చేశారని, సూత్రదారులను ఎవరో చెప్పడం లేదన్నారు.

బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని గతంలో ప్రచారం చేశారన్నారు. రేవంత్ మాటాలతో ప్రజలు మభ్యపెట్టారన్నారు. కెసిఆర్ వాళ్ల ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. టికెట్ విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ లోపాయికర ఒప్పందం చేసుకున్నా రన్నారు. కాంగ్రెస్. బిఆర్ఎస్ ఎమ్మెల్యేను ఎంపిగా బరిలోకి పంపిందన్నారు. ఎందుకు రాజీనామా చేయని వారిపై చర్యలు తీసుకోలేద న్నారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి ఉత్స వాలు అంటున్నారని, ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ తల్లినా? లేదంటే బలిదేవతనా? అంటూ ప్రశ్నించారు.

సోనియాగాంధీని బలి దేవత అని రేవంత్‌రెడ్డి అనలేదా అంటూ ప్రశ్నించారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఎనిమిది సీట్లలో బిజెపిని గెలిపించరన్నారు. బిఆర్ఎస్‌కు ఒక్క సీటు



రాలేదని, కంచుకోట అయినా కరీంనగర్, మెదక్‌లలో ఓడిపోయారన్నారు. రాజకీయంగా బిఆర్ఎస్‌ను బొందపెట్టారన్నారు. ఆ పార్టీది ముగిసిన అధ్యాయం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం వాటా బిసిలకు ఇస్తామని ప్రటకించారు. మొదట అవి ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు. ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఉందని, శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతిని కలుస్తామన్నారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యం

### జనసభ పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మాదిగ జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మాదిగ జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పాల్వంచలో ప్రారంభమవుతుందనీ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాలలో వీటిని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మదిగ జన సభ జేఏసీ వ్యవస్థాపకుడు డా.పిడమర్తి రవి, మాదిగ రాజకీయ వేదిక అధ్యక్షుడు చంద్రశేఖర్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ ప్రసిడెంట్ మహేశ్, ఉపాధ్యక్షుడు కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్లాంటాలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అట్లాంటలోని మహాత్మగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. గాంధీ ఫౌండేషన్ ఆఫ్ యుఎస్ఏ ఆహ్వానం మేరకు అట్లాంట వెళ్లిన ఆయన డా.మార్టిన్ లూథర్ కింగ్ సెంటర్‌లోని గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఫ్రీడమ్ హాల్, గాంధీ రూం, కింగ్ రూం, ఎటర్నరల్ ఫ్లేమ్, ప్రసిద్ద ఎబినేజర్ బాపిస్ట్ చర్చ్, కింగ్స్ బర్త్ హోం, విజిటర్స్ సెంటర్ కింగ్ క్రిప్ట్‌లను సందర్శించారు. అట్లాంటలోని గాంధీ విగ్రహ ఏర్పాటుకు సాకారం చేసినందుకు ఇండియన్ ఎంబసి, ఇండియా కౌన్సిల్ ఫర్ కల్చరల్‌రిలేషన్స్, వివిదధ కమ్యునిటీ ఆర్గనైజర్స్‌తో పాటు నేషన్ పార్కు సర్వీస్‌కు శ్రీధర్‌బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎఫ్‌యుఎస్ఏ మీడియా డైరక్టర్ రవి పోణంగి, ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ ఆంటోని థాలియాత్, చైర్మన్ సుభాష్ రజ్దాన్ పాల్గొన్నారు.

# ఓటమి రేవంత్‌దే

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గణనీయంగా పడిపోయిన, ఓడిపోయిన, పారిపోయిన వ్యక్తి ఎవరంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి ఓడిపోయారన్నారు. ఆ తరువాత ముఖ్యమంత్రి అయ్యారని, తాను ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టారన్నారు. తన సొంత జిల్లా అయినా మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాలు గెలిస్తే ఆ విజయంతో రేవంత్‌రెడ్డి పాత్రం నామమాత్రం అన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని అది పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ విజయానికి కారణం జానారెడ్డి, భువనగిరిలో కోమటిరెడ్డి బ్రదర్స్, వరంగల్‌లో కడియం శ్రీహరికి ఉన్న రాజకీయ బలం, పెద్దపల్లిలో వెంకటస్వామి కటుంబానికి ఉన్న ప్రాధాన్యతలే కారణం అన్నారు. అంతేకానీ ఏ పార్లమెంటు నియోజక వర్గం లోనూ రేవంత్‌రెడ్డి పాత్ర అసలు లేదంటూ దూయబట్టారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ఓడిపోయినా, కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చుందన్నారు. రాష్ట్రంలో కల్తీ విత్తనాలతో, విద్యుత్ కొరతలతో రైతులు సతమతం అవుతున్నారన్నారు.

బిఆర్ఎస్ పుణ్యం వల్లనే కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది సీట్లు గెలుపొందిందన్నారు. పార్లమెంటు ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అంటూ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అసలు తన వల్ల కాంగ్రెస్ పార్టీకి గెలుపే సాధ్యం కాలేదన్నారు. అటువంటి వ్యక్తులు నరేంద్రమోడీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. నరేంద్రమోడీ మోడోసారి ప్రధాని కాబోతున్నారన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం అందరిని కులపుకుని ముందుకు పోతుందని, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందని వెల్లడించారు.

# ముగిసిన ఐ సెట్-2024 పరీక్షలు

## 90.47 శాతం హాజరు.. 8న ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలను బుధవారం రెండు సెషన్‌లలో.. గురువారం ఒక సెషన్‌లో నిర్వహించారు. పరీక్షలకి 86,156 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో బాలురు 41,189 మంది ఉండగా.. బాలికలు 44,966 మంది ఉండగా.. ఒకరు ట్రాన్స్ జెండర్ ఉన్నారు. పరీక్ష దరఖాస్తు చేసుకున్న వారిలో 90.47 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఐ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ నరసింహచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ సెట్ ప్రాథమిక కీని ఈ నెల 8న విడుదల చేయనున్నారు. ఈ నెల 9 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. పరీక్షకు 86,156 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 77,942 మంది పరీక్షలకి హాజరయ్యారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 116 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. బుధవారం ... ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక సెషన్‌ను నిర్వహించగా.. గురువారం ఉదయం సెషన్‌తో పరీక్షలు ముగిశాయియి. ఐసెట్ పరీక్షల కోసం తెలంగాణలో 111 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఆంధ్రప్రదేశ్‌లో 5 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐ సెట్-2024 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించింది.

## గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుచేయండి

### ముఖ్యమంత్రికి దేశీ గోవంశ రక్షణ సమితి వినతి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి ప్రతినిధలు కలిసి వినతిపత్రం ఇచ్చారు.

ఇటీవల కంటైనర్లలో తరలిస్తుండగా పశువలు మృతి చెందిన విషయం కూడా ప్రస్తావించారు. గోరక్షణ చట్టం లొసుగులు నిందితులకు ఉపయోగపడేలా ఉన్నాయని వాటిని కూడా మార్చాలని కోరారు. గోచర భూములు దురాక్రమణలో ఉన్నాయని వాటిని విముక్తి చేయాలని కోరారు. గోవుల సంరక్షణ కోసం ప్రభుత్వం విధానం ప్రకటించాలని వారు సూచించారు.

## ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు మూడోరోజు 80 శాతం హాజరు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కాగా గురువారం థర్డ్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. మూడో జరిగిన పరీక్షకి 80.32 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలో థర్డ్ లాంగ్వేజ్‌కి 10,181 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 8,177 మంది పరీక్షకి హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు. పరీక్షలు ఈ నెల 13 వరకు కొనసాగనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) పరీక్షని మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించగా.. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు యధావిధిగా నిర్వహిస్తున్నారు. సైన్స్ పరీక్షను మాత్రం రెండు రోజులపాటు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలోని పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను ఒక రోజు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనుండగా .. రెండో రోజు పార్ట్-2 బయాలజికల్ సైన్స్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు.



అభివాదం చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య, రాజారాంయాదవ్ తదితరులు

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

### లేదంటే మిలిటెంట్ తరహా పోరాటాలకు సిద్ధం

### రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బిసిలు 42 శాతం రిజర్వే షన్లు కల్పించాల్సిందేనని లేకుంటే మిలిటెంట్ పోరాటాలకు బిసిలు సిద్దం కావా లని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి జనసభ అధ్యక్షుడు రాజారాంయాదవ్ అధ్యక్షతన 'కామారెడ్డి డిక్లరేషన్-సమగ్ర కుల గణన'పై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్యతోపాటు బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, పలువురు ప్రొఫెసర్లు హాజరయ్యారు.

కృష్ణయ్య మాట్లాడుతూ ఎంపిలు, ఎమ్మెల్యేలుగా అవకాశం ఇవ్వని ఆధిపత్య కుల పార్టీలు.. కనీసం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా లేకపోవడం బాధాకరమన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం బిసి సంఘాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చేందుకు ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు.

రాజారాంయాదవ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన, 42శాతం రిజర్వేషన్ల సాధనకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈనెల 15న ఇందిరాపార్క్ వద్ద బిసిజనసభ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి బిసికులసంఘాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ సంజీవ్‌నాయక్, ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బిసి మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రాజెక్టులపై ప్రత్యేక కార్యాచరణ

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇక సింగరేణి కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ సూచించారు. ఉద్యోగుల సంక్షేమం, రక్షణ, కొత్త ప్రాజెక్టులు, నూతన కార్యక్రమాల తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు.

హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత ప్రైవేటు రంగంతో పోటీ పడేలా మన సామర్థ్యాలు, ఆలోచనా విధానాల్లో మార్పు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. సింగరేణి వ్యాపార విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయని, అధికారులు, ఉద్యోగులు, తమ బాధ్యతలను సమర్థవం తంగా, సకాలంలో నిర్వహించినట్లయితే దేశంలోనే మన సంస్థను అత్యున్నత స్థాయిలో నిల బెట్టొచ్చని పేర్కొన్నారు. ఇదే సమయంలో విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం చూపే వారిపట్ల ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నఅన్ని విభాగాల పనితీరుపైనా నెలవారీ సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వాటి పని తీరులో మెరుగుదల లేకపోయినట్లయితే, తమకు అప్పగించిన పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రక్షణ, సంక్షేమం, వైద్యం, ప్రొక్యూర్‌మెంట్, ఫైనాన్స్, విజిలెన్స్, రవాణా, ఉత్పత్తి తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వర్షానికి నిలిచిపోయిన 25వేల టన్నుల బొగ్గు

### లక్ష క్యూబిక్ మీటర్ల ఒబికి అంతరాయం

### సత్తుపల్లిలో 30 మి.మీ. వర్షం

**సత్తుపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:** సత్తుపల్లిలో బుధవారం రాత్రి కురిసిన వర్షం ప్రభావం మూలంగా జలగం వెంగళరావు మరియు కి ష్టారం ఓపెన్ కాస్టు గనులలో బొగ్గుకు మట్టి వెలికి తీతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలో రాత్రికి రాత్రే కురిసినటువంటి వర్షం 30 మి.మీటర్లు నమోదు కాగా, ఈ అకాల వర్షం మూలంగా పైరెండు ఓసీలలో విపరీతంగా వర్షపు నీరు చేరడంతో 25వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, లక్ష క్యూబిక్ మీటర్ల మట్టికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం ప్రభావం మూలంగా ఎక్కడి వాహనాలు అక్కడే గనుల్లో నిలిచిపోయాయి. ఓసీలలోకి చేరినటువంటి నీరును పైప్‌ల ద్వారా వెలికి తీయిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు ప్రహల్దాద్, ఎంవి. నర్సింహారావులు తెలిపారు. గురువారం నుండి బొగ్గుకు ఏవిధమైనటువంటి అంతరాయం లేకుండా ఉత్పత్తి జరుగుతున్నట్లు వారు తెలిపారు.

# సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు



సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలుపొందిన డైరెక్టర్లు

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 6, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అర్బన్ బ్యాంక్ పాలకవర్గానికి జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం 12 డివిజన్‌లలో 8 డివిజన్‌లలో బిఆర్ఎస్ బలపరిచిన డైరెక్టర్‌లు విజయం సాదించారు. గత వారం రోజులుగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. డైరెక్టర్‌ల స్థానాలలో గెలుపొందడానికి బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు ప్రచారం చేస్తూ ఒక్కో ఓటుకు మూడు వేల వరకు ఇచ్చినట్లు తెలుస్తోంది. బ్యాంక్ ఎన్నికలు పార్టీలకు సంబందం లేకుండ జరుగుతున్నప్పటికి రాజకీయంగా ప్రాదాన్యత ఉండడంతో పార్టీల అభ్యర్థులు బరిలో దిగుతున్నారు. గురువారం జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన రాపెల్లి లక్ష్మీనారాయణ, అడ్డగట్ల మురళీ, పాటి కుమార్‌రాజు, బుర్ర రాజు, వేముల సుక్కమ్మ, అడ్డగట్ల దేవదాస్, ఎనగందుల శంకర్, కోడం సంజీవ్‌లు గెలుపొందగా కాంగ్రెస్ బలపరిచిన చొప్పదండి ప్రమోద్, బిజెపి బలపరిచిన పత్తిపాక సురేష్, స్వతంత్ర అభ్యర్థులు వలస హరిణి, గుడ్ల సత్యనంద్‌లు గెలుపొందారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఎనిమిది మంది డైరెక్టర్‌లుగా ఎన్నిక కావడంతో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవిని ఆ పార్టీ కైవసం చేసుకోనుంది. మొత్తం 12 డివిజన్‌లలో 6177 మంది ఓటర్లు ఉండగా 4760 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో అవినీతిమాయ

### 15 గుంటల భూమి వివాదంలో మున్సిపల్ అధికారులు

### పోలీసుల అదుపులో మున్సిపల్ ఆర్ఓ

### మున్సిపల్ కార్యాలయంలో పోలీసుల తనిఖీలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు మంచినీరు రోడ్లు డ్రైనేజీ వీధిదీపాలతో పాటు, పట్టణ సుందరీకరణ చేస్తూ పట్టణ అభివృద్ధికై సాయాశక్తుల కృషి చేయాల్సి ఉండగా ఓ భూవివాదంలో తల దూర్చిన అవినీతి ఆరోపణలు అధికారులు ఎదుర్కొనడంతో పోలీసులు తనిఖీలు చేయగా అనేక విషయాలు బట్టబయలు కానున్నాయి. జగిత్యాల మున్సిపల్‌లో ప్రతి విభాగంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని పలు సందర్భాల్లో బాధితుల పాటు పట్టణ ప్రజలు పేర్కొంటున్న ఎవరు నమ్మలేదు. గత కొంత కాలంగా టౌన్ ప్లానింగ్‌లో గానీ, శానిటేషన్‌లోగానీ ఆర్వో ఆఫీసులతోపాటు పలు విభాగాలలో అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు బాధితులు అనేక మార్లు చెప్పిన విషయం తెలిసింది. కాగా 15 రోజుల క్రితం నిజామాబాద్ రోడ్డు ప్రాంతంలో 15 గుంటల భూమి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి లక్షలలో అధికారులతో పాటు ప్రజాపతినిదులు పలువురు ప్రమేయంతో డబ్బులు చేతులు మారిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న భూ బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబును పిలిపించుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై మున్సిపల్ ఆర్వోను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాషతోపాటు అదనపు కలెక్టర్ దివాకర్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి భూమికి సంబంధించిన పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ విషయమై పోలీసులు మున్సిపల్ ఆర్వోను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. దాంతో మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు సెలవు పెట్టాడు. ఒకరోజు ముందు బుధవారం మున్సిపల్ సంబంధించిన పాత 200 చెక్కులపై సంతకాలు పెట్టినట్లు సమాచారం. ఈ భూమి వేదం సంబంధించి మున్సిపల్ కార్యాలయానికి ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌తోపాటు టౌన్ ఎస్సై వచ్చి రికార్డులు తనిఖీచేసి అవసరమైన వాటిని తీసుకెళ్లారు. భూవివాద విషయమై మున్సిపల్ ఆర్వోను పూర్తి విచారణ చేస్తే వీటితోపాటు భూములకు సంబంధించిన అనేక అక్రమాలు బయటపడే అవకాశం ఉన్నదని అనంతరం తనపై కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

## బిఆర్ఎస్ అధ్యక్షుడిగా దళితులకు పగ్గాలు ఇచ్చి

# సామాజిక న్యాయం చేయాలి

### కెసిఆర్‌కు బిజెపి సుపారితో మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ఓటమి

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** బిజెపి నుంచి సుపారి తీసుకోవడం వల్లే మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ఎంపిగా ఓటమి పాలయ్యారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గురువారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ తన కుటుంబం కోసం లక్షల మంది బిఆర్ఎస్ కార్యకర్తలను మోసం చేశారని ఆరోపించారు. సిఎం సొంత జిల్లా అంటూ ఉండదు రాష్ట్రం అంతా సిఎందే అని అన్నారు. కెసిఆర్ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్‌ను అసెంబ్లీ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్‌లో కూడా ప్రజలు గెలిపించి 65 ఎమ్మెల్యేల బలాన్ని ప్రజలు పెంచారని ఆయన తెలిపారు.

బిజెపి రాములవారి పేరుతో ఓట్లు అడి గినా ఎనిమిది సీట్లలో మాత్రమే గెలిపించారని శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. మేం బిజెపితో కొట్లాడలేదని, దేవుడి విగ్రహంతో కొట్లాడినామని అయినా అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ ఓట్ల శాతం పెరిగిందని ఆయన చెప్పారు. బిజెపి ఎనిమిది సీట్లు గెలిచినా ఇది బలుపు కాదు వాపు మాత్రమే అని ఆయన అన్నారు. కెసిఆర్ సపోర్టుతో బిజెపికి ఓటింగ్ పెరిగింది అని యెన్నం శ్రీనివాసరావు సూత్రీకరించారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎలాగూ సామాజిక న్యాయం చేయలేదు కానీ ఇప్పుడైనా బిఆర్ఎస్ అధ్యక్ష పదవిపై దళితులను కూర్చొబెట్టాలని ఆయన కోరారు. అహంకారంతో విర్రవీగిన కెసిఆర్‌కు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని, అలాగే ఆయన శిష్యుడు కూడా ఎపిలో అన్ని వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయడంతో తగిన గుణపాఠం నేర్పారని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థలో 70శాతం ఓట్లు కాంగ్రెస్‌కు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు.

# ఖర్గే, కెసి వేణుగోపాల్‌తో మల్లు రవి భేటీ



**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి గురువారం ఢిల్లీకి వెళ్లారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయన ఆశిస్సులు తీసుకున్నారు. అనంతరం ఏఐసిసి కార్యదర్శికెసి వేణుగోపాల్ ఇంటికి వెళ్లి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. మల్లురవికి ఇద్దరు నాయకులు అభినందించారు. టికెట్టు ఇచ్చినందుకు నమ్మకంతోకష్టపడి గెలిచినావని వారు రవిని కొనియాడారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన 8మందిలో నలుగురు ఎస్సీ ఎస్టీ ఎంపిలు ఉన్నారని ఆయన మల్లికార్జునఖర్గేకు వివరించారు. ముగ్గురు ఎస్సీ ఎంపిలు, ఒక ఎస్టీ ఎంపి ఎన్నికైనట్లు తెలిపారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయారని తెలిపారు.

# గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## టిజిపిఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** తెలంగాణలో గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 9న జరగనున్న గ్రూప్1 పరీక్ష కోసం చేసిన ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన వివరించారు. 31 జిల్లాలో 4లక్షల మంది అభ్యర్థుల కోసం 897 పరీక్ష కేంద్రాలు సిద్ధం చేసినట్లు వివరించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్లతో పాటు ఒక పోలీసు ఉన్నతాధికారిని కూడా నోడల్ ఆఫీసర్‌గా నియమించినట్లు చెప్పారు. ప్రతి 20 కేంద్రాలకు ఒక రీజినల్ కో ఆర్డినేటర్‌ను నియమించినట్లు తెలిపారు. బయోమెట్రిక్‌పై ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు…తగిన సంఖ్యలో పరికారలను అందు బాటులో ఉంచామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని,అందుకోసం పోలీసు,ఇతర శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల జారీకి కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో చాలా కాలంగా పేదలకు అందకుండా నిల్చిపోయిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులపై సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.

గురువారంనాడు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పునరుద్దరించింది. గత ప్రభుత్వం జారీ చేసి మధ్యలోనే నిలిపివేసిన 60వేల పైచిలుకు సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులను కొత్త ప్రభుత్వం ఆమోదించింది. ఈ చెక్కులను కూడా జారీ చేస్తున్నారు. ఒకటి,రెండు రోజుల్లో చెక్కులు లబ్దిదారులకు చేరనున్నాయి.

# 8 నుంచి డిఇఇ సెట్-2024 దరఖాస్తుల స్వీకరణ

## నెలాఖరు వరకు ఆన్‌లైన్‌లో అవకాశం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐ.ఈడీ), డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే డీఈఈ సెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 8 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.

దరఖాస్తులను జూన్ 30 వరకు స్వీకరించనున్నట్టు డీఈఈ సెట్-2024 కన్వీనర్, ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టరన రాధా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఈ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు 17 సంవత్సరాలు పూర్తయి ఉండాలని సూచించారు. డీఈఈ సెట్-2024ను జులై 10న నిర్వహించనున్నారు. డీఈఈ సెట్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో 2024-26 సంవత్సరాలకి సంబంధించిన కోర్సుల్లో చేరడానికి డీఈఈసెట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# ఓవైపు గ్రౌటింగ్ పనులు మరోవైపు సిఎస్ఎంఆర్ఎస్ పరిశోధనలు

## ఎన్‌డిఎస్‌ఎ సిఫార్సుల అమలు కోసం వేగం పెంచిన ఏజెన్సీలు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎస్‌ఎ) సూచనల మేరకు జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామం లోని లక్ష్మీ బారేజ్‌కు చెందిన ఏడో బ్లాక్‌లోని 18,19 పియర్లవద్ద గ్రౌటింగ్ పనులు చేస్తుండగా, మరోవైపు సిఎస్ఎంఆర్ఎస్ నిపుణుల పరిశోధనలు కూడా గురువారం కొనసాగినాయి. కేంద్ర సాయిల్,మెటిరియల్ పరిశోధన సంస్థ నిపుణులు మరో ఐదు రోజులు అక్కడే ఉండి బ్యారేజికి సంబంధించిన అనేక మెటీరియల్, సాయిల్ సంబందించిన నమూనాలు సేకరించి పరిశోధనలు చేస్తున్నారు.గ్రౌటింగ్ కోసం కార్మికులను పెద్ద ఎత్తున వినియోగిస్తుండటంతో పాటు బరాజ్ దిగువన నీటి ప్రవాహంకు కొట్టుకొని పోయిన పియర్ల చుట్టుఉన్న ఇసుక కొట్టుకుపోకుండా యంత్రాల సాయంతో షీట్‌పైల్ అమర్చుతున్నారు డౌన్ అప్ స్టీమ్‌ల సిసి బ్లాక్‌లను తీసి అమర్చుతున్నారు. బారేజ్‌లో 85 గేట్లు ఉంటాయి అందులో 78 గేట్లు ఎత్తారు.

# కోదండరామ్‌తో టిజిఒ, టిఎన్జీఒ ప్రతినిధుల భేటీ

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, అధికారుల సమస్యలను పరిష్కరించాలని టీజీవో, టీఎన్జీవో ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సమస్యల పరిష్కారం కోసం గురువారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ త్రిసభ్య కమిటీ సభ్యులు కోదండరామ్, చిన్నారెడ్డితో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారులు, టీఎన్జీవోలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏలూరి శ్రీనివాసరావు, జగదీశ్వర్ వివరించారు. టీజీవో, టీఎన్జీవో ప్రతినిధులు తెలిపిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా చిన్నారెడ్డి, కోదండరామ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘాలతో త్వరలోనే సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ఎస్సీ ఉపకులాలకు మరో కొత్త కార్పొరేషన్

## మాల, మాదిగ కార్పొరేషన్ల ఏర్పాటుకు ఇప్పటికే ఉత్తర్వులు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎస్సీ ఉపకులాలకు కొత్తగా మరో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఈ ఉపకులాల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేయనుంది.

కాగా సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను మాల, మాదిగ కార్పొరేషన్లుగా విభజిస్తూ పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. తాజాగా ఎస్సీల్లోని ఉపకులాలకు కూడా కొత్తగా ఇంకో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆయా కులాల వారికి అభివృద్ధి అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణలో బిజెపికి గణనీయ సీట్లు

## గతంలోకంటే ఎక్కువ సీట్లు, ఓట్ల శాతం సంపాదించాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి గణనీయమైన సీట్లు పొందిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్ల శాతం సంపాదించామన్నారు. సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో గత పది సంవత్సరాల తెలంగాణాలోనూ స్వతంత్రంగా పోటీ చేసి ఇన్ని సీట్లు ఎప్పుడు పొందలేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది ఎమ్మెల్యే స్థానాలు గెలిచాం, ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలిచామన్నారు.

మోడీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు ఇది నిదర్శనం అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 14శాతం ఓట్లతో 8 చోట్ల గెలిపించుకున్న తెలంగాణ ప్రజలు, సరిగ్గా ఆరు నెలల తరువాత జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో 35శాతం ఓట్లతో ఎనమిది పార్లమెంటు సీట్లను అందించారన్నారు. తెలంగాణలో బిజెపి సరైన రాజకీయ ప్రత్యామ్యాయంగా ఎదుగుతుందన్నారు. ప్రజల ఓటింగ్ ఇందుకు నిదర్శనం అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ల శాతం 39శాతం కాగా ఇప్పుడు 40శాతం అన్నారు. ఆరు నెలల తమ పాలనకు రెఫరెండంగా ప్రకటించుకున్న కాంగ్రెస్ కేవలం ఒక్క శాతం ఓటును మాత్రమే అదనంగా పొందిందన్నారు. అదే సమయంలో తమ ఓటింగ్ శాతం రెండున్నశాతం పెరిగిందన్నారు.

కాంగ్రెస్ ముసుగులో మజ్లీస్ పార్టీ సికిందరాబాద్‌లో పనిచేసిందన్నారు. నాంపల్లి నియోజకవర్గాన్ని గమనిస్తే ఈవిషయం స్పష్టమవుతుందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ బలహీనపడటం, ఆరు నెలలో కాంగ్రెస్‌పై తీవ్రమైన వ్యతిరేకత వస్తున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో రాజకీయ శూన్యత నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో బిజెపిని ప్రత్యామ్యాయంగా ఉండాలని అండగా నిలిచారు. దేశవ్యాప్తంగా కూడా బిజెపి గణనీయమైన ఫలితాలు సాధించిందన్నారు. మూడోసారి ప్రధాని పదవిని మోడి అధిరోహించనున్నారన్నారు. హ్యాట్రిక్ పిఎం మోడి అన్నారు. సొంతంగా బిజెపి 241 సీట్లు గెలువడం, ఎన్‌డిఏ 293 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుండటం సంతోషంకరం అన్నారు. రామమందిరం రాజకీయ పరమైన అంశం కాదని, దేశ వ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆధారంగానే తాము ఎన్నికలకు వెళ్తామన్నారు .పార్టీయే మా శ్వాస అన్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకుండా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తామన్నారు.

# కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**18,565 ఓట్ల ఆధిక్యతలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

**ముగిసిన మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు**

**రెండో ప్రాధాన్యత 1,55,059 లక్షల ఓట్లు**



**నల్లగొండ అర్బన్, జూన్ 6, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల హడావిడి. .అలాగే ఫలితాలు రిలీజ్ అయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి చూపు తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక పైన ఉంది పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎలక్షన్ జరిగిన సంగతి తెలిసిందే. మే 27వ తేదీన ఉప ఎన్నిక జరిదింది. జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి కావడంతో నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఉప ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. మూడు జిల్లాల్లో మొత్తం 3 లక్షల 36 వేలమంది గ్రాడ్యుయేట్స్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బుధవారం ఉదయం నుంచి వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు పట్టణంలోని దుప్పలపల్లి గిడ్డంగులలో రెండోరోజు ఉత్కంఠభరితంగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్టు కొనసాగుతోంది. ఇప్పటికే మూడు రౌండ్లు పూర్తి అయ్యాయి. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియ నాలుగవ రౌండ్ పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18,565 ఓట్ల ఆధిక్యంతో ఉన్నారు. ఇప్పుడు రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. రెండో ప్రాధాన్యత ఓటు కోటాను 1,55,059 లక్షలుగా నిర్ణయించినట్లు కలెక్టర్ హరి చందన దాసరి తెలిపారు.

**అభ్యర్థులతో పోటీ పడుతున్న చెల్లని ఓట్లు..**

చెల్లని ఓట్లు అభ్యర్థులకు వచ్చే ఓట్లతో సమానంగా ఉంటున్నాయి. దీంతో ఆలస్యంగా కౌంటింగ్ జరుగుతుంది. చెల్లని ఓట్లతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో తీన్మార్ మల్లన్న గెలుపు అవకాశాలు దెబ్బతీశాయి. పట్టభద్రుల ఉప ఎనినకల్లో మూడవ రౌండ్ పూర్తయ్యేసరికి 23.784 చెల్లని ఓట్లు వచ్చాయి. తీన్మార్ మల్లన్నకు వేసిన వారు చాలా మంది చెలనలని ఓట్లు వేసినట్లు తెలుస్తోంది.

నల్గొండ పట్టణ పరిధిలోని దుప్పలపల్లి గోదాం వద్ద జరుగుతున్న నల్గొండ, వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీకౌంటింగ్ కేంద్రం వద్ద అపశృతి చోటు చేసుకుంది. బుధవారం రాత్రి సమయంలో మీడియా సెంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ కానిస్టేబుల్ తేలుకాటుకు గురైంది. వెంటనే అధికారులు ఆ మహిళా కానిస్టేబుల్‌ను 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**అవకతవకలకు పాల్పడుతున్న ఎన్నికల అధికారి : బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక కౌంటింగ్‌లో ఎన్నికల అధికారి అవకతవకలకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు.

కౌంటింగ్‌లో అనేక రకాల అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. మిము వెలిబుచ్చే అంశాలు అన్ని ఆర్వో బుట్ట దాఖలు చేస్తున్నారని విమర్శించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సంఘంపై నమ్మకం ఉందని కాని ఆర్వో వ్యవహారశైలి బాగా లేదన్నారు. కౌంటింగ్ కు సంబంధించిన రౌండ్ల వారిగా సమాచారం అడిగితే ఇవ్వటం లేదని అక్షేపించారు.

# భారీగా డ్రగ్స్, నాటుసారా, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం

## ప్రత్యేక బృందాలతో నిఘా, ఎక్కడికక్కడే స్వాధీనం

## ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రత్యేక పనితీరును కనబరిచింది. రాష్ట్రవ్యాప్తగా ఆబ్కారీ పోలీసులు స్థానిక పోలీసులతో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా డ్రగ్స్, నాటుసారా, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికలు జరిగిన మే నెలలో తెలంగాణవ్యాప్తంగా చేపట్టిన తనిఖీలకు మంచి ఫలితాలను రాబట్టడంతో ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి ప్రశంసలు పొందారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపడంతో అబ్కారీ శాఖ యంత్రాంగంలో ఆత్మస్థైర్యం మరింత పెరిగింది. గత నెలలో జరిగిన ఎన్నికల్లో ఆబ్కారీ యంత్రాంగం రహస్య ప్రదేశాలు, జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతాలను ఎంచుకుని నాటుసారా తయారు చేస్తున్న వారిని పట్టుకోవడం, బట్టీలను ధ్వంసం చేయడం, బెల్లం పానకాన్ని నేలపాలు చేయడం, సామాగ్రిని స్వాదీనం చేసుకోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా ఆదిలాబాద్, నల్లగొండ, కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, భూపాలపల్లి, భద్రాచలం, నిజామాబాద్, కొడంగల్, పరిగి ప్రాంతాల్లోని 26 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ ఎక్కువగా ఉంటుందని గుర్తించిన ఆబ్కారీ యాంత్రాంగం ఈ ప్రాంతాల్లో దాడులను ముమ్మరం చేసింది. మే నెలలో 3380 కేసులు నమోదు చేసి 16,951 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 14,83,600 లీటర్ల బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. 19477 క్వింటాళ్ల బెల్లం, 1617 కేజీల ఆలంను పట్టుకున్నారు. అలాగే, 211 వాహనాలను సీజ్ చేశారు. 24 చోట్ల నాటుసారా బట్టీలను ధ్వంసం చేశారు. ఈ ఘటనలతో సంబంధం ఉన్న 1159 మందిని అరెస్టు చేశారు. ఒకటికి రెండుమార్లు నాటుసారా తయారీ, అమ్మకాలు సాగిస్తున్న వారి నుంచి రూ.4.45 లక్షల మేర జరిమానా వసూలు చేశారు. కాగా, మే నెలలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌కు సంబంధించి 100 కేసులు నమోదు చేసి 1396 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి 34 మందిని అరెస్టు చేశారు. మత్తు మందుల అమ్మకాలు, దిగుమతుల రవాణాపై కూడా ఎక్సైజ్ పోలీసులు దాడులు ముమ్మరం చేసి 71 కేసులు నమోదు చేయడంతో పాటు 43 వాహనాలను సీజ్ చేసి 121 మందిపై కేసులు నమోదు చేశారు.

# కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణలో తప్పుడు సర్టిఫికెట్ల సమర్పణ

## విచారణకు ఆదేశించిన ఇంటర్ విద్య కమిషనరేట్

## వారంలో నివేదిక ఇవ్వాలని డిఐఇఒలకు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి రెగ్యులరైజ్ చేస్తూ గత బీఆర్ఎస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని దాదాపు 420 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న సుమారు 3600 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లలో దాదాపు 3వేలకిపైగా రెగ్యులరైజ్ చేశారు. అయితే వారిలో కొందరు తమ పీజీ కోర్సులకి సంబంధించి తప్పుడు సర్టిఫికెట్లను సమర్పించినట్టు ఫిర్యాదులు అందడంతో ఇంటర్ విద్య కమిషనరేట్ విచారణకు ఆదేశించింది. ఇందుకు సంబంధించి మల్టీజోన్-2లో సుమారు 10 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లు సమర్పించిన పీజీ సర్టిఫికెట్లలో తప్పుడు సర్టిఫికెట్లను సమర్పించి నట్టు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో మల్టీజోన్-2లోని 10 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లకి సంబంధించిన ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, పీజీ సర్టిఫికెట్, డిగ్రీ కాన్వకేషన్ సర్టిఫికెట్ తదితర వాటిని పరిశీలించి తగిన నివేదికను వారం రోజుల్లోగా అందజేయాలని మల్టీజోన్-2 ఆర్‌జేడీ సంబంధిత జిల్లా ఇంటర్ విద్యాధికారు లను(డీఐఈవో) ఆదేశించారు.

# పొగాకు పరిశోధన సంస్థ డైరెక్టర్ శేషు మాధవ్‌కు ఫెలోషిప్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ డైరక్టర్, తెలంగాణలోని హన్మకొండకు చెందిన మాగంటి శేషు మాధవ్‌కు ప్రతిష్టాత్మక జాతీయ వ్యవసాయ అకాడమీ ఫెలో పురస్కారం లభించింది. న్యూఢిల్లీలో ఆయన ఐకార్ డీజీ హిమాన్షు పాఠక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. హన్మకొండకు చెందిన శేషు మాధవ్ మూడు దశాబ్దాలుగా వరి, పొగాకు పంటలపై చేసిన పరిశోధనలలకు అవార్డు దక్కింది. వరికి నష్టం కలిగించే అగ్గి తెగులు, ఆకుపచ్చ తెగులు, మెడ విరుపు తెగులను తట్టుకునే జన్యువులపై ఆయన పరిశోధనలు చేశారు. ఈ చీడలను తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే వరి రకాలు సీడీఆర్ ధన్ 51, 55, 57, 60, 62, 63 రకాలను రూపొందించడంల మాధవ్ కీకల పాత్ర పోషించారు.



భారత్ గౌరవ్ ట్రైన్

# సికిందరాబాద్ నుంచి జ్యోతిర్లింగసహిత దివ్య దక్షిణయాత్ర

## 22 నుంచి అందుబాటులో భారత్‌గౌరవ్ టూరిస్ట్ రైలు

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 6, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వేలో భారత్ గౌరవ్ రైళ్ల ప్రయాణికుల నుంచి భారీ స్పందన వవస్తున్న నేపథ్యంలో గణనీయమైన స్పందనను స్ఫూర్తిగా తీసుకొని ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్(ఐఆర్‌సీటీసీ) సికింద్రాబాద్ నుంచి మరో జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర టూరిస్ట్ సర్క్యూట్ రైలు యాత్రను ప్రారంభించబోతున్నట్లు అధికారులు వెల్లడించారు. తొమ్మిది రోజుల జ్యోతిర్లింగ సహిత దక్షిణ యాత్ర పర్యటన ఈ నెల 22 నుంచి సికిందరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణాన్ని ప్రారంభించి దక్షిణ భారత దేశంలోని తిరువాణ్ణామలై (అరుణా చలం), రామేశ్వరం-మధురై-కన్యాకుమారి, త్రివేండ్రం- తిరుచ్చి-తంజావూరు వంచి దివ్య తీర్థ స్థలాలను సందర్శింపజేస్తుంది. జ్యోతి ర్లింగ సహిత దివ్య దక్షిణ్ యాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రైలు ప్రయాణికులందరికి జ్యోతిర్లింగ (రామేశ్వరం) దర్శనానికై ప్రత్యేక అవకాశాన్ని అందజేస్తూ అదే సమయంలో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలను కవర్ చేస్తుంది. సికిందరాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మంతోపాటు ఏపీలోని విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ప్రయాణికులు మార్గ మధ్యలో ఎక్కి, దిగే సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ యాత్ర మొత్తం ఎనిమిది రాత్రులు 9 రోజుల పాటు సాగుతుంది. తగిన రైలును ఎంచుకోవడం, వసతి ఆహారం మొదలైన సంబందిత ఏర్పాట్లు చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ భారత్ టూరిస్ట్ సర్క్యూట్ రైలు తెలంగాణ,ఏపిలోని ప్రయాణికులందరికి జ్యోతిర్లింగ దర్శనానికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఈ రైలు ప్రయాణంలో మొదటి నుంచి చివరి వరకు అందించే సేవలు పర్యాటకులకు వ్యక్తిగత ప్రణాళికలో నున్న అవరోధాలను నివారించడం ద్వార సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఆర్థికంగా కూడా ఉపయోగపడుతాయని జీఎం తెలిపారు.

# రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

## బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



గురువారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** లోకసభ ఎన్నికల్లో దేశంతో పాటు తెలంగాణలోనూ మోడి గాలి వీచిందని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో పోలీసులు బాగా పనిచేయడం వల్లే లోకసభ ఎన్నికలు నిజాయితీగా జరిగాయన్నారు. మద్యం, డబ్బుల ప్రభావం ఈ ఎన్నికల్లో పనిచేయలేదన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కెసిఆర్ తెలంగాణ అప్పుల కుప్పగామార్చార న్నారు. అందువల్లే బిఆర్ఎస్‌కు ఒక్క సీటు రాలేదన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేయడం వల్లే చెవెళ్లలో విజయం సాధించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మోడి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని రాజ్యాంగాన్ని మారుస్తారని తప్పుడు ప్రచారం చేశారని వాటిని నమ్మకుండా ప్రజలు బిజెపికి ఓట్లు వేశారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని పోలీసులు కూడా బాగా పనిచేశారన్నారు.

మెదక్‌లో డబ్బులు, మద్యం పనిచేయాలేదన్నారు. రఘునందన్‌రావు చూసి గెలిపించారని, భవిష్యత్తు ఎన్నికల్లోనూ మద్యం, డబ్బులు లేవని ఎన్నికలు జరగాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఇదే ఊపులో సర్పంచ్, స్థానిక సంస్థలు, జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో పనిచేస్తామని తెలిపారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం వస్తుందన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తూనే ముందుకు సాగుతామని అన్నారు. కెసిఆర్ తెలంగాణాను అప్పులకుప్పగా మార్చారని అందుకే ప్రజలు లోకసభ ఎన్నికల్లో బుద్ది చెప్పారన్నారు.

సంకీర్ణం ప్రభుత్వం అయినప్పటికీ మోడి విధానాల్లో మార్పు ఉండదన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. దేశంలో ఆదర్శ ఎంపిగా నిలిచేలా నడుచుకుంటానన్నారు.

కేంద్రమంత్రి అయితే నియోజకవర్గ ప్రజలకు దూరమైతే కానీ నా పరిజ్ఞానాన్ని పంచగలనని వివరించారు. అధిష్టానం ఏ అవకాశం ఇచ్చిన దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. మెదక్ రూ.కోట్లు ఖర్చు చేసినా బిఆర్ఎస్ గెలవలేదని, ఇదే ఊపుతో సర్పంచ్, స్థానిక సంస్థలు, జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో పనిచేస్తాం అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

# 'సత్యభామ' లాంటి మూవీ ఇప్పటి వరకు చేయలేదు


- క్వీన్ ఆఫ్ మాసెస్ కాజల్ అగర్వాల్

**రెండు** దశాబ్దాల కెరీర్‌లో స్టార్ హీరోలకు జంటగా ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది. 60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్‌తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్'గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్, ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్‌ను మొదలుపెట్టింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో 'సత్యభామ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్‌తో పాటు తన కెరీర్ విశేషాలు తెలిపింది కాజల్ అగర్వాల్. సత్యభామ మూవీ నా పర్సనల్ లైఫ్‌తోనూ రిలేట్ చేసుకోవచ్చు. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ లా నిజ జీవితంలో నేనూ సమాజంలో ఏదైనా జరిగితే స్పందిస్తూంటా. నేను ఇప్పటి వరకు ఎన్నో క్యారెక్టర్స్ చేశాను గానీ సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్. సత్యభామ పవర్‌ఫుల్ నేమ్. శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన సినిమాలు చూశాను. ఈ సినిమాకు డైరెక్షన్ ఎందుకు చేయడం లేదని శశిని అడిగాను. ఆయన తను ఈ మూవీకి స్క్రీన్‌ప్లే ఇస్తూ ప్రెజెంటర్‌గా ఉంటున్నానని చెప్పారు. మనం ఎప్పుడూ ఒకే పనిచేయనక్కర్లేదు. దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా. ఎంతో కన్విక్షన్‌తో వర్క్ చేశారు. ఆయనకు చాలా క్లారిటీ ఉంది. తను అనుకున్న స్క్రిప్ట్ అనుకున్నట్లు రూపొందించాడు. సుమన్ చిక్కాలతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. గతంలో జిల్లా సినిమాలో పోలీస్ గెటప్‌లో కనిపించా. యూత్, బెట్టింగ్‌తో పాటు ఓ రిలీజియన్ గురించి సత్యభామలో కీ పాయింట్స్ ఉంటాయి. అయితే ఏ మతానికి పాజిటివ్‌గా నెగిటివ్‌గా ఏదీ చెప్పడం లేదు. జస్ట్ ఆ అంశం కథలో ఉంటుందిఅంతే. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్‌పాకాల తన బెస్ట్ ఎఫర్ట్స్ సత్యభామ కోసం పెట్టాడు. మాఇద్దరికీ రాక్ మ్యూజిక్ అంటే ఇష్టం. మేము ఆ పాటల గురించి, మ్యూజిక్ గురించి మాట్లాడుకునే వాళ్లం. నేను నా వ్యక్తిగతమైన లైఫ్‌ను కెరీర్‌ను బ్యాలెన్స్ చేసు కుంటున్నాను. ఇదికష్టమైన పనే, కానీ నటన అంటే ఫ్యాషన్ కాబట్టి కష్టమైనా ఇష్టంగా చేసుకుంటూ వస్తున్నా అన్నారు. పెళ్లయ్యాక ఒక హీరోయిన్ కెరీర్ ఎందుకు మారాలో అర్థం కాదు. అందరికీ పర్సనల్ లైఫ్ ఉంది. అలాగే హీరోయిన్స్‌కు కూడా. గతంలో పెళ్లయ్యాక హీరోయిన్స్‌కు అవకాశాలు తగ్గాయేమో కానీ, ఇప్పుడు ట్రెండ్ మారింది. పెళ్లయ్యాక ఎంతో మంది హీరోయిన్స్ అంతకుముందు కంటే బిజీగా సినిమాలు చేస్తున్నారు. భారతీయుడు 2 సినిమా రిలీజ్‌కోసం ఎగ్జైటెడ్‌గా వెయిట్ చేస్తున్నాం. భారతీయుడు 3లో నా క్యారెక్టర్ ఉంటుంది. ఈ సినిమా లో నేను చాలా కొత్త గా డిఫరెంట్ రోల్ లో కనిపిస్తా. వైవిధ్యమైన మూవీస్ చేస్తూ నటిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది. అన్నారు.

# 'మహారాజ' గ్రాండ్ రిలీజ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్‌స్టోన్ మూవీ 'మహారాజ' రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శక్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్‌బ్యానర్స్‌పై సుధన్‌సుందరం, జగదీష్, పళనిసామి ప్రతిష్మాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్‌రోల్‌లో నటించారు. విజయ్‌సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్ హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఈ సినిమా జూన్14న థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమౌతున్న నేపథ్యంలో తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలయ్యాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్వీఆర్ సినిమా ఈ మూవీ తెలుగు రాష్ట్రాల రైట్స్‌ని దక్కించుకుంది. ఎన్వీఆర్ సినిమా ఏపీ, తెలంగాణలలో 'మహారాజ'ని మ్యాసివ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. విజయ్ సేతుపతి తన 'లక్ష్మి'ని వెతికే ఒక ఆర్డినరీ బార్బర్‌గా చూపించిన ఈ మూవీ ట్రైలర్‌ను ఇటీవల మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చివర్లో, విజయ్‌ని ఎదుర్కొనేందుకు అనురాగ్ కశ్యప్ రివిల్ కావడం ఎక్స్‌యిట్మెంట్ పెంచింది. ట్రైలర్‌కి గ్రాండ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. మహారాజాలో మమతా మోహన్ దాస్, భారతీరాజా, నటరాజన్ సుబ్రమణ్యం, సింగంపులి కల్కి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్ బి అజనీస్‌లోకనాథ్, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. నటీనటులు: విజయ్‌సేతుపతి, అనురాగ్‌కశ్యప్, మమతామోహన్ దాస్, నట్టి (నటరాజ్), భారతీరాజా, అభిరామి, సింగంపులి. అరుల్దాస్, మునిష్కాంత్, వినోద్‌సాగర్, బాయ్స్ మణికందన్, కల్కి, సచన నమిదాస్. టెక్నికల్ సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: నితిలన్ స్వామినాథన్, నిర్మాతలు: సుధన్‌సుందరం, జగదీష్‌పళనిసామి, అసోసియేట్ ప్రొడ్యూసర్: కమల్ నయన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: దినేస్ పురుషోత్తమన్, తెలుగు రిలీజ్: ఎన్వీఆర్ సినిమాస్, మ్యూజిక్: బి అజనీష్‌లోక్‌నాథ్, ఎడిటర్: ఫిలోమిన్‌రాజ్, ప్రొడక్షన్ డిజైనర్: వి.సెల్వకుమార్, స్టంట్ డైరెక్టర్: అన్లఅరసు, డైలాగ్స్: నితిలన్ సామినాథన్, రామ్ మురళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.కుమార్, తెలుగు డబ్బింగ్: పోస్ట్‌ప్రో వసంత్, సౌండ్ డిజైన్: అరుణ్‌ఎస్ మణి(ఒలిసౌండ్ ల్యాబ్స్), సౌండ్ మిక్సింగ్: ఎమ్.ఆర్ రాజకృష్ణన్ (ఆర్.కె. స్టూడియోస్), కాస్ట్యూమ్ డిజైనర్: దినోష్ మనోహరన్, మేకప్ ఆర్టిస్ట్: ఎఆర్ అబ్దుల్ రజాక్, రజాక్, కాస్ట్యూమర్: ఎస్.పళని, కలరిస్ట్: సురేష్‌రవి, స్టిల్స్: ఆకాష్ బాలాజీ, సబ్‌టైటిల్స్: ప్రదీప్ కెవిజయన్, స్టోరీబోరింగ్: స్టోరీబోర్డ్ చంద్రన్, విఎఫ్ఎక్స్: పిక్సెల్ లైట్ స్టూడియో, డిఐ: మంగోపోస్ట్, పబ్లిసిటీ డిజైనర్:చంద్రు (తండోరా), పిఆర్వో (తమళం): సురేష్‌చంద్ర, రేఖడివన్, పీఆర్వో (తెలుగు): వంశీ-శేఖర్, మార్కెటింగ్ టీమ్ (తెలుగు): ఫస్ట్ షో, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కె.శక్తివేల్, సుసికామరాజ్ తదితరులు.



# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ' మూవీ

హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం 'రక్షణ. పాయల్ రాజ్‌పుత్ మెయిన్ లీడ్‌గా నటించిన ఈ చిత్రం జూన్ 7న విడుదల కాబోతోంది. ఇప్పటికే రక్షణ టీచర్, ట్రైలర్‌లు ఆడియెన్స్ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..



రక్షణ సినిమా మొత్తం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. బాధితుల కోసం పోరాడే పాత్ర, వారిని రక్షించే క్యారెక్టర్ కాబట్టే సినిమాకు రక్షణ అనే టైటిల్ పెట్టాం. దాని కంటే ముందు రక్షక్ అని తెలంగాణ పోలీసు వాహనాల పేర్లను కూడా అనుకున్నాం. చివరకు రక్షణ టైటిల్‌ను ఫిక్స్ చేశాం. పూర్తిగా రియలిస్టిక్ అప్రోచ్‌లో సినిమా ఉంటుంది. కథ రాస్తున్నప్పుడు ఎవ్వరినీ దృష్టిలో పెట్టుకోలేదు. అలా క్యారెక్టర్ అనుకుని కథను రాసుకుంటూ వచ్చాను. పోలీస్ పాత్రకు తగ్గ ఫిజిక్ ఉండాలని అనుకున్నారు. ఆ టైంలో ఆర్ఎక్స్ 100 వచ్చింది. ఆమెకు ఈ పాత్ర బాగుంటుందని అనుకున్నాం. అప్రోచ్ అయ్యాం. అమెకు కథ బాగానచ్చింది. అలా సినిమా స్టార్ట్‌అయింది. ఈ సినిమా షూటింగ్ మొత్తం 57 రోజులు జరిగింది. అందులో పాయల్‌గారిది 47రోజుల పాటు జరిగింది. అగ్రిమెంట్ ప్రకారం ఆమె ప్రమోషన్స్‌కి రావాలి. ప్రమోషన్స్‌కి వచ్చాక బ్యాలెన్స్ అమౌంట్ ఆరు లక్షలు ఇస్తామని చెప్పారు. ఈ మూవీని ప్రమోట్ చేయాల్సింది కానీ వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు.

# లవ్, మౌళి అందరికీ కొత్త అనుభూతి


-హీరో నవదీప్



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్ 2.0గా కనిపించబోతున్న చిత్రం 'లవ్, మౌళి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచగా నైనా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ అడ్డాగా మారిన సిస్సెస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంత చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను హీరో నవదీప్ మీడియాతో పంచుకున్నాడు. ఆ విశేషాలివి.. నా కెరీర్ ప్రారంభమైనప్పుడు మంచి జెట్‌స్పీడ్‌కు వెళ్లింది. వరుసగా చేసుకుంటూ వెళ్లాను. ఆ తరువాత అన్ని తరహా పాత్రలు చేశాను. ఇప్పుడు జనాలు నా గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకున్నాను. ఈ సినిమా షూటింగ్ మొత్తం మేఘాలయాలోని చిరపుంజీలో చేయడం పెద్ద సాహసం అని చెప్పాలి. ఎన్నో వ్యయ ప్రయాసాలతో షూటింగ్ చేశాం.ఎప్పుడూ వర్షం పడే ఆ ప్లేస్‌లో సినిమా మీద ఫ్యాషన్‌తో చిత్రీకరణ చేశాం. సరదాగా హీరో రానాకు కథ చెప్పాను. కథ బాగుందని చెప్పి ఈ సినిమా రానా అఘోరాగా ఒక ముఖ్యపాత్రను చేశారు. ఇది రెగ్యులర్ లవ్‌స్టోరీ కాదు. ఈ సినిమా అందరికి కొత్త అనుభూతినిస్తుంది. ఈ సినిమా ఏ విషయంలో కూడా రొటీన్‌గా వుండదు. ఈ సినిమా చూస్తున్న ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా కోసంనేను, దర్శకుడు సింక్ వుండి ప్రిపేర్ అయ్యాం. నేను ఏ సినిమా చేసినా ఆ పాత్రకు తగ్గట్టు ప్రిపేర్ అయ్యేవాడిని ఈ సినిమా విజయం నా సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అవుతుందని అనుకుంటున్నాను.

ఈ సినిమాలో నేపథ్యం సంగీతం హైలెట్ అని చెప్పాలి. సన్నివేశానికి ఎలివెట్ చేసే విధంగా చాలా మంచి పాటలతోపాటు నేపథ్యం సంగీతం ఇచ్చాడు. సినిమాకు నేపథ్యసంగీతం ప్రాణం పోసింది.హీరోయిన్ పాత్ర కోసం చాలామందిని చూసి పంకూరిని సెలక్ట్ చేశాం. చిత్రం క్యారెక్టర్‌కు ఆ అమ్మాయి బాగా కుదిరింది.

నా రియల్ లైఫ్‌లో ఎన్నో ప్రేమ కథలున్నాయి. 23 ఏళ్లనుండి రకరకాల మనుషులను ప్రేమించాను. పర్సనల్‌గా కూడా ఈ సినిమా కథ నాకు ఎంతో కనెక్ట్ అయింది. న్యూసెన్స్ 2తో వెబ్‌సిరీస్‌తోపాటు తమిళంలో నిత్యమీనన్‌తో ఒక సినిమా చేస్తున్నాను. దీంతోపాటు మరికొన్ని వెబ్‌సిరీస్ రిలీజ్‌కు సిద్ధంగా వున్నాయి.

# లస్ట్‌కోసం కాదు.. లవ్‌కోసం చేసిన సినిమా

'లవ్, మౌళి' విభిన్నమైన వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈసినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్స్ కంటెంట్ సినిమాపై ఆసక్తి పెంచగా, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్‌కి అడ్డాగా మారిన సిస్సెస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్‌లేకుండా సెన్సార్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను దర్శకుడు అవనీంద్ర మీడియాతో పంచుకున్నారు.

**వైజాగ్‌లో లవ్, మౌళి ప్రీమియర్స్‌కు ఎలాంటి స్పందన వచ్చింది?** ఇటీవల వైజాగ్‌లో 'లవ్, మౌళి' ప్రత్యేక షో వేయడం జరిగింది. ఈ సోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా వాళ్లకు షో వేస్తే.. అందరూ బాగుందనే అంటారు. బాగున్నదనే అంటారు బాలేదని ఎవరు చెప్పలేదు. కీరవాణి బ్రదర్ కాంచీగారు ఏమున్నా ఉన్నది ఉన్నట్లుగా చెబుతారు. అలాంటివారి ఒపెనియన్‌ని నేను బాగా నమ్ముతాను.

**విడుదలకు మూడురోజుల ముందే ప్రివ్యూ వేయడం రిస్క్ అనిపించిలేదా?** వైజాగ్‌లో ప్రివ్యూ వేయడానికి కూడా ముందు ఆలోచించాం. టాక్ బయటికి వెళ్లి పోతుందేమో అని అనుకుని కూడా టెస్ట్ చేద్దామని అనుకున్నాం. **ఈ కథలో నచ్చే ఎలిమెంట్స్ ఏమిటి?** ఈ కథలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. కొంతమంది లొకేషన్స్, కొంతమంది హీరోయిన్ క్యారెక్టరైజేషన్.. ఇలా ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. ముఖ్యంగా అమ్మాయిలు ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయ్యారు. **ఇంతబోల్డ్ కథతోనే మీరు దర్శకుడికి పరిచయం కావడానికి కారణం ఏమిటి?**

ఈ కథ అనుకున్నప్పుడు నేను 'ఆర్‌ఆర్‌ఆర్' రైటింగ్‌లో ఉన్నాను. నేను ఆ సినిమాకు అసోసియేట్ రైటర్‌ని. **హీరో నవదీప్ కోసమే ఆ కథ తయారు చేశారా?** కథ రాస్తున్నప్పుడు మనం ఎవరినో ఒకరిని ఊహించుకుంటూ రాయాలి. ఈ కథకి అలా ఊహించుకోవడం చాలా కష్టం.

**మార్కెట్ ఈక్వేషన్స్ పట్టించుకోలేదా?** అయితే మార్కెట్ అవి ఇవీ ప్రాబ్లమ్స్ ఉంటాయని అంతా అన్నారు. కానీ ఫస్ట్ సినిమా, ఈ ఒక్క కథని నిజాయితీగా చేద్దాంఅని ఫిక్సయ్యా. రిజల్ట్‌తో



సంబంధం లేదు. 10ఏళ్ల తర్వాత వెనకినతిరిగి చూసుకున్నా ఫస్ట్ సినిమా నిజాయితీ చేశానని


సమంత నయా లుక్

# 'హరోం హర' యాక్షన్‌తో పాటు హై ఎమోషన్స్ ఎంటర్‌టైనర్

హీరో సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీసుబ్రహ్మణేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్స్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్‌క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోంహర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ విలేకరులసమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.

**ఇప్పటివరకు చాలా లవ్‌స్టోరీస్ చేశారు కదా. హరోం హరలాంటి యాక్షన్ సినిమా చేయడం ఎలా అనిపించింది?**

ఇన్నిరోజులు చేసిన మూవీస్‌లో ఇలాంటి కైండ్ అఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100లో కూడా రా రస్టిక్ కలర్ వుంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివైన్ వున్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. హరోంహరలో యాక్షన్‌తో పాటు కోర్ మోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చాలా సెక్యూలర్ జోనర్ ఇది. సౌండ్‌పంచ్ ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**ఈ కథ మీ దగ్గరికి రావడానికి కారణం?**

డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక సేహరి టైం నుంచి పరిచయం. నా మీద కోర్ లెవెల్ ట్రస్ట్ పెట్టారు. మీ మధ్య మంచి వేవ్ లెంత్ కుదిరింది.

**ఈ సినిమాకి మీరు చేసిన రీసెర్చ్. ఎక్స్పరిమెంట్ ఏమిటి?**

1989లో జరిగేకథ. ఇప్పుడున్న యూత్‌కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్‌ని ఇన్ కార్పరేట్ చేస్తూ మూసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డిఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజ్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్‌ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్‌బాబు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగావున్నారు. ఇందులో విజువల్ చాలా గ్రాండ్‌గా వుంటుంది. విజువల్‌కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్‌గా చేయడం జరిగింది. సౌండ్ డిజైన్ అద్భుతంగా వుంటుంది.

**ఇందులో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి?**

కొత్తగా మ్యాసీవ్‌గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్‌ని స్టయిలీష్ డ్రివెన్‌గా పట్టుకెళ్లడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇందులో హెవీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు ఎమోషన్స్ కూడా వున్నాయి. అది కూడా అగ్రెసివ్‌గా వుంటుంది. ఈ రెండిటి మధ్య ట్రానిషన్ చూపించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.

**ఇప్పటివరకూ విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కనులెందుకో లాంటి మరో మెలోడీ ఇందులో వుందా?**

నెక్ట్స్ రాబోతున్నసాంగ్స్ ఎమోషన్స్‌తో లింక్ అప్ అయ్యేసాంగ్స్. అందులో ఎమోషన్స్ ఎక్కువగా వుంటుంది. ఇందులో చాలా మంచి ఎమోషనల్ సాంగ్ వుంది. అందులో సబ్జెక్ట్ వుంటుంది. సినిమా రిలీజ్ తర్వాత ఆ పాట లాంచ్‌వుం టుంది. హరోంహర పాట కళ్యాణ్ చక్రవర్తి అద్భుతంగా రాశారు. అలాంటి నారిని విడిచే పాట రాబోతోంది.



**మ్యూజిక్ చేయడం ఎలా అనిపించింది?**

సుధీర్‌బాబు డైనమిక్‌యాక్టింగ్, ప్రజెన్స్, డైరెక్టర్ విజువల్‌గాఅద్భుతంగా హ్యాండిల్ చేసిన విధానం ఇన్ని ఫ్యాక్టర్స్ నాకు హెల్ప్ అవ్వడం వలనే నా నుంచి మ్యూజి కాలిటీ ఆర్గానిక్‌గా ట్రిగర్ అయ్యిందని నమ్ముతాను. ఈమూవీలో ప్రి క్యారెక్టరైజేష్‌కి ఒక స్పెషిఫిక్ థీమ్‌లాడెవలప్‌చేసుకున్నాం.

**హరోం హర నిర్మాతల సపోర్ట్ గురించి?**

ఈ మూవీ మొత్తంలో ప్రొడ్యూసర్స్ కోర్ ఫ్రీడమ్ ఇచ్చారు. డైరెక్టర్ ఎలా అయితే నామీద నమ్మకం పెట్టారో అలాంటి నమ్మ కం నిర్మాతల నుంచి వచ్చింది.

# 'ధూం ధాం' లిరికల్ సాంగ్ మస్త్ జోష్

చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెలకిషోర్, పృధ్వీరాజ్, గోపరాజురమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడ్ ఫ్రేమ్ వర్క్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్‌మచ్చా రూపొందిస్తున్నారు. గోపీమోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'ధూం ధాం' సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'మల్లెపూల టాక్సీ..' రిలీజ్ చేశారు.

మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించగా, గోపీసుందర్ క్యాచీ బీట్‌తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్ వేసి ఆకట్టుకుంది. పెళ్లి నేపథ్యంగా ఈ పాటను కలర్‌ఫుల్‌గా పిక్చరైజ్ చేశారు. 'నూటొక్క జిల్లాల అందగాడే మా ఇంటి పిల్లకు నచ్చినాడే. ఎన్నెలో ముంచిన చందురుడు మా పిల్లకోసమే పుట్టినాడే .. బుగ్గచుక్క పెట్టుకున్న అందాల చందాల బంతిరెక్క ఎరికోరి సరైనోడినే ఎంచుకున్నాదే ఎంచక్కా .. పెండ్లిపిల్ల, పిల్లగాడి జోడి అదిరెనే .. ఈ ఇద్దరి జంట చూసినోళ్ల కళ్లు చెదిరెనే.. నువ్వుమల్లెపూల టాక్సీ తేరే మల్లేశా.. పిల్లదాన్ని అత్తింటికి తీసుకపోరా మల్లేశా..' అంటూ సాగుతుంది పాట. నటీనటులు - చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్, సాయికుమార్, వెన్నెలకిషోర్, పృథ్వీరాజ్, గోపరాజురమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయిశ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు. టెక్నికల్ టీమ్ డైలాగ్స్- ప్రవీణ్‌వర్మ, కొరియోగ్రఫీ - విజయ్‌బిన్ని, భాను, లిరిక్స్ - సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి, ఫైట్స్ - రియల్‌సతీష్, పల్లి సిటీ డిజైనర్స్ - అనిల్, భాను, ఆర్ట్‌డైరెక్టర్ - రఘు కులకర్ణి, ఎడిటింగ్ - అమర్‌రెడ్డి కుడుమల, మ్యూజిక్ - గోపీసుందర్, స్టోరీ స్క్రీన్‌ప్లే - గోపీమోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - శివకుమార్, పీఆర్‌ఓ - జీఎస్‌కే మీడియా, ప్రొడ్యూసర్ - ఎంఎస్ రామ్‌కుమార్, డైరెక్టర్ - సాయికిషోర్ మచ్చా తదితరులు.



# కార్టూన్‌తో అంతర్జాతీయ అవార్డు



సమాజంలో అసమానతలను ప్రశ్నించాలి. చాలా అంశాల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని గుర్తించిందామె.దానికి పేజీల కొద్దీ వ్యాసాలు, గొంతు చించుకుని చెప్పే ఉపన్యాసాలు సరిపోవు. మెదళ్లలో ఆలోచనపుట్టించాలి అనుకుంది. అందుకు రుచిత తనేజా ఎంచుకున్న మార్గం. కార్టూన్! అదిఆమెకు గుర్తింపున్ కాదు.. తాజాగా అంతర్జాతీయ పురస్కారన్నీ తెచ్చిపెట్టింది. 2014 దేశరాజకీయాలపై తమ అసహనాన్ని కొందరు సోషల్‌మీడియాలో వ్యక్తం చేశారు. విద్యార్థులని కూడా చూడకుండా వాళ్లందరినీ అరెస్ట్ చేయడం మొదలు'ఎట్టారు. దానిపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాలి అనుకుంది. రుచిత. అప్పుడు తన`కొచ్చిన ఆలోచన కార్టూన్. అలా ఫేస్‌బుక్‌లో 'శానిటరీ పానెల్స్' ప్రారంభమైంది. రుచితది బెంగళూరు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తిచేసింది. గ్రీన్ పీస్ ఇండియా, మొజిల్లా ఫౌండేషన్‌ల్లో సోషల్ మీడియాఆఫీసర్‌గా పనిచేసింది. డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్ అవ్వడం తన లక్ష్యం కానీ ఇలా అనుకోకుండా కార్టూనిస్ట్ అయ్యింది. తాజా అంశాలు, లింగవివక్ష, మానవహక్కులు మహిళల సమస్యలపైనే తన బొమ్మలుంటాయి. చిన్న బొమ్మలు.. సూటిగా తాకేలా ఉండే తక్కువ నిడివి కామెంట్ రుచిత ప్రత్యేకత. సరదాగా తన అభిప్రాయా లను పంచుకోవాలని ప్రారంభించినా కొద్దికాలంలోనే అభిమానులను సంపాదించుకుంది. చట్టాలు, పథకాలు, రాజకీయ నిర్ణయాలు, అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలేవైనా ధైర్యంగా తను చెప్పాలనుకున్నది చెప్పేస్తుంది. ఈ క్రమంలో రేప్, చంపేస్తామన్న బెదిరింపులనీ ఎదుర్కొంది రుచిత. అయినా భయపడకుండా కొనసాగుతూ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో అభిమానులను సంపాదించుకుంది. దేశంలోని ప్రముఖ రాజకీయ కార్టూనిస్టుల్లో ఒకరిగా నిలిచింది. ఆ ప్రతిభకు గుర్తింపుగానే తాజాగా కోఫీ అన్నన్ కరేజ్ ఇన్ కార్టూనింగ్ అవార్డ్ దక్కింది. హాంకాంగ్‌కి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ జుంజీతో కలిసి రుచిత దీన్ని అందుకుంది. సమస్యలైనా, అవగాహనైనా ప్రజల మనసుల్లోకి నేరుగా చేరాలి అనుకునేదాన్ని. అందుకు నేను ఎంచుకున్న మాధ్యమం కార్టూన్. ఎవరేమన్నా నా భావా లను ధైర్యంగా పంచుకుంటూ వచ్చా. కానీ అంతర్జాతీయ అవార్డు అందుకున్నా అంటే నమ్మలేకపోయా.కానీ దీనికి నువ్వు అర్హురాలివి అని అంతా అంటోంటే చాలా ఆనందంగా ఉంది అంటోంది రుచిత.

# కాళ్లతో కారు నడిపిస్తూ..

చేతికి చిన్న గాయమైతేనే హమ్మో, హుష్షో అనుకుంటాం. పనులన్నీ వాయిదా వేస్తాం. కానీ రెండు చేతుల్లేకపోయినా, కాళ్లతోనే . జిలుమోల్ మారియట్ థామస్ కాళ్లతో చక్రాలు తిప్పుతూ కారు డ్రైవ్ చేస్తున్నారు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని సవాల్ చేసి, సాధ్యంకానిది లేదని నిరూపించారు. తమలాంటి వాళ్లకి మార్గదర్శకులయ్యారు.

**లైసెన్స్ కోసం ఆరేళ్ల పోరాటం...** జిలుమోల్ మారియట్ థామస్‌ది కేరళలోని ఇడుక్కి. రెండు చేతుల్లేకుండా పుట్టి కూతురి వైకల్యం చూసి ఆమె తల్లిదండ్రులు ఎంతో బాధపడ్డారు. దాన్నుంచి కోలుకుని ఆమెను ఎంతో ప్రేమగా పెంచుకుంటూ వచ్చారు. అయినా జిలుమోల్‌పై విధి చిన్నచూపు చూసింది. తనకు ఏడేళ్లప్పుడు తల్లిదండ్రులు ఓ ప్రమాదంలో చనిపోయారు. జిలుమోల్ ఒంటరిగా మిగిలింది. ఆడపిల్ల, అందులోనూ రెండు చేతుల్లేవు. దీంతో ఎవరూ దగ్గరకు తీయలేదు. అప్పుడే ఓ డాక్టరు ముందుకొచ్చి ఆమె సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. ఓవైపు చదువుకుంటూనే తన పనులన్నింటికీ కాళ్లనే ఉపయోగించడం నేర్చుకుంది. జిలుమోల్. ఎవరిపైనా ఆధారపడకుండా సాధనతో స్వతంత్రంగా జీవించడమెలాగో నేర్చుకుంది.

**కలతీరేలా...** చిన్నప్పటి నుంచి ఎవరైనా కారు నడుపుతుంటే నాకూ నడపాలనిపించేది. నా కలను చెబితే అందరూ నవ్వేవారు. నీవల్ల కాదనేవారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోకుండా నా ప్రయత్నాలు మొదలుపెట్టా. మాకు దగ్గరలోని డ్రైవింగ్ స్కూల్‌కెళ్లి, కారు నడపడం నేర్పమని అడిగా. నా మాటలెవరూ నమ్మలేదు. చివరకు నా పట్టుదల చూసి శిక్షకుడు జోపన్ ఒప్పుకొన్నారు. అలాగే నా గురించి తెలిసిన వీఐ ఇన్నోవేషన్స్ అనే సంస్థ నిర్వాహకులు మారుతి సెలెరియో కారుకు స్టీరింగ్, గేరు, బ్రేక్స్‌ని కాళ్లతో డ్రైవ్ చేయడానికివీలుగా మార్పులు చేసి అందించారు. అలా శిక్షణ మొదలుపెట్టానంటుంది జిలుమోల్.



జిలుమోల్

**అభ్యంతరంతో...** మొదట కాళ్లతో స్టీరింగ్ తిప్పడం జిలుమోల్‌కు కష్టంగా ఉండేది. సాధనతో మూడు నెలలకు గేరు మార్చడం, వాయిస్ కమాండ్స్‌తో ఇండికేటర్లు, వైపర్లు, లైట్లు వంటివి ఆపరేట్ చేస్తూ వేగంగా కారు నడపడం నేర్చుకుంది. లైసెన్సు కోసం ఇడుక్కి జిల్లా ఆర్టీవో ఆఫీసుకెళ్లింది. అర్హతలేదని థామస్‌ను తిప్పి పంపించేశారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా అదే మాట. దాంతో లైసెన్స్ ఇప్పించమని కేరళ హైకోర్టులో ఈమె పిటిషన్ వేసింది. కోర్టు జోక్యం చేసుకొని ఆర్టీవో అధికారుల సమక్షంలో జిలుమోల్‌కు డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించింది. అప్పుడు కూడా అభ్యంతరం చెప్పారు. ఈసారి రాష్ట్ర వికలాంగుల కమిషన్ ఫిర్యాదు చేశా. ఈ విభాగం ఆర్టీవోను సంప్రదించింది. ఆరేళ్ల పాటు ఆర్టీవో ఆఫీసు చుట్టూ తిరుగుతూనే ఉన్నా. నా పోరాటానికి ఈ మధ్యే ఫలితం దక్కింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతులమీదుగా లైసెన్సు అందుకున్నా. కాళ్లతో కారు నడిపి లైసెన్సు తీసుకున్న తొలి ఆసియా మహిళగా నిలిచానంటున్న జిలుమోల్‌కు బాల్యం నుంచి చిత్రకళపై ఆసక్తి. కాళ్లతోనే పలు రకాల చిత్రలేఖనాలకు ప్రాణం పోస్తూ, ఎమ్ఎఫ్‌పిఎ అసోసియేషన్‌లో సభ్యురాలైంది. గ్రాఫిక్ డిజైనింగ్‌లో శిక్షణ పొంది యానిమేషన్ కెరియర్‌లో అడుగుపెట్టిన 33 ఏళ్ల జిలుమోల్ ఎందరికో స్ఫూర్తిదాయకం.



# జీవ గడియారం ఎక్కువ

ఏ ఇంట్లోనైనా మహిళలే త్వరగా లేచి పనులు చక్కబెడుతుంటారు. ఎందుకంటే, స్త్రీలు మగవారి కంటే తొందరగా నిద్ర నుంచి మేల్కొంటారట. వాళ్ల జీవ గడియారం ఎక్కువగా తూర్పు టైమ్ జోన్ ప్రకారం ఉంటుంది. అందుకే వాళ్లు త్వరగా నిద్ర లేచి, త్వరగా నిద్రపోతారట. పైగా ఆడ వాళ్లకు మగవారి కంటే 20 నిమిషాల ఎక్కువ నిద్ర అవసరమవుతుందట.



## చెలి చిట్కా

వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్దన చేసి స్నానం చేయండి.

# బరువు తగ్గించే మూంగ్‌దాల్ చీలా !

అధిక బరువును తగ్గించుకోవడం కోసం అమ్మాయిలు పడేపాట్లు అన్నీ ఇన్నీ కావు కదా! అయితే, ఈసారి మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ మూంగ్‌దాల్ చీలానూ చేర్చుకుని చూడండి. బరువు ఇట్టే తగ్గుతారు. ఇదేంటో కొత్తరకం వంటకం అనుకుంటున్నారా? అదేనండీ సింపుల్‌గా చెప్పాలంటే పెసరట్టు. అందు కోసం పెసర పప్పును నానబెట్టి అందులో మిరప కాయ, జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర, అన్నింటినీ వేసి మిక్సీ పట్టండి. దాన్లో కొంచెం నీళ్లను కలిపి అట్టులా వేసుకుంటే సరి ఇందులోని ప్రొటీన్ మెటబాలిజాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆకలినీ అదుపులో ఉంచు తుంది. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కావడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయులూ అదుపులో ఉంటాయి. పెసర్లలోని ఫైబర్ పొట్టనిండిన భావనను కలిగించి ఎక్కువ ఆహారం తీసుకోకుండానూ సాయపడుతుంది. తద్వారా బరువు వేగంగా తగ్గుతాం! మరి మీకూ కావాలా? ఈ మూంగ్‌దాల్ చీలా!



# పోషకాల అవిసెలు..

చాక్లెట్లు నుంచి ఓట్‌మీల్ వరకు అన్ని రకాల ఆహారపదార్థాల్లో అవిసెలు కనిపిస్తున్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లూ, లిగ్నన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే వీటిని, మహిళలు రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల, హృదయ సంబంధిత, రుతుక్రమ, క్యాన్సర్‌లకు సంబంధించిన వ్యాధులనుతగ్గిస్తాయని టొరంటో విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.



- అవిసెలు మహిళల్లో వచ్చే రొమ్ముక్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్లు రాకుండా నివారిస్తాయని కెనడా న్యూట్రిషన్ కౌన్సిల్ పేర్కొంది. వీటిల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు క్యాన్సర్ కణతుల్ని పెరగకుండా నియంత్రిస్తాయి. యుక్తవయసు వారిలో క్యాన్సర్ వచ్చిన వారుంటే రోజూ ఆహారంలో అవిసెలను తీసుకోవడంవల్ల వీటిలో ఉండే లిగ్నన్లు క్యాన్సర్ కణాలతో పోరాడి, వృద్ధి చెందకుండా కాపాడతాయి.
- రుతుక్రమం ఆగిన మహిళలల్లోనే హృద్రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువున్నాయని తెలిసింది.ఇందుకోసం కొంతమంది మహిళలకు సంవత్సర కాలంపాటు రోజూ నాలుగు చెంచాల అవిసెగింజలు ఇచ్చారు. వీటిలో ఉండే లిగ్నన్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించడమే కాకుండి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడాయి. అంతేకాదు రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయని తేలింది. టైప్-2 డయాబెటిస్ మెరుగుపడింది.
- ప్రసవానంతరం లేదా నెలసరి ఆగిన మహిళల్లో అరికాళ్లూ, చేతులూ మంట పెడు తుంటాయి. పరిశోధనలో భాగంగా కొంతమంది మహిళలకు రోజూ రెండు చెంచాల అవిసెలు, తృణధాన్యాలను పెరుగు, సలాడ్లు, జ్యూస్‌ల్లో కలిపి ఇచ్చారట. వారం రోజుల్లోనే 57 శాతానికి అరికాళ్ల మంటలు తగ్గినట్లు వారు గమనించారు.

# మచ్చలు, ముడతలు పోవలంటే..


మహిళలు ముఖ సౌందర్యాన్ని తగ్గించే సమస్యల్లో ముడతలు, పిగ్మెంటేషన్ ప్రధానమైనవి. ముడతలతో వయసు పైబడిన వారిలా కనిపిస్తే.. పిగ్మెంటేషన్ మచ్చలతో ముఖమంతా అంద విహీనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో బాదం పప్పును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఈ సమస్యలను అధిగమించవచ్చని చెబుతున్నారు నిపుణులు.



**చర్మ సమస్యలకు చెక్!....** క్యాలరీలు తక్కువగా ఉండే బాదం పప్పును చాలామంది బరువు తగ్గించుకోవడానికి స్నాక్స్‌గా వినియోగిస్తారు. ఇందులోని విటమిన్-ఇతో పాటు మోనో అన్‌శ్యాచురేటెడ్ కొవ్వుల కారణంగా వీటిని నిత్య తీసుకునే మహిళల్లో గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని అధ్యయనాల్లో తేలింది. ఇలా ఎన్నో ప్రయోజనాలున్న బాదం పప్పుతో మహిళల్లో ముఖం పైన ముడతలు, పిగ్మెంటేషన్ మచ్చలు కూడా మాయ మవుతాయని చెబుతున్నారు నిపుణులు.

**ఈ.. అదే కారణం...** బాదంలో విటమిన్6ఇ, అన్‌శ్యాచు'రేటెడ్ కొవ్వులతో పాటు పలు పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి మెనోపాజ్ దశలో మహిళల ముఖంపైన ఏర్పడే ముడతలు, పిగెనమంటేషన్ సమస్యల తీవ్రతను తగ్గించే'స్తాయి అంటున్నారు చర్మసౌందర్య నిపుణులు.

**అందుకే ఇవి డైట్‌లో ఉండాల్సిందే !..** ప్రతిరోజూ బాదం పప్పులు తినడం వల్ల మహిళల ముఖంపై ముడతలు తగ్గడమే కాకుండా చర్మంపు రంగులో కూడా మార్పులొస్తాయి. బాదం పప్పుల్లో విటమిన్6ఇ అధికంగా ఉంటుంది. వీటితో పాటు అత్యవసర ఫ్యాటీ ఆమ్లాలు, పాలీఫినాల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. మహిలలు తమ చర్మం ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు ఈ పోషకాలు ఎంతగానో సహకరిస్తాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని మహిళలు, ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు తమ రోజువారీ డైట్‌లో బాదం పప్పులను చేర్చుకోవడం ఎంతో ముఖ్యం అని వారు సూచిస్తున్నారు.



# రుచికరమైన పండ్ల పిండ్లు

నెలవారీ పచారీ సరకులు రాసేటప్పుడు సాధారణంగా మన జాబితాలో బియ్యప్పిండి, గోధుమపిండి, సెనగపిండి.. ఇవి ఉంటాయి కదా! ఇక నుంచి వీటితోపాటు.. అనాసపిండి, స్ట్రాబెర్రీపిండి, పనసపిండి వంటి పండ్ల పిండ్లు కూడా తోడుకావొచ్చు. పండ్లతో పిండి ఏంటా అని ఆలోచిస్తున్నారా? ఇది నిజమే. బేకింగ్ చేయాలన్నా, కొన్ని రకాల పిండి వంటలు చేయాలన్నా.. మనకి మైదా ఠక్కున గుర్తొస్తుంది. కానీ ఈ మైదాలో పీచు ఉండదు. పైగా కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. దాంతో ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని తేలిపోయింది. దాని మోతాదుని తగ్గించుకొనేందుకు, ప్రత్యామ్నాయంగా మార్కెట్లో మనకి పండ్లతో తయారుచేసిన పనసపిండి, అరటిపిండి వంటి పండ్ల, పొడులు దొరుకుతున్నాయి. వీటిని గోధుమపిండివంటి వాటితో కలిపి వాడటం వల్ల అదనపు పోషకాలూ అందుతాయి. రుచీ పెరుగుతుంది.





**పనసపిండి:..** దీనిని చపాతీ పిండిలోకి, కూరల్లోకి, సూపుల్లోకి వేసుకోవచ్చు. పీచుతో పాటు ప్రొటీన్‌ని సమృద్ధిగా అందిస్తుంది రుచి కూడా పెరుగుతుంది.

**నేరేడు పిండి :** సీజన్‌లో తప్ప మళ్లీ కనిపించని ఈ పండు పిండి రూపంలో రావడం మన అదృష్టమే. ఆంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పింని స్మూథీల్లో వాడుకోవచ్చు. దీనికుండే చక్కని రంగు కావాలనుకుంటే స్వీట్లలో కూడా వాడుకోవచ్చు.



**ఖర్జూరం :** వంటల్లో పంచదార వాడకుండా ప్రత్యామ్నాయంగా ఈ పిండిని వాడుకోవచ్చు. స్వీట్ల తయారీలో, బేకింగ్‌లో వడతారు.



**అనాసపిండి :** కేకులు, పుడ్డింగులు, మిఠాయిల తయారీలో ఈ పిండిని వాడుకోవచ్చు. అద్భుతమైన రుచి.. మనసు దోచే పరిమళం రెండూ వంటకాలకి తోడవుతాయి.

**దానిమ్మ:** కూరలకి పుల్లటి రుచి కావాలనుకున్నప్పుడు, చాట్‌మసాలాకి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. బేకింగ్, సూపులకు మంచి రుచి ఇవ్వడానికి ఇది ఉపయోగపడుతుంది. **ఆరెంజ్, స్ట్రాబెర్రీ** **మామిడి** పొడులను కూడా బేకింగ్‌లో రుచి కోసం వాడుతుంటారు.





# ఆషాఢమాసం ప్రాముఖ్యత



ఆధ్యాత్మికం

దక్షిణాయన సమయంలో భక్తులు సప్తమాతృక శక్తి దేవిని, భైరవ స్వామిని, నరసింహ స్వామిని మహిషాసురుడిని పూజిస్తారు. చాతుర్మాస్య నాలుగు నెలల పవిత్రకాలం, ఆషాడ మాసంలో శయన ఏకాదశినాడు ప్రారంభమవుతుంది. శయనీ ఏకాదశి, మొదటి ఏకాదశి అని పిలుస్తారు. ఆషాడ మాసంలోని శుక్ల పక్షంలోని పదకొండవ చంద్రరోజునాడు జరుపుకుంటారు వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రకృతికి కొత్త జీవం పోసి రైతులు వరి, ధాన్యం పండిస్తారు. ఇది ఆషాఢ మాసం యొక్క ప్రధాన విశిష్టత. నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో రైతులు మట్టి పండుగలో పాల్గొని ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ రుతుపవనాలకు స్వాగతం పలికారు. ప్రజలు ఒకరికొకరు దహీ చియురా (పెరుగుతో కొట్టిన అన్నం) పంచుకోవడంతో పండుగ ముగుస్తుంది. ఇది అశుభకరమైన మాసం అని నమ్ముతారు. వివాహాలు, గృహప్రవేశం వంటి పవిత్రమైన సందర్భాలు నిర్వహించ బడవు. కొత్తగా పెళ్లయిన జంటలు కలిసి ఉండేందుకు వీలులేదు. ఆషాఢమాసంలో గర్భందాల్చితే ఎండాకాంలోనే ఆడపిల్ల పుడుతుందని దీని వెనుక శాస్త్రీయ కారణం ఉంది. కాబట్టి వేడి కారణంగా బిడ్డ మరియు తల్లి ఆరోగ్య సమస్యలకు గురవుతారు. ఆషాడ మాసం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో దంపతులు మళ్లీ ఒక్కటవుతారు. బాలికలు మరియు మహిళలు తమ అరచేతులు మరియు పాదాలకు మెహందీని పూస్తారు. దీని వెనుక ఉన్న సిద్ధాంతం ఏమిటంటే, వాతావరణ మార్పు చర్మంపై ప్రభావం చూపుతుంది మరియు చర్మ

ఆషాడం దక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్యుడు దక్షిణ దిశగా సంచరిస్తూ కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనిని కర్కాటక సంక్రాంతి అని పిలుస్తారు. ఇది ఉత్తరాయణం తర్వాత సరిగ్గా ఆరు నెలల తర్వాత జరుగుతుంది.

# కారులో చిన్నారులకు హాయిగా..



కారులో దూర ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కొంతసేపు సరదాగా గడిపినా.. ఆ తర్వాత అలసిపోయి పిల్లలు నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటారు. కనుకు వేసేలోపే మెడనొప్పి అంటూ పెద్దవాళ్ల బడి వెతుక్కుంటారు. ఇలా ఎంతో దూరం ప్రయాణించలేరు. సరదాగా సాగాల్సిన టూర్ అనారోగ్యాలతో పూర్తవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఈ దిండ్లు ఉండాల్సిందే.

సీట్‌బెల్ట్‌లా.. కారు సీటు బెల్ట్‌కు ఈ దిండును తొడిగే వీలుంటుంది. లేదా స్ట్రాప్‌తో అటాచ్ చేయుచ్చు. పిల్లలు కూర్చున్న వెంటనే దిండు తొడిగిన బెల్ట్ వేస్తే చాలు. కదలకుండా ఉంచడమే కాదు. మెత్తగానూ అనిపించే ఈ దిండు తల్లి వద్ద ఉన్న అనుభూతిని అందిస్తుంది. ఎటువంటి అసౌకర్యం లేకుండా చిన్నారులు హాయిగా నిద్రలోకి జారుకుంటారు. వీటిలో కొన్ని చిన్నారులకు భుజం నుంచి పొట్ట చుట్టూతా వచ్చేలా పొడవుగా ఉండే రకాలున్నాయి. రకరకాల జంతువుల బొమ్మల ఆకారాల్లోనూ, ఆకర్షణీయమైన రంగుల్లోనూ ఇవి లభ్యమవుతున్నాయి. అలాగే మరికొన్ని మెడ వరకు మాత్రమే వచ్చేలా అర్ధచంద్రాకారంలో తలకు మాత్రం సపోర్ట్ ఇస్తాయి.






## టి 20 వరల్డ్ కప్‌లో హిట్ మ్యాన్ రికార్డులు

### అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకైక ప్లేయర్‌గా రోహిత్

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. 600 సిక్సులు కొట్టిన మొనగాడిగా, టీ 20 ప్రపంచ కప్ ప్రారంభం నుండి అన్ని ఎడిషన్లలో ఆడిన ఏకైక ఆటగాడిగా, కెప్టెన్‌గా జట్టుకు అత్యధిక విజయాలు అందించిన నాయకుడిగా పలు రికార్డులు కొల్లగొట్టాడు. ఐర్లాండ్‌పై రోహిత్ 140.54 స్ట్రైక్ రేట్‌తో 37 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అందులో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. ఈ మూడు సిక్సర్లతో 600 క్లబ్‌లో చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ 553 సిక్స్‌లు, షాహిద్ అఫ్రిది 553 సిక్స్‌లు, బ్రెండన్ మెకల్లమ్ 478 సిక్స్‌లు, మార్టిన్ గప్టిల్ 398 సిక్స్‌లతో తర్వాత స్థానాల్లో వరుసగా ఉన్నారు. ఇక 2007లో ప్రారంభమైన టీ 20 వరల్డ్ కప్ తొలి ఎడిషన్ మొదలు ఇప్పటి వరకూ జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న 9వ ఎడిషన్ వరకూ అన్నింటిలో ఆడిన ఏకైక ఆటగాడిగా రోహిత్ చరిత్రకెక్కాడు. ధోని సారథ్యంలో 2007 లో ప్రపంచ కప్ నెగ్గిన భారత్ జట్టులో ఈ హిట్ మ్యాన్ సభ్యుడు. ఇక ఐర్లాండ్‌పై విజయంతో టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ మరో రికార్డు సాధించాడు. ధోనీని వెనక్కి నెట్టి టీ20ల్లో భారత్ జట్టుకు అత్యధిక విజయాలు అందించిన నాయకునిగా తన పేరు లిఖించుకున్నాడు. మొత్తం 55 మ్యాచ్‌ల్లో 43 మ్యాచ్‌ల్లో విజయాలు సాధించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబార్ ఆజమ్ 81 మ్యాచ్‌లకు 46 మ్యాచ్‌లతో తొలి స్థానంలో, ఉగాండా కెప్టెన్ బ్రయన్ మాజాబా 57 మ్యాచ్‌ల్లో 44 మ్యాచ్‌లతో రెండో స్థానంలో, ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మెర్గాన్ 71 మ్యాచ్‌ల్లో 44 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉండగా, రోహిత్ శర్మ నాల్గవ స్థానంలో నిలిచాడు.

# టి 20 ఫస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ హవా

### మొత్తం 9 ఎడిషన్లలో 7 సార్లూ విజేతే

### ఒక్కసారి మాత్రమే విశ్వ విజేతగా భారత్

### ఈ సారి ఛాంపియన్ పట్టుదలతో రోహిత్ టీమ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌కు 17 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకో లేకపోయింది. అయితే ప్రస్తుత టీ 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఇక ఇప్పటి వరకూ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీ 20 వరల్డ్ కప్ టోర్నీ 2007లో మొదటి ఎడిషన్‌తో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలో జరిగాయి. మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో ఆడిన టీమిండియా తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌ను ఎదుర్కోనాల్సి ఉన్నా, వర్షం కారణంగా ఇది జరగ లేదు. ఇక టీ 20 ప్రపంచ కప్ 2వ ఎడిషన్ ఇంగ్లాండ్‌లో జరిగింది. ఇందులో భారత్ తన తొలి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడింది. ఈ మ్యాచ్‌లో భారత్ 25 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రస్తుత టీమిండియా జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రమే రెండో ఎడిషన్ ఫస్ట్ మ్యాచ్ లో ఆడాడు. దీన్ని ప్రారంభించిన రోహిత్ 23 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇక 2010లో జరిగిన 3వ ఎడిషన్‌కు వెస్టిండీస్ ఆతిథ్యం ఇచ్చింది. అప్పుడు గ్రూప్ సిలో ఉన్న భారత్ ఆఫ్ఘనిస్థాన్‌తో ఫస్ట్ మ్యాచ్ ఆడింది. బ్యాటిగ్ చేసిన ఆఫ్ఘాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 115 పరుగులు చేసింది. 116 పరుగుల ఛేదన లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మరో 31 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. 2012లో శ్రీలంక వేదికగా జరిగిన 4వ వరల్డ్ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడింది. విరాట్ కోహ్లి హాఫ్ సెంచరీతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ పట్టిన ఆఫ్ఘాన్ 136 పరుగులు మాత్రమే చేయడంతో అప్పుడు కూడా భారత్ 23 పరుగుల తేడాతో గెలుపొందింది. 39 బంతుల్లో 50 పరుగులు చేసిన విరాట్ కోహ్లి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. 2014లో జరిగిన 5వ ఎడిషన్‌లో భారత్ మొదటి మ్యాచ్ పాకిస్థాన్‌తో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 130 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదనలో భారత్ 9 బంతులు మిగిలి ఉండగానే7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కోహ్లి 32 బంతుల్లో 36 పరుగులు, ఓపెనర్ రోహిత్ శర్మ 21 బంతుల్లోన 24 పరుగులు చేశాడు. ఇక 2016లో 6వ ఎడిషన్‌లో నాగపూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 47 పరుగుల తేడాతో భారత్ ఘోరంగా ఓడింది. తొలుత న్యూజిలాండ్ 20 ఓవర్లలో 126పరుగులు చేసిగా, భారత్ 79 పరుగులకు మించి స్కోర్ చేయలేక పోయింది. ఓపెనర్ రోహిత్ కేవలం5 పరుగులు, కోహ్లి23 పరుగులతో ఔట్‌తో ఇద్దరూ విఫలమయ్యారు. 2021లో 7వ ఎడిషన్ తొలి మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ మళ్లీ తలపడ్డాయి. అయితే ఈ సారి పాకిస్థాన్ చేతిలో ఓటమిపా లైంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. ఓపెనింగ్ జోడీ బాబర్ ఆజం. మహ్మద్ రిజ్వాన్‌ల 152 పరుగుల భాగస్వామ్యంతో పాక్ 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరిగిన 2022 వరల్డ్‌కప్ 8వ ఎడిషన్‌లో కూడా దాయాది పాకిస్థాన్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడింది. పాక్ నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యానికోహ్లి 82 పరుగుల ఇన్నింగ్స్‌తో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుత 9వ ఎడిషన్‌లో న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఐర్లాండ్ నిర్దేశించిన స్వల్ప 97 పరుగుల లక్ష్యాన్ని భారత్ 2 వికెట్లు కోల్పోయి 12.2 ఓవర్లలో సునాయాసంగా ఛేదించింది. రోహిత్ 52 పరుగులు, రిషబ్ పంత్ 36 పరుగులు చేశారు.

## పసికూన ఉగాండా తొలి విజయం

### 77 రన్స్‌కే కుప్పకూలిన పపువా న్యూ గినియా



**ఢిల్లీ:** క్రికెట్‌లో పసికూన, దక్షిణాఫ్రికా దేశానికి చెందిన ఉగాండ ప్రపంచ కప్ టోర్నీ, 9వ ఎడిషన్‌లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్-2024లో భాగంగా గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో పపువా న్యూ గినియాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో ఉగాండ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఉగాండ 19.1 ఓవర్లలో పపువా న్యూ గినియాని 77 పరుగులకే కుప్పకూల్చింది. ఉగాండ బౌలర్లు మూకుమ్మడిగా దాడి చేసి పపువా న్యూ గినియా జట్టు ప్లేయర్ల బ్యాటింగ్ లైనప్‌ను మడత పెట్టారు. ఈ నేపథ్యంలో 43 ఏళ్ల స్పిన్నర్ ఫ్రాంక్‌న్సుబుగా పపువా న్యూ గినియా టీమ్ పాలిట సింహ స్వప్నమయ్యాడు. ఫ్రాంక్ 4 ఓవర్లలో కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఫ్రాంక్ స్పెల్‌లో 2 మెయిడిన్ ఓవర్లు ఉండటం విశేషం. ఫ్రాంక్‌తో పాటు, అల్పేశ్ (4-1-17-2), జుమా మియాగి (4-0-10-2), కోస్మాస్ క్యేవుటా (3.1-0-17-2), కెప్టెన్ మసాబా (4-0-17-1) కూడా అద్భుతంగా బౌలింగ్ చేశారు. పపువా న్యూ గినియా ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్ చేయగలిగారు. వీరిలో హిరి హిరి 15 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఉగాండ 26 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి దారుణ పరాజయాన్ని మూటగట్టుకునేలా కనిపించింది అయితే రియాజత్ అలీ షా 33 పరుగులు, జుమా మియాగి 13 పరుగులతో బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసి ఉగాండను గెలిపించారు. వీరిద్దరూ ఓ మోస్తరుగా రాణించడంతో ఉగాండ 18.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రియాజత్, మియాగి మినహా ఉగాండ ఇన్నింగ్స్‌లో ఎవరూ రెండంకెల స్కోర్ చేయ లేదు. పపువా న్యూ గినియా బౌలర్లలో అలెయ్ నావ్ (4-0-16-2), నార్మన్ పనువా (4-0-19-2), చాడ్ సోపర్ (4-0-13-1), అస్సద్ వలా (2-0-10-1) పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు తీసి ఉగాండను ఇబ్బంది పెట్టారు. కాగా మ్యాచ్ అనంతరం ఉగాండ ఆటగాళ్లు సంబురాలు అంబరాన్ని అంటాయి. ఉగాండ ఆటగాళ్లు, అభిమానులు తమ తొలి విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానుల కేరింతలు, డ్యాన్స్‌లతో ప్రావిడెన్స్ స్టేడియం హోరెత్తిపోయింది.



## ఇండోనేసియా ఓపెన్‌లో పివి సింధు ఓటమి

**ఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్‌లో భారత్ స్టార్ షట్లర్ పీవీ సింధు నిరాశ పరిచింది. జకర్తాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌ఓనే సింధు 15-21; 21-15, 14-21తో చైనీస్ తైపీకి చెందిన సు వెన్ చి చేతిలో పరాజయం పాలైంది. సు వెన్ చేతిలో సింధు ఓటమి చెందడం ఇదే తొలిసారి. కాగా మరో మ్యాచ్‌లో ఆకర్షి కశ్యప్ 18-21, 6-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఇంటనోన్ రచనోక్ చేతిలో పోటమి చెందింది. విమెన్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప 21-15. 21-15తో కెనడాకు చెందిన జాకీ డెంట్-క్రిస్టల్ లాయ్‌పై విజయం సాధించగా, రుతుపర్ణ-శ్వేతపర్ణ 12-21, 9-21తో కొరియాకు చెందిన కిమ్ సో యెంగ్-కాంగ్ హి చేతిలో ఓడారు.

## టి 20లో ఒమన్‌పై ఆసిస్ విక్టరీ

### 39 పరుగుల తేడాతో బోణీ



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్‌లో బోణీ కొట్టింది. గ్రూప్ బిలో పసికూన ఒమన్‌పై 39 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మార్కస్ స్టోయినిస్ ఆల్ రౌండ్ షోతో (67 నాటౌట్, 3/19) విజృంభించి ఆసిస్‌ను గెలిపించాడు. స్టోయినిస్ దెబ్బకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుకుంటున్న ఒమన్ విలవిల్లాడిపోయింది. బార్బడోస్ వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఒమన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 5 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. తొలుత 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, బ్యాటర్ మార్కస్ స్టోయినిస్ 36 బంతుల్లో 67 నాటౌట్‌గా 2 ఫోర్లు, 6 సిక్సర్లు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అతడితో పాటు, డేవిడ్ వార్నర్ 51 బంతుల్లో 56 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్ చేసి ఆదుకున్నారు. ఆస్ట్రేలియా ఇన్సింగ్స్‌లో హెచ్ 12 పరుగులు, మిచెల్ మార్ష్ 14 పరుగులు, మ్యాక్స్‌వెల్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిరాశపరిచారు. ఈ మ్యాచ్‌లో ఒమన్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్ భారీ స్కోర్ చేయ లేకపోయింది. మెహ్రాన్ ఖాన్ 2, బిలాల్ ఖాన్, కలీముల్లా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం ఒక మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఒమన్, ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 125 పరుగులకే పరిమితమైంది. మొదట బ్యాట్‌తో చెలరేగిన స్టోయినిస్ బంతోనూ (3-0-19-3) రాణించాడు. ఆడమ్ జంపా (4-0-24-2), ఇల్లిస్ (4-0-28-2), స్టార్క్ (3-0-20-2) కూడా సత్తా చాటారు. ఒమన్ ఇన్నింగ్స్‌లో 36 పరుగులు చేసిన అయాన్ ఖాన్ టాప్ స్కోరర్‌గా నిలువగా, మరో ముగ్గురు రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ విక్టరీతో గ్రూప్ బిలో ఆస్ట్రేలియా 2 పాయింట్లు, నెట్ రన్ రేట్‌తో టాప్‌లో ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమవుతుండడం ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారిన తెదెపా, జెడీయూ ఎన్డీయేకు భేషరతుగా మద్దతు తెలపడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు లాంఛనం కానుంది. ఈ నేపథ్యంలో పుంజుకున్న సూచీలు లాభాలతో కళకళలాడాయి. సెన్సెక్స్ ఉదయం 75,078.70 పాయింట్ల వద్ద ప్రారంభమై, రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,297.73 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 692.27 పాయింట్లు పెరిగి 75,074.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 201.05 పాయింట్లు పెరిగి 22,821.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49గా ఉంది. టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్‌పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.70 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 2,379 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ షేర్లు రాణించాయి. బుధవారం 20శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కి చేరిన షేరు, గురువారం మరో 10శాతం మేర పెరిగి రూ.601.15 వద్ద ముగి సింది. అమరరాజాఎనర్జీ అండ్ మొబి లిటీ లిమిటెడ్ షేరు 5.39 శాతం 1,283 వద్ద ముగిసింది.



## ఆర్బీఐ రెపోరేట్లపైనే రేటింగ్ సంస్థల ఆసక్తి!




**ముంబై, జూన్ 6:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడి ప్రధానిమోదీ మూడోసారి పగ్గాలు చేపడుతున్న వేళ భారతీయ రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ సమీక్ష నిర్ణయాలు వెల్లడికానున్నాయి. ఆర్థికవృద్ధి మందగిస్తుందని, మోదీ పోటా పోటీ మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారంటూ వార్తలు వెలువడటంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత జంకి పెట్టు బడుల్లో అప్రమత్తం అయ్యారు. ఫలితాలు వెలువడి ప్రధాని మోదీ హాట్రిక్ సాధించగలిగారన్న వార్తల తో ఈక్విటీ,డెట్, కరెన్సీ మార్కెట్లు పుంజుకున్నాయి. విదేశీ స్టాక్ మార్కెట్లుసైతం భారత్ దోరణులను నిశితంగా గమనించాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం వెల్లడవుతున్న ఆర్బీఐ ఎంపిసి సమీక్షలో రెపోరేట్లను స్థిరంగానే కొనసాగించవచ్చన్న అంచనాలున్నాయి. మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ ఆర్థికపునరేకీకరణ పరంగా పటి ష్టంగానే ఉన్నప్పటికీ రుణభారం తగ్గించాల్సిన అవసరం ఎంతో ఉందని అంచనాలున్నాయి. మూడురోజుల సమావేశం శుక్ర వారంతో ముగుస్తోంది. అందువల్ల ఆర్బీఐ రెపోరేట్ల నిర్ణయం పైనే రేటింగ్ ఏజెన్సీలు ఆసక్తితో ఉన్నాయి. ఆర్బీఐ 2025 ఆర్థికసంవత్సరంలో మూడోత్రైమాసికంలో రెపోరేట్లు సవరిం చవచ్చని ఎస్‌బిఐ రీసెర్చి అనాలిసిస్ వింగ్ చెపుతోంది. అయితే ఇది స్వల్పమొత్తంగా మాత్రమే ఉంటుందని, నగదు లభ్యత ఆధారంగా ఈ రేట్ల సవరణ ఉండవచ్చని తెలిపింది. ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో ఆర్బీఐ అంచనా వేసినట్లు విని యోగ ధరల ఆధారిత సూచి ద్రవ్యోల్బణం మేనెల వరకూ ఐదుశాతంగా ఉంటుందని, ఆ తర్వాత మూడుశాతంగా జులైనాటికి తగ్గుతుందని అంచనా వేసింది. అక్టోబరునాటికి ఐదుశాతానికిస్థిరపడతుందని రేటింగ్ ఏజెన్సీ లు అంచనా వేస్తున్నాయి. 4.5 శాతం నుంచి 5.4శాతం మధ్యలోనే కొనసాగవచ్చని ఎస్బీఐ రీసెర్చి వెల్లడించింది. ఇక్రా సంస్థ మాత్రం రెపోరేట్లను యధాతథంగానే కొనసాగిస్తుందని అంచనావేసింది. పూర్తికాలపు ఆర్థికవృద్ధిపరంగా చూస్తే ఎని మిది శాతంగా ఉందన్న ఇక్రా రెపోరేట్లను యధాతథంగానే కొనసాగిస్తుందని చెపుతోంది. యూనియన్ మూచువల్‌ఫండ్ సంస్థ పాలసీ రేట్‌ను 6.5శాతంగా ఉంచుతుందని వెల్లడించింది. అలాగే అమెరికా ఫెడ్‌రిజర్వు కమిటీ నిర్ణయాలపై కూడా కొంత ఆధారపడు తుందని తెలుస్తోంది.ఎస్‌అండ్‌పి ఇండియా సావరిన్ రేటింగ్ చూస్తే సానుకూలంగానే ఉంది. నువామా వెల్త్‌మేనేజ్‌మెంట్ అయితే తటస్థవైఖరితోనే ఆర్బీఐ ఉంటుందని విశ్లేషించింది. ఆర్థికలోటు జిడిపిలో 5.63శాతం గా ఉంది. రానురాను కేంద్ర బడ్జెట్‌లో చూపించినట్లు 5.8 శాతానికిచేరవచ్చని తెలుస్తోంది. ఆర్థికలోటు కరెన్సీలో చూస్తే 16.53 లక్షలకోట్లుగాఉంది. మార్చి నెలాఖరునాటికి ఆర్థిక వృద్ధి 7.8శాతంగా ఉంది. ప్రభుత్వ అంచనాలను చూస్తే 2024 ఆర్థికసంవత్సంలో 8.2శాతంగా ఉంటుందని తెలు స్తోంది. ఇక ద్రవ్యోల్బణం 4.83శాతంగా ఉంది. గ్రామీణ, పట్టణాల్లో ద్రవ్యోల్బణం 5.43శాతం, 4.11 శాతంగా ఉన్నాయి. వీటిని పరిగణనలోనికి తీసుకునే ఆర్బీఐ ప్రస్తుతం రేట్లసవరణ జోలికి వెళ్లక పోవచ్చని అంచనా.




## ఆపిల్‌ను దాటేసిన ఎన్విడియా..

**వాషింగ్టన్, జూన్ 6:** ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎన్విడియా అవతరించింది. దాని మార్కెట్ విలువ బుధవారం ట్రేడింగ్‌లో 5శాతం పెరిగింది. దీంతో ఒక్కో షేరు ధర 1,224 డాలర్లకు చేరింది. దీంతో కంపెనీ విలువ 3 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. ఇప్పటి వరకు ప్రపంచంలో రెండో అత్యంత విలువైన కంపెనీగా నిలిచిన ఆపిల్, ఇప్పుడు తృతీయ స్థానంలోకి చేరింది. ఎన్విడియా కంపెనీ జూన్ 7వ తేదీన షేర్లను విభజించేందుకు సిద్ధమైంది. దీంతో మార్కెట్లో కంపెనీ షేర్ల విలువ గణనీయంగా పెరిగింది. 2007లో ఐఫోన్ విక్రయాలు మొదలైన నాటి నుంచి అమెరికా మార్కెట్లలో ఆపిలన ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా ఎన్విడియా దాని స్థానాన్ని ఆక్రమించింది. 2024లో కంపెనీ షేరు విలువ 147 శాతం పెరిగింది. అత్యాధునిక ప్రాసెసర్లకు డిమాండ్ గణనీయంగా వృద్ధి చెందడమే దీనికి కారణం. మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్, ఆల్ఫాబెట్ వేగంగా ఏఐను విస్తరిస్తుండడమే దీనికి కారణం. మే 22 నుంచి దీని స్టాక్ విలువ దాదాపు 30శాతం పెరిగింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సరికి ఎన్విడియా విలువ 3.004 లక్షల కోట్ల డాలర్లుగా ఉండగా, ఆపిల్‌విలువ 3.000 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతి విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్ కొనసాగుతోంది. 1993లో ఎన్విడియాను ప్రారంభించారు. ఈ సంస్థ చిప్స్‌ను కంప్యూటర్లలో ఒక రకమైన గ్రాఫిక్స్‌ను ప్రాసెస్ చేసేందుకు వినియోగిస్తారు. వీటిని కంప్యూటర్ గేమ్స్ కోసం కూడా వినియోగిస్తారు. ఏఐ విప్లవానికి చాలా ముందుగానే ఈ కంపెనీ మెషిన్ లెర్నింగ్‌కు సహకరించేలా చిప్స్‌లో మార్పులు చేయడం మొదలు పెట్టింది. ఈ యేడాది ఏప్రిల్ త్రైమాసికంలో కంపెనీ 26 బిలియన్ డాలర్లు విక్రయాలు జరిపింది. గతేడాదితో పోలిస్తే ఇవి మూడు రెట్లు అయ్యాయి. గత మూడు నెలల్లోనే ఇవి 18శాతం పెరిగాయంటే వృద్ధి వేగాన్ని అర్థం చేసుకోవచ్చు.




## మెజెంటా లైఫ్‌కేర్ లిస్టింగ్ భేష్..

**ముంబై, జూన్ 6:** మెజెంటా లైఫ్‌కేర్ కంపెనీ ఐపిఒకి దేశీయ ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దీంతో కంపెనీ ఐపిఒ ప్రారంభమైన తొలి రోజునే 100శాతానికిపైగా సబ్‌స్క్రైబ్ చేయ బడింది. గ్రే మార్కెట్లో కంపెనీకి ఎక్స్‌పోజర్ కూడా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒ జూన్ 5న ప్రారంభించబడి జూన్ 7న ముగియనుంది. ఈ క్రమంలో ఐపిఒలో షేర్ల కోసం దర ఖాస్తు చేసిన ఇన్వెస్టర్లకు కేటాయింపు జూన్ 10న ఉంటుందని తెలుస్తోంది. అలాగే బిఎస్ఇ ఎస్‌ఎంఇలో కంపెనీ లిస్టింగ్ జూన్12, 2024న జరగనుంది. ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన పొందు తున్న ఐపిఒకి కంపెనీ ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.35గా నిర్ణయించింది. ఈ క్రమంలోనే లాట్ పరి మాణాన్ని 4వేల షేర్లుగా నిర్ణయించింది. దీని కారణంగా రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1,40,000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ప్రస్తుత ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.7కోట్లను సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 20 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. ఇక గ్రేమార్కెట్ ప్రీమియం విషయానికి వస్తే ఈ రోజు ఒక్కో షేరుకు రూ.28గా ఉంది. ఇదే ట్రెండ్ కొనసాగితే లిస్టింగ్ రోజున కంపెనీ పెట్టుబడి దారులకు 80శాతం రాబడిని ఇవ్వ గలదు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.